అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :225 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ గురువారం- 19 - ఫిబ్రవరి - 2026

## విద్యార్థులకు పోలవరం ప్రాజెక్టు వీక్షించే అవకాశం



అసెంబ్లీలో ప్రజా సమస్యలపై జరుగుతున్న చర్చలను ఆసక్తిగా తిలకించిన విద్యార్థులు

వారి ప్రశ్నలకు ఓపిగ్గా సమాధానాలిచ్చిన స్పీకర్ అయ్యన్న

ఉద్యోగాలకే పరిమితం కాకుండా రాజకీయాల్లోకి రావాలని యువతకు పిలుపు

అమరావతి : అసెంబ్లీని సందర్శించిన విద్యార్థులకు త్వరలో పోలవరం ప్రాజెక్టును కూడా వీక్షించే అవకాశం కల్పిస్తామని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. మిగతా..2లో

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటిన బీసీలు!



తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో 61 శాతానికి పైగా సీట్లు గెలుచుకున్న బీసీలు

రిజర్వేషన్లను మించి జనరల్ స్థానాల్లోనూ బీసీ అభ్యర్థుల భారీ విజయం

ఇది బీసీల రాజకీయ చైతన్యానికి నిదర్శనమని బీసీ కమిషన్ హర్షం

42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని కేంద్రానికి కమిషన్ విజ్ఞప్తి

హైదరాబాద్: తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలు (బీసీలు) అద్భుతమైన విజయాన్ని నమోదు చేశాయి. రాష్ట్రవ్యాప్తంగా 61 శాతానికి పైగా వార్డులు, డివిజన్లను బీసీ అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. వాస్తవానికి మున్సిపాలిటీల్లో బీసీలకు 28.22 శాతం, కార్పొరేషన్లలో 35.25 శాతం సీట్లు మాత్రమే రిజర్వ్ చేయగా, రిజర్వేషన్లను మించి జనరల్ స్థానాల్లోనూ వారు గెలుపొందడం విశేషం. ఈ ఫలితాలపై బీసీ కమిషన్ చైర్మన్ మిగతా..2లో

## మేం మళ్లీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నేతలు వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి ఉంటుంది



2

- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టుపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకునే కుట్రలో భాగమే ఈ అరెస్ట్ అని ఆరోపణ
- అధికార పార్టీకి కొందరు పోలీసులు తొత్తులుగా మారారని విమర్శ
- సుమన్‌ను బేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తాం

హైదరాబాద్ జిల్లాలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా కల్పించారు.

1 కింద 4,800 మందికి రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణానికి నిధులు ఇచ్చామని స్పష్టం చేశారు.



హైదరాబాద్, ఫిబ్రవరి 18 : హైదరాబాద్ జిల్లాలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా కల్పించారు. సచివాలయంలో హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికపై మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ ఇవాళ(బుధవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. గా1 కింద 4,800 మందికి రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణానికి నిధులు ఇచ్చామని స్పష్టం చేశారు. కింద హైదరాబాద్ నుంచి 4.22 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. భాగ్యనగరంలో స్థలాల సేకరణతో ++5 నుంచి ++10 వరకు ఇళ్ల నిర్మాణ ప్లాన్ చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో పెండింగ్ డబుల్ బెడ్ రూం ఇళ్ల పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే, మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీల ఏర్పాటుపై మంత్రులు సమీక్షించారు. ఇందిరమ్మ ఇళ్లను పారదర్శకంగా అందజేస్తామని.. నిజమైన లబ్ధిదారుల ఎంపికే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## రోడ్ల అభివృద్ధికి పారదర్శకంగా నిధులను వినియోగించాలి

- తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో రోడ్లు, భవనాల శాఖ కీలక పాత్ర పోషిస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు.
- స్పష్టమైన ప్రణాళికతో వార్షిక బడ్జెట్ అంచనాలు ఉండాలని అధికారులను ఆదేశించారు.



హైదరాబాద్, ఫిబ్రవరి 18 : రోడ్లు, భవనాల శాఖ 2026- 27 వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలపై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సచివాలయంలో ఇవాళ(బుధవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, ఈఎన్సీలు మోహన్ నాయక్, జయ భారతి, సీఈలు శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, వసంత్ నాయక్, బీవీ రావు, లింగారెడ్డి, నర్సింగ్‌రావు, పలువురు ఆర్ అండ్‌బీ అధికారులు హాజరయ్యారు. గత ఏడాది బడ్జెట్, పనుల పురోగతి, విడుదలైన నిధులపై కూలంకషంగా మంత్రి కోమటిరెడ్డి చర్చించారు. మిగతా..2లో

## రాజ్యాంగాన్ని కచ్చితంగా మార్చాల్సిందే కేంద్రంపై సీఎం స్టాలిన్ ఫైర్



2

- రాష్ట్రాల స్వయంప్రతిపత్తి కల్పించేలా సమాఖ్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాజ్యాంగ సవరణను అవసరమని చెప్పిన సీఎం స్టాలిన్

ఢిల్లి : భారత రాజ్యాంగాన్ని సవరించాలంటూ డిమాండ్ చేశారు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్. రాష్ట్రాల స్వయంప్రతిపత్తి కల్పించేలా సమాఖ్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాజ్యాంగ సవరణను అవసరమని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా నిర్మాణాత్మక పునర్ నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రం అన్ని అధికారాలను తన వద్దే పెట్టుకుందని ఆరోపించారు. కేంద్ర-రాష్ట్ర సంబంధాలపై జస్టిస్ కురియన్ జోసెఫ్ కమిటీ నివేదిక

## ఏఐ సమ్మిట్ లో చైనా రోబో మోదీ సర్కార్ భారత్ పరువు తీసింది

- మేక్ ఇన్ ఇండియా అని చెప్పి చైనా రోబోలను ప్రదర్శిస్తారా
- మోదీ ప్రభుత్వం దేశ పరువు తీసింది
- అంతర్జాతీయంగా నవ్వులపాలయ్యామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం




అమరావతి : ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ సదస్సులో చైనాకు చెందిన రోబోలను భారతీయ ఆవిష్కరణలుగా ప్రదర్శించడంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సదస్సును ఆయన 'పబ్లిసిటీ స్టంట్'గా అభివర్ణించారు. భారతీయ ప్రతిభను, డేటాను వినియోగించుకోవాల్సింది పోయి, చైనా ఉత్పత్తులను ప్రదర్శిస్తూ, భారతీయ డేటాను అమ్మకానికి పెట్టారని ఆయన మోదీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. దిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఏఐ సదస్సులో గల్గోటియాస్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన స్టాల్ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. గల్గోటియాస్ యూనివర్సిటీ తమ స్టాల్‌లో ఒక రోబోటిక్ కుక్కను ప్రదర్శించింది. దానికి 'ఓరియన్' అని పేరు పెట్టింది. అయితే, టెక్ నిపుణులు, విమర్శకులు అది భారతీయ ఆవిష్కరణ కాదని పసిగట్టారు. అది చైనాకు చెందిన 'యూనిట్రీ గో2' రోబో అని, దానిపై ఉన్న లేబుల్ మార్చి సొంత ఆవిష్కరణగా చెప్పుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తాయి. మిగతా..2లో

## రైతులను పెళ్లి చేసుకునే మహిళలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలి

### సీఎంకు రైతు సంఘాల వినతి

- బ్యాచిలర్ రైతుల పెళ్లిళ్లకు ప్రత్యేక స్కీం- వారిని పెళ్లాడే యువతుల పేరిట రూ.10 లక్షల ఎఫ్‌డీ
- ప్రభుత్వ పూచీకత్తుతో వ్యాపార రుణాలు
- కర్ణాటక సీఎంకు రైతు సంఘాల వినతి



ఢిల్లి : కర్ణాటకలోని రైతు సంఘాలు సరికొత్త డిమాండ్‌ను తెరపైకి తెచ్చాయి. యువ రైతులను పెళ్లి చేసుకునే మహిళలకు ఆర్థిక ప్రోత్సాహకాలను అందించాలని అవి కోరుతున్నాయి. ప్రస్తుతం బ్యాచిలర్ రైతులు ఆర్థికపరమైన అస్థిరతను, అనిశ్చితిని ఎదుర్కొంటున్నందున, వారిని పెళ్లి చేసుకునే యువతులకు నగదు పారితోషికాలను ఇవ్వాలని రాష్ట్ర సర్కారుకు విన్నవిస్తున్నాయి. ఈ మేరకు ఒక విజ్ఞాపన పత్రాన్ని (మెమొరాండం) సీఎం సిద్ధరామయ్యకు రైతు సంఘాల నేతలు మంగళవారం రోజు (ఫిబ్రవరి 17న) అందజేశారు. త్వరలో ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్‌పై చర్చించేందుకు రైతు సంఘాల నేతలతో బెంగళూరులోని విధాన సౌధలో సీఎం సిద్ధరామయ్య సమావేశమయ్యారు. ఆసందర్భంగానే సీఎంకు వినతిపత్రాన్ని ఇచ్చామని రైతు నేతలు వెల్లడించారు. ప్రస్తుతం మిగతా..2లో

## కల్తీ నెయ్యి అంశంపై చర్చకు సిద్ధం... ఆధారాలు ఉంటే అసెంబ్లీలో చర్చకు రండి



2

- రసాయనాలతో నెయ్యి తయారు చేశారని సిట్ రిపోర్ట్ ఇచ్చిందన్న అనిత
- పింక్ డైమండ్ పేరుతో గతంలో సభా సమయం వృథా చేశారని మండిపాటు
- సాక్షిలో రాసే విషయాలనే వైసీపీ నేతలు మాట్లాడుతుంటారని ఎద్దేవా

అమరావతి : తిరుమల లడ్డూలోని కల్తీ నెయ్యి వ్యవహారంపై సభలో చర్చించాలని వైసీపీ పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హోం మంత్రి అనిత మాట్లాడుతూ కల్తీ నెయ్యి వ్యవహారంపై అసెంబ్లీలో చర్చకు తాము సిద్ధమని అన్నారు.

## జైలు నుంచి విడుదలైన 'ఐబొమ్మ' రవి..




- సినిమా పైరసీ కేసులో ఐబొమ్మ రవికి మంగళవారం తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే.
- బుధవారం అతడు చంచల్ గూడ జైలు నుంచి విడుదల అయ్యాడు.

హైదరాబాద్: సినిమా పైరసీ కేసులో ఐబొమ్మ రవి అలియాస్ ఇమంది రవికి నిన్న(మంగళవారం) తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఈ రోజు (బుధవారం) అతడు చంచల్ గూడ జైలు నుంచి విడుదల అయ్యాడు. నిన్న కోర్టు అతడికి షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. బెయిల్ ఆర్డర్ కాపీలో ఏముందంటే.. 'హైదరాబాద్ విడిచి వెళ్లరాదు. సాక్ష్యాలను తారుమారు చేయడం వంటి చర్యలకు పాల్పడరాదు. వ్యక్తిగత బాండ్, పూచీకత్తులు సమర్పించాలి. ప్రతిరోజు ఉదయం 11 గంటలకు సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ (సీసీఎస్)లో హాజరుకావాలి. అనుమతి లేకుండా కాపీరైట్ కంటెంట్ అప్‌లోడ్, షేర్ చేసే వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లతో సంబంధం ఉండరాదు. వీపీఎన్, ప్రాక్సీ వంటి ఎన్‌క్రిప్టెడ్ ప్లాట్ ఫామ్‌లు ఉపయోగించరాదు. అవసరమైతే డిజిటల్ పరికరాల ఫోరెన్సిక్ పరీక్షకు సహకరించాలి. షరతులు ఉల్లంఘిస్తే బెయిల్ రద్దు చేసి ప్రాసిక్యూషన్ చేసేందుకు స్వేచ్ఛ ఇస్తాము' అని నిందితుడు ఐ బొమ్మ రవికి తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది.. మిగతా..2లో

## మదనపల్లిలో బాలికపై జరిగిన అఘాయిత్యంపై వైఎస్ షర్మిల తీవ్ర విచారం

- గంజాయి మత్తులోనే ఈ దారుణం జరిగిందని ఆరోపణ
- డ్రగ్స్‌ను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శ
- గంజాయిపై ఉక్కుపాదం మోపాలని సీఎం చంద్రబాబుకు డిమాండ్
- బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి




2

అమరావతి : మదనపల్లెలో ఏడేళ్ల బాలికపై జరిగిన హత్యాచారం అత్యంత దారుణమని, గంజాయి మత్తులో ముక్కుపచ్చలారని పసిబిడ్డపై జరిగిన ఈ పైశాచిక ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ దారుణ ఘటన పట్ల కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నామని, బాలిక కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాలు ఏరులై పారుతున్నాయనడానికి మదనపల్లె ఘటనే నిదర్శనమని షర్మిల ఆరోపించారు. డ్రగ్స్, గంజాయిపై డేగ కన్ను పెట్టామని, ఉక్కుపాదం మోపుతామని కూటమి ప్రభుత్వం చెప్పుకో వడమంతా ఆర్భాటమేనని విమర్శించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రభుత్వం చేస్తున్న ప్రచారమంతా తూతూ మంత్రంగానే మిగిలిపోయిందని ఆమె దుయ్యబట్టారు.

అక్షర విజేత

గురువారం- 19 - ఫిబ్రవరి - 2026

మొదటి పేజి తరువాయి

## జైలు నుంచి విడుదలైన 'ఐబొమ్మ' రవి..

కాగా, సినిమా పైరసీ, కాపీ రైట్, ఐటీ యాక్ట్‌తో పాటు మనీ లాండరింగ్ సహా.. మొత్తం ఐదు కేసుల్లో ఇమంది రవి నిందితుడిగా ఉన్నాడు. అతడు రెండు రకాలుగా సినిమా ప్రింట్‌లను కొనుగోలు చేసేవాడు. నార్మల్ ప్రింట్‌కు 100 డాలర్లు, హెచ్‌డీ ప్రింట్‌కు 200 డాలర్లు చెల్లించేవాడు. అతడికి సంబంధించిన ఏడు ఖాతాలను పోలీసులు గుర్తించారు. వాటిలో రూ.13.40 కోట్ల నగదు ఉన్నట్లు కనుగొన్నారు. బెట్టింగ్ యాడ్‌ల ద్వారా రూ.1.78 కోట్లు కూడబెట్టినట్లు గుర్తించారు. ఇక ఐబొమ్మ రవి సోదరి చంద్రికకు రూ. 90 లక్షల నగదు పంపినట్లు పోలీసుల విచారణలో తేలింది.

## మదనపల్లిలో బాలికపై జరిగిన అఘాయిత్యంపై వైఎస్ షర్మిల తీవ్ర విచారం

ప్రభుత్వ వైఫల్యం కారణంగానే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని విమర్శించారు. బాధిత బాలిక కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పైశాచిక ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంలో వ్యక్తిగతంగా దృష్టి సారించాలని, గంజాయి, డ్రగ్స్ సరఫరాపై ఉక్కుపాదం మోపడంతో పాటు నిరంతరం నిఘా వ్యవస్థను పటిష్ఠం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి రాష్ట్రాన్ని కాపాడటంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని షర్మిల స్పష్టం చేశారు.

## కల్తీ నెయ్యి అంశంపై చర్చకు సిద్ధం... ఆధారాలు ఉంటే అసెంబ్లీలో చర్చకు రండి

చర్చకు ఆధారాలతో రావాలని వైసీపీకి సవాల్ విసిరారు. ప్రజాహితం కోసం ఎలాంటి చర్చలకైనా తాము సిద్ధమని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ ఆమె ఈ మేరకు సవాల్ విసిరారు. అది నెయ్యి కాదు, రసాయనాల మిశ్రమమని సిట్ రిపోర్ట్ తేల్చిందని తెలిపారు. చర్చకు సిద్ధమని సభలోనే మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారని గుర్తుచేశారు. దేవుడంటే వైసీపీ సభ్యులకు భక్తిభావం లేదని... పాల సేకరణ కూడా లేని సంస్థకు నెయ్యి సరఫరా కాంట్రాక్టును ఇచ్చారని అనిత మండిపడ్డారు. ఆ నెయ్యిలో ఎలాంటి రసాయనాలు కలిపారో కూడా సభలో చర్చిద్దామని అన్నారు. గతంలో పింక్ డైమండ్ పేరుతో సభా సమయాన్ని వృథా చేశారని... అధికారుల విచారణలో అసలు పింక్ డైమండే లేదని తేలిందని చెప్పారు. వేంకటేశ్వరస్వామితో పెట్టుకోవద్దని హెచ్చరించారు. సాక్షి పేపర్ రాసే విషయాలనే వైసీపీ నేతలు మాట్లాడుతుంటారని అనిత దుయ్యబట్టారు. వైసీపీ హయాంలో యాడ్స్ రూపంలో సాక్షికి రూ. 600 కోట్ల ప్రజాధనాన్ని చెల్లించారని విమర్శించారు. మదనపల్లి చిన్నారి హత్య కేసు నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడని... తప్పు చేశాడు కాబట్టే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు.

## మేం మళ్లీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నేతలు వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి ఉంటుంది

హైదరాబాద్: బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది పూర్తిగా అక్రమ అరెస్ట్ అని, కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న అధికార దుర్వినియోగానికి పరాకాష్ఠ అని ఆయన మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని అడ్డదారుల్లో కైవసం చేసుకోవాలన్న దుర్మార్గపు ఆలోచనతోనే కాంగ్రెస్ ఈ కుట్రకు తెరలేపిందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం ఇంతటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న ఈ దుర్మార్గాలన్నింటికీ వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి వస్తుందని కేటీఆర్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తుంచుకుంటే మంచిదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ... "క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ ఉంది. అయినా సరే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ కలిసి దౌర్జన్యంగా దాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారు. ఈ కుట్రలో భాగంగానే సుమన్‌పై అక్రమ కేసులు బనాయించి, ఇవాళ దుర్మార్గంగా అరెస్ట్ చేయించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలకు వ్యతిరేకంగా క్యాతన్‌పల్లి ప్రజలు సంపూర్ణ బంద్ పాటించి నిరసన తెలిపినా ఈ ప్రభుత్వానికి బుద్ధి రాలేదు" అని విమర్శించారు. కొందరు పోలీసు అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. వారు తమ వైఖరి మార్చుకోకపోతే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అక్రమ కేసులో అరెస్ట్ చేసిన బాల్క సుమన్‌ను ప్రభుత్వం తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరపున ఆయన డిమాండ్ చేశారు.

## రోడ్ల అభివృద్ధికి పారదర్శకంగా నిధులను వినియోగించాలి

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.

అభివృద్ధిలో రోడ్లు, భవనాల శాఖది కీలక పాత్ర..

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో రోడ్లు, భవనాల శాఖ కీలక పాత్ర పోషిస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. స్పష్టమైన ప్రణాళికతో వార్షిక బడ్జెట్ అంచనాలు ఉండాలని అధికారులను ఆదేశించారు. రీజినల్ రింగ్ రోడ్డు లాంటి గేమ్ చేంజర్ ప్రాజెక్టులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో 2047 రైజింగ్ తెలంగాణ నినాదంలో రాష్ట్ర రోడ్ నెట్‌వర్క్ అభివృద్ధి.. అత్యంత కీలకమని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర రోడ్ నెట్‌వర్క్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. 'హ్యామ్' రోడ్ల నిర్మాణంతో రాష్ట్రవ్యాప్తంగా అద్దం లాంటి రోడ్లు నిర్మించబోతున్నామని తెలిపారు.

కేంద్ర మంత్రులను కలుస్తా..

ఇప్పటికే ఉన్న బాలారిష్టాలు దాటేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేశామని.. అధికారులు కూడా మనసుపెట్టి పనిచేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వాటాపై కన్ఫ్యూజన్ లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. హైదరాబాద్ - విజయవాడ (ఎన్‌హెచ్ 65) 8వ లైన్ విస్తరణ పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయని వివరించారు. ఈ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి మరోసారి కోరతామని అన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన రోడ్డు ఇదని... ఇది పూర్తయితే హైదరాబాద్ నుంచి విజయవాడ రెండున్నర గంటల్లో చేరుకోవచ్చని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా కేంద్రప్రభుత్వం సహకారం అందించే ఆయా ప్రాజెక్టుల్లో వేగం పెంచాలన్నారు. ఈ విషయంలో తాను కేంద్ర మంత్రులను కలుస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటిన బీసీలు!

జి. నిరంజన్‌తో పాటు సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, రంగూ బాలలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. బీసీ వర్గాల్లో పెరిగిన రాజకీయ చైతన్యానికి ఈ విజయాలే స్పష్టమైన నిదర్శనమని వారు అభిప్రాయపడ్డారు. ఫిబ్రవరి 11న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఎన్నికలు జరగ్గా, 13న ఫలితాలు వెలువడిన సంగతి తెలిసిందే. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లోనూ బీసీ అభ్యర్థులు 52.75 శాతం సీట్లు గెలుచుకున్నారని కమిషన్ గుర్తుచేసింది. ఇదే స్ఫూర్తితో త్వరలో జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ బీసీలు భారీ సంఖ్యలో గెలుపొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర జనాభాలో బీసీలు 56.33 శాతం ఉన్నారని, వారికి 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర అసెంబ్లీ చేసిన చట్టం కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని కమిషన్ పేర్కొంది. ఈ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ కొందరు కోర్టులను ఆశ్రయించారని తెలిపింది. తాజా ఎన్నికల ఫలితాల నేపథ్యంలో, 42 శాతం రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చి వెంటనే ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వాన్ని బీసీ కమిషన్ కోరింది. అలాగే, కోర్టులో కేసులు వేసిన వారు వాటిని ఉపసంహరించుకుని బీసీల అభ్యున్నతికి సహకరించాలని విజ్ఞప్తి చేసింది.

## గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ తో మోదీ భేటీ

గూగుల్ తో కలిసి భారత విద్యార్థులు, నిపుణులు కలిసి పనిచేసే అవకాశం- భేటీలో దీనిపైనే ప్రధానంగా చర్చ!

దేశ రాజధాని దిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం పలువురు ప్రపంచ దేశాధినేతలు, పారిశ్రామిక దిగ్గజాలతో వేర్వేరుగా భేటీ అయ్యారు. ముఖ్యంగా గూగుల్ సీఈఓ గూగుల్, దాని మాతృసంస్థ ఆల్ఫాబెట్ ఇంక్ సీఈఓ సుందర్ పిచాయ్ తో సమావేశమయ్యారు. కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో భారత్ చేస్తున్న కృషి గురించి, అలాగే భారతీయ విద్యార్థులు, నిపుణులతో కలిసి గూగుల్ ఈ ఏఐ రంగంలో ఎలా ముందుకు సాగవచ్చనే అంశంపై ఆయనతో చర్చించారు. ఈ భేటీ తరువాత ప్రధాని మోదీ ఎక్స్ లో ఓ పోస్టు పెట్టారు.

"దిల్లీలో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ సందర్భంగా గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ను కలవడం సంతోషంగా ఉంది. ఏఐ రంగంలో భారత్ చేస్తున్న కృషి గురించి, అలాగే మన ప్రతిభావంతులైన విద్యార్థులు, నిపుణులు గూగుల్ తో కలిసి పనిచేసే అవకాశాల గురించి చర్చించాం."

– ప్రధాని మోదీ

ఫిన్లాండ్ ప్రధానితో చర్చలు అలాగే ప్రధాని మోదీ, ఫిన్లాండ్ ప్రధాని పెటెరి ఒర్పోతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. భారత్ –ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి (ఎఫ్ టీఏ) మద్దతు ఇస్తున్న ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఒప్పందం భారత్ –ఈయూ సంబంధాల్లో ఒక స్వర్ణయుగాన్ని ప్రారంభిస్తుందని మోదీ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రానున్న కాలంలో భారత్ , ఫిన్లాండ్ ల వాణిజ్యాన్ని రెట్టింపు చేయడంతోపాటు, 6జీ టెక్నాలజీ, క్లీన్ ఎనర్జీ, బయో ఫ్యూయెల్స్ లాంటి భవిష్యత్ టెక్నాలజీల్లో పరస్పర సహకారాన్ని పెంచుకోవాలని నిర్ణయించారు.

స్పెయిన్ అధ్యక్షుడితో మోదీ భేటీ స్పెయిన్ అధ్యక్షుడు పెడ్రో సాంచెజ్ తోనూ ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఈ భేటీలో ఇరుదేశాలు రక్షణ, భద్రత, సాంకేతిక రంగాల్లో సహకారాన్ని మరింత పటిష్టం చేసుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు.

# విశాఖ తీరంలో ఫ్లీట్ రివ్యూ యుద్ధనౌకల పరేడ్‌ను తిలకించిన రాష్ట్రపతి ముర్ము

మొదటి పేజి తరువాయి

అనంతరం ఐఎన్ఎస్ సుమేధ నౌకపై రాష్ట్రపతితో పాటు గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎంలు ప్రయాణించారు. విశేషం ఏంటంటే ఈ కార్యక్రమంలో రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ తదితర దేశాల నుంచి వచ్చినటువంటి మొత్తం 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన మరో 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధన నౌకలు ఒక 7 అంతర్జాతీయ యుద్ధనౌకలు సమీక్షలో పాల్గొనడం గమనార్హం. అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్షలో భాగంగా ఆర్కేబీచ్ ప్రధాన కేంద్రంగా సిటీ పరేడ్, నౌకాదళం విన్యాసాలు, ఫైర్, డ్రోన్ షోలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. నిబంధనలు తప్పనిసరి: విశాఖ నగరం నుంచి బీచ్‌రోడ్డుకు వచ్చే వారు కేజీహెచ్ డౌన్, పందిమెట్ట డౌన్, పాండురంగాపురం డౌన్‌తో పాటు వుడా పార్కు వైపు నుంచి విన్యాసాలు జరిగే ప్రాంగణానికి చేరుకోవచ్చు. ఏపీఐఐసీ స్థలం, కోస్టల్‌బ్యాటరీ, ఏయూ మైదానాల్లో వాహనాల పార్కింగ్‌కు అధికారులు అవకాశాన్ని కల్పించారు. బీచ్ వరకు రాలేకపోయిన వారికి సిటీ సెంట్రల్‌పార్క్, వుడా పార్క్, సిరిపురం కూడలి గురజాడ ప్రాంగణంలో భారీ ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేశారు. ఆర్కేబీచ్ నుంచి సబ్‌మెరైన్ మ్యూజియం వరకు 15 బ్లాకులను ఏర్పాటు చేశారు. పలు బ్లాకులకు అతిథులు, నౌకాదళం ఉద్యోగులు, ఇతర ముఖ్యులకు కేటాయించారు. బ్లాకుల్లోకి వెళ్లాలంటే ప్రతి ఒక్కరికీ పాస్ తప్పనిసరిగా ఉండి తీరాలి. యుద్ధనౌకల పరేడ్‌ను తిలకించేందుకు విశాఖ సాగర తీరానికి స్థానికులు పోటెత్తారు. నగరం నుంచి బీచ్‌రోడ్డుకు వచ్చే వారు కేజీహెచ్ డౌన్, పందిమెట్ట డౌన్, పాండురంగాపురం డౌన్‌తో పాటు వుడా పార్కు వైపు నుంచి విన్యాసాలు జరిగే ప్రాంగణానికి చేరుకోవచ్చు. ఏపీఐఐసీ స్థలం, కోస్టల్‌బ్యాటరీ, ఏయూ మైదానాల్లో వాహనాల పార్కింగ్‌కు అవకాశం కల్పించారు. బీచ్ వరకు రాలేకపోయిన వారికి సిటీ సెంట్రల్‌పార్క్, వుడా పార్క్, సిరిపురం కూడలి గురజాడ ప్రాంగణంలో భారీ ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేశారు. ఆర్కేబీచ్ నుంచి సబ్‌మెరైన్ మ్యూజియం వరకు 15 బ్లాకులను ఏర్పాటు చేశారు. ఆయా బ్లాకులకు అతిథులు, నౌకాదళం ఉద్యోగులు, ఇతర ముఖ్యులకు కేటాయించారు. బ్లాకుల్లోకి వెళ్లాలంటే ప్రతి ఒక్కరికీ పాస్ తప్పనిసరి. యుద్ధనౌకల పరేడ్‌ను తిలకించిన ముర్ము: అంతర్జాతీయ యుద్ధ నౌకల సమీక్ష ప్రపంచ దేశాల మధ్య ఐక్యతకు, పరస్పర సహకారానికి అద్దం పట్టిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. విశాఖలో నిర్వహించిన అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష -2026లో పాల్గొన్న రాష్ట్రపతి భారత నౌకాదళం ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ సమర్థంగా పని చేస్తుందని రాష్ట్రపతి ముర్ము కితాబిచ్చారు. అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్షలో భాగంగా నిర్వహించిన 71 యుద్ధనౌకల పరేడ్‌ను రాష్ట్రపతి

# విద్యార్థులకు పోలవరం ప్రాజెక్టు వీక్షించే అవకాశం

మొదటి పేజి తరువాయి

ఉద్యోగాలకే పరిమితం కాకుండా రాజకీయాల్లోకి రావాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ప్రజలకు సేవ చేయాలంటే నాయకత్వం స్వీకరించాలని సూచించారు. దాదాపు 300 మంది పాఠశాల, కళాశాలల విద్యార్థులు సభా గ్యాలరీల్లో కూర్చొని ప్రజా సమస్యలపై జరుగుతున్న చర్చలు, చట్టాల రూపకల్పన ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించారు. 6 రోజులుగా కొనసాగుతున్న ఈ విజ్ఞాన యాత్రలో ఇప్పటికే దాదాపు 1400 మంది విద్యార్థులు అసెంబ్లీని సందర్శించారు. సభ విరామ సమయంలో స్పీకర్ స్వయంగా విద్యార్థుల వద్దకు వెళ్లి వారి ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో యువత పాత్రను స్పీకర్ వివరించడం వారికి ప్రత్యేక ప్రేరణగా నిలిచింది. అసెంబ్లీని సందర్శించిన 1400 మంది విద్యార్థులు: భావి భారత పౌరులకు చట్టసభల పనితీరుపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఏపీ శాసనసభ చేపట్టిన ప్రత్యేక కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. ఈ రోజు 300 మంది విద్యార్థులు అసెంబ్లీని సందర్శించి సభా కార్యక్రమాలను ప్రత్యక్షంగా వీక్షించారు.



గత 6 రోజులుగా కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు దాదాపు 1400 మంది విద్యార్థులు భాగమయ్యారు. ప్రజా సమస్యలపై చర్చలు, చట్టాల రూపకల్పన విధానం, బడ్జెట్ ఆమోద ప్రక్రియ వంటి అంశాలను వారు ఆసక్తిగా గమనించారు. మేము ఇక్కడకు వచ్చేటప్పుడు ఇది రాజకీయ దేవాలయం అని చెప్పారు. కాని మాకు ఇక్కడకు వచ్చాక తెలిసింది. ఇంతమంది నేతలు ప్రజల సమస్యలు, ఆశయాల గురించి మాట్లాడటం చూసి చాలా ఆనందంగా అనిపించింది. ముఖ్యంగా విద్యాశాఖ గురించి మాట్లాడేటప్పుడు 33,800 కోట్లు దీనికి కేటాయించారు అని తెలియజేశారు. ఇలానే వ్యవసాయం గురించి చాలా వరకు మాట్లాడారు. అలానే మా శ్రీకాకుళం నుంచి ఇంతమంది నేతలను ఇక్కడ చూడటం చాలా ఆనందంగా ఉంది.- విద్యార్థిని విద్యార్థులతో ఆత్మీయంగా మమేకమైన నేతలు: కాగా నిన్నటి రోజున సభా విరామ సమయంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కామినేని శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, పత్తిపాటి పుల్లారావు, బొండా ఉమామహేశ్వరరావు విద్యార్థులతో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఉన్నత లక్ష్యాలతో చదివి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడి తో విద్యార్థులు ఫొటోలు దిగారు. చట్టసభ వాతావరణాన్ని ప్రత్యక్షంగా చూడటం తమకు స్ఫూర్తినిచ్చిందని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# రైతులను పెళ్లి చేసుకునే మహిళలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలి

మొదటి పేజి తరువాయి

రైతు కుటుంబాలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక సమస్యలకు పరిష్కారాన్ని చూపాలని సీఎంను కోరామన్నారు.

### ఆ డిమాండ్లు నెరవేర్చాల్సిందే!

ప్రస్తుతం యువ రైతులకు పెళ్లి సంబంధాలు కుదరడం లేదని, ఈ సామాజిక సమస్య వల్ల వారి తల్లిదండ్రులు మానసికంగా కుంగిపోతున్నారని రైతు సంఘాల నేతలు తెలిపారు. యువ రైతుల పెళ్లికి చేయూతను అందించేందుకు ప్రత్యేక పథకాన్ని అమల్లోకి తేవాలని సీఎం సిద్ధరామయ్యను కోరామన్నారు. ఆ పథకం ద్వారా బ్యాచిలర్ రైతులను పెళ్లి చేసుకునే మహిళల బ్యాంకు ఖాతాల్లో రూ.10 లక్షలు చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని విన్నవించామని పేర్కొన్నారు. యువ రైతులను పెళ్లి చేసుకునే మహిళలు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ వ్యాపారాలను చేసుకునేందుకు ప్రభుత్వ పూచీకత్తుతో వడ్డీలేని రుణాలను ఇవ్వాలని సీఎంను కోరామని రైతు సంఘాల నేతలు వివరించారు. బ్యాచిలర్ రైతులను పెళ్లి చేసుకునే మహిళలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 20 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే డిమాండ్‌ను కూడా సీఎం సిద్ధరామయ్య ఎదుట ప్రస్తావించామన్నారు. గోవధపై తెచ్చిన చట్టాన్ని రద్దు చేయండి రానున్న రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయాలని కర్ణాటక సీఎంను రైతు సంఘాల నేతలు కోరారు. రైతుల జీవితాలను మార్చే దీర్ఘకాలిక వ్యూహం కలిగిన పథకాలను అమల్లోకి తేవాలన్నారు. గతంలో భూసంస్కరణల చట్టానికి చేసిన సవరణలను ఉపసంహరించుకోవాలని రైతులు కోరారు. రైతులకు మరింత చేరువ అయ్యేలా అగ్రికల్చరల్ ప్రొడ్యూస్ మార్కెట్ కమిటీ (ఏపీఎంసీ) చట్టాన్ని బలోపేతం చేయాలన్నారు. రాష్ట్ర వ్యవసాయ ధరల కమిషన్‌కు చట్టబద్ధమైన అధికారాలను మంజూరు చేయాలని, తద్వారా పంటల ధరలపై అది చేసే సిఫార్సులు అధికారికంగా అమల్లోకి వస్తాయని రైతు సంఘాలు పేర్కొన్నాయి. ప్రొఫెసర్ ఎండీ నంజుండస్వామి జన్మించిన మైసూరు జిల్లాలోని మాదేహళ్లి గ్రామాన్ని డెవలప్ చేయడానికి ప్రత్యేక గ్రాంటును విడుదల చేయాలని కోరాయి.

కేంద్రం చట్టాలను కర్ణాటకలో అమలు చేయొద్దు

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఎలక్ట్రిసిటీ యాక్ట్ 2025, సీడ్స్ బిల్ 2025, నేషనల్ ఫ్రేమ్ వర్క్ పాలసీ ఆన్ అగ్రికల్చరల్ మార్కెటింగ్‌లను కర్ణాటకలో అమలు చేసేది లేదని అసెంబ్లీలో ప్రకటించాలని సీఎంను రైతు సంఘాలు కోరాయి. రైతుల పంటలకు కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ)ను అందించేందుకు రూ.20వేల కోట్లతో రివాల్వింగ్ ఫండ్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశాయి. రైతుల నుంచి నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే కనీస మద్దతు ధరతో వరి, రాగులు, జొన్నలు, కందిపప్పు, నూనె గింజలు, మిల్లెట్లను కొనాలని విజ్ఞప్తి చేశాయి.

ఆ రైతులకు భూములపై హక్కులివ్వండి

అనధికారికంగా ప్రభుత్వ భూముల్లో పంటలు పండిస్తున్న బగార్ హుకుమ్ రైతులకు ఆయా భూములపై హక్కులను మంజూరు చేయాలని సీఎం సిద్ధరామయ్యను రైతు సంఘాల నేతలు కోరారు. పంట బీమా పథకం కవరేజీని అన్ని పంటలకు విస్తరించాలన్నారు. అధిక వర్షపాతం, కరవు, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయే రైతులకు తప్పకుండా పంట బీమా పథకం ద్వారా పరిహారం అందేలా చూడాలని సీఎంకు విన్నవించారు. ఈ డిమాండ్లు అన్నీ సీఎంకు తాము అందించిన వినతిపత్రంలో ఉన్నాయని రైతు సంఘాల నేతలు తెలిపారు.

రైతు ఆత్మహత్యల్లో నంబర్ 2 స్థానంలో కర్ణాటక

"కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం చెరుకు పంట ధరను 1 టన్నుకు రూ.100 మేర పెంచింది. దీంతో ఒక టన్ను చెరుకు ధర రూ.3,300కు చేరింది. కానీ రైతుల నుంచి చెరుకు పంటను కొనే సమయంలో అంతరేటును చెల్లించడం లేదు. దీనిపై అధ్యయనానికి ఒక సాంకేతిక కమిటీని నియమించాలి. ఇప్పటికీ రైతుల ఆత్మహత్యల విషయంలో దేశంలో నంబర్ 2 స్థానంలో కర్ణాటక ఉంది. రైతుల ఆత్మహత్యలు ఆపేలా తక్షణ చర్యలను చేపట్టాలి" అని రైతు సంఘం నేత కురుబూరు శాంతాకుమార్ కోరారు.

సీఎం ఎదుట 25 అంశాలను లేవనెత్తాం

"సీఎం సిద్ధరామయ్యతో భేటీ సందర్భంగా మేం దాదాపు 20 నుంచి 25 అంశాలను లేవనెత్తాం. మైనర్ ఇరిగేషన్ అంశానికి ప్రభుత్వ ప్రాధాన్యతను పెంచాలని కోరాం. రైతులు కేంద్రంగా ఈసారి రాష్ట్ర బడ్జెట్‌ను రూపొందించాలని సూచించాం. మా విన్నపాలకు సీఎం సానుకూలంగా స్పందించారు" అని రైతు సంఘం నేత బడగలపుర నాగేంద్ర చెప్పారు.

# రాజ్యాంగాన్ని కచ్చితంగా మార్చాల్సిందే'- కేంద్రంపై సీఎం స్టాలిన్ ఫైర్

మొదటి పేజి తరువాయి

మొదటి భాగాన్ని తమిళనాడు అసెంబ్లీలో ప్రవేశపెడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. చట్టప్రకారం రావాల్సిన నిధులను దక్కించుకునేందుకు కేంద్రంతో పోరాటం చేయాల్సిన పరిస్థితిలోకి తమిళనాడును నెట్టివేశారని విమర్శించారు. భారత్ లాంటి వైవిధ్యం ఉన్న దేశానికి సమాఖ్య వ్యవస్థ పునాది లాంటిందని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రాలపై ఎలాంటి గౌరవం లేకుండా కేంద్రమే అన్ని అధికారులను తన గుప్పిట్లో పెట్టుకుందని ఆరోపించారు. రాష్ట్రాలను గౌరవించకుండా కేంద్రమే అన్ని అధికారాలను తన వద్దే పెట్టుకుందని విమర్శించారు. "ఒక రాష్ట్రంగా మా ప్రజల కలలను నిజం చేసేందుకు మాకు అధికారాలు కూడా లేవు. సామాజిక న్యాయం, విద్య, వైద్యం, ఆర్థికం, మౌలిక సదుపాయల కల్పనలో చాలా అభివృద్ధి సాధించాం. కానీ నిధులు సహా కొన్ని హక్కుల కోసం ఇంకా పోరాడుతూనే ఉన్నాం. కేంద్రం నుంచి వచ్చే నిధులను దక్కించుకునేందుకు ప్రతీసారి పోరాడాల్సిన పరిస్థితిల్లో మనం ఉన్నాం. ఇంకా ఎన్ని రోజులు వారు ఇస్తుంటే మనం తీసుకునే స్థితిలో ఉందాం? మేము ప్రతీ సారి తలవంచి అడుక్కునే వ్యక్తులం కాదు. మా రాష్ట్రానికి స్వయం ప్రతిపత్తి కావాలి. కేంద్రంలో సమాఖ్య వ్యవస్థ ఉంటేనే ప్రజలకు సుపరిపాలనను అందించగలం. భారత్ లాంటి వైవిధ్యం ఉన్న దేశానికి సమాఖ్య వ్యవస్థ పునాది లాంటింది. రాష్ట్రం- కేంద్రం మధ్య సంబంధాలపై ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ అందించిన నివేదికను అసెంబ్లీలో పెడుతున్నాం. రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తిని అందించేందుకు తప్పనిసరిగా రాజ్యాంగాన్ని సవరించాలి. ఇప్పటికీ మనకు వచ్చే రాజ్యాంగ హక్కులు, నిధులు, అధికారాల కోసం పోరాడాల్సిన స్థితిలో ఉన్నాం. అందుకే భారతదేశ సమాఖ్య వ్యవస్థకు నిర్మాణాత్మక పునర్ నిర్మాణం అవసరం. మనం కోరుకుంటే, మళ్లీ రాజ్యాంగాన్ని సవరించవచ్చు. సమాఖ్యవాదం అంటే నియంత్రణ కాదు, నమ్మకం, స్వయంప్రతిపత్తి."

**ఎంకే స్టాలిన్ , తమిళనాడు ముఖ్యమంత్రి**

భారతదేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడుకోవడానికి కేంద్రం బలంగా ఉండాలని 1967లోనే డీఎంకే వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి సీఎన్ అన్నాదురై అన్నారని సీఎం స్టాలిన్ గుర్తు చేశారు. ఆయన వారసుడు దివంగత ఎం కరుణానిధి కూడా 'రాష్ట్రాలకు స్వయంప్రతిపత్తి- కేంద్రంలో సమాఖ్యవాదం' అనే సూత్రం ద్వారా దీనికి మద్దతు తెలిపారని చెప్పారు. 1969లో జస్టిస్ పీవీ రాజమన్నార్ ఆధ్వర్యంలో కేంద్ర-రాష్ట్ర సంబంధాలపై మొదటి స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత 1983లో జస్టిస్ సర్కారియా నేతృత్వంలో కేంద్రం మరో కమిటీని ఏర్పాటు చేసింది. అనంతరం 2000లో వెంకటాచలయ్య కమిషన్ ను నియమించారు. కాగా, రాష్ట్రాల హక్కులపై గత కొన్నేళ్లుగా కేంద్ర ప్రభుత్వంతో తీవ్రంగా పోరాడుతున్న తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ రాష్ట్రాల స్వయం సాధికారత కోసం అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. గతేడాది ఏప్రిల్ 15న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ నేతృత్వంలో ఈ కమిటీని నియమించారు. ఇందులో సభ్యులుగా ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ మాజీ ఉపకులపతి, విశ్రాంత ఐఏఎస్ అధికారి అశోక్ వర్ధన్ శెట్టి, తమిళనాడు ప్రణాళికా సంఘం మాజీ వైస్ ఛైర్మన్ నాగనాథన్ ఉన్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఇందులోని మొదటి భాగాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.

# ఏఐ సమ్మిట్ లో చైనా రోబో- మోదీ సర్కార్ భారత్ పరువు తీసింది

మొదటి పేజి తరువాయి

చైనా తయారు చేసిన రోబోను, ఇండియాలో తయారు చేసినట్లు చూపించడంపై సర్వత్రా విమర్శలు వచ్చాయి.

### వర్సిటీకి ఉద్వాసన

వివాదం ముదరడంతో అధికారులు వెంటనే దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, గల్గోటియాస్ యూనివర్సిటీని వెంటనే ఎక్స్‌పో నుంచి వెళ్లిపోవాలని ఆదేశించారు. వారి స్టాల్‌ను తక్షణమే ఖాళీ చేయించారు. చైనా రోబోను తమదిగా చెప్పుకోవడంపై ఆన్ లైన్, ఆఫ్ లైన్ వేదికల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

### రాహుల్ గాంధీ ధ్వజం

ఈ ఘటనపై రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "భారతదేశ ప్రతిభను, డేటాను వాడుకోవాల్సింది పోయి, ఏఐ సమ్మిట్‌ను ఒక పబ్లిసిటీ స్టంట్‌గా మార్చేశారు. ఇక్కడ భారతీయ డేటా అమ్మకానికి ఉంది. చైనా ఉత్పత్తులేమో ప్రదర్శనకు ఉన్నాయి" అని ఆయన ఎద్దేవా చేశారు. మోదీ ప్రభుత్వం ఏఐ విషయంలో భారత్‌ను ప్రపంచ దేశాల ముందు నవ్వులపాలు చేసిందని మండిపడ్డారు.

### కాంగ్రెస్ విమర్శల వర్షం

కాంగ్రెస్ పార్టీ కూడా ఈ అంశంపై అధికారికంగా స్పందించింది. "ఏఐ సమ్మిట్‌లో చైనా రోబోలను మనవిగా ప్రదర్శిస్తున్నారు. చైనా మీడియా మనల్ని చూసి ఎగతాళి చేస్తోంది. ఇది భారతదేశానికి నిజంగా అవమానకరం. ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ కూడా ఈ అబద్ధంలో భాగమయ్యారు. భారతీయ సదస్సులో చైనా రోబోలను ప్రమోట్ చేస్తున్నారు. దేశం ఇమేజ్‌కు మోదీ ప్రభుత్వం పూడ్చలేని నష్టం చేసింది. ఏఐ రంగాన్ని ఒక జోక్‌గా మార్చేశారు. మనకున్న డేటా శక్తితో మనం ప్రపంచానికి నాయకత్వం వహించాల్సింది పోయి, ఇలా దిగజారడం సిగ్గుచేటు" అని కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది.

### వర్సిటీ వివరణ ఇదే!

మరోవైపు గల్గోటియాస్ యూనివర్సిటీ ఈ ఆరోపణలను ఖండించింది. తమపై దుష్ప్రచారం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేసింది. "మా విద్యార్థులకు ఏఐ ప్రోగ్రామింగ్ నేర్పించడంలో భాగంగానే ఆ రోబోను ఉపయోగించాం. ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న టూల్స్, వనరులను ఉపయోగించుకుని విద్యార్థులకు నైపుణ్యాలు నేర్పిస్తున్నాం. అంతేకానీ అది మా సొంత తయారీ అని చెప్పలేదు. విద్యార్థుల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా ఇలాంటి ప్రచారం చేయడం తగదు" అని యూనివర్సిటీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఇంతటి వివాదం నడుమనే 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్' కొనసాగుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ సోమవారమే 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో 2026'ను ప్రారంభించారు. గురువారం ఆయన ఈ సదస్సులో ఉపన్యాసం చేయనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. "పీపుల్, ప్లానెట్, ప్రోగ్రెస్" (ప్రజలు, గ్రహం, ప్రగతి) అనే మూడు సూత్రాల ఆధారంగా ఈ సదస్సు జరుగుతోంది. 20కి పైగా దేశాధినేతలు, 60 మంది మంత్రులు, 500 మంది గ్లోబల్ ఏఐ లీడర్లు ఇందులో పాల్గొంటున్నారు. గ్లోబల్ సౌత్ దేశాల్లో జరుగుతున్న తొలి అంతర్జాతీయ ఏఐ సదస్సు ఇదే కావడం విశేషం.

# ఛత్రపతి శివాజీ మహారాజ్



శివనేరి కొండపై ఉదయించిన సూర్యుడు
రాయగఢ్ కోటలో వెలిగిన వీరుడు
హిందూ సామ్రాజ్య స్థాపకుడు
అపర రాజకీయ దురంధరుడు
గెరిల్లా యుద్ధతంత్రంతో మొఘలులను
వణికించిన సింహానివి
పరాయి పాలనపై సింహగర్జన చేసిన సింహానివి
అన్యాయాన్ని ఎదిరించిన అజేయుడివి
పరాక్రమంతో గెలిచిన మహనీయుడివి
పిన్న వయసులోనే మొదటి యుద్ధం చేసి బీజాపూర్ సామ్రాజ్యానికి చెందిన తోర్నాకోటను స్వాధీనం చేసుకొన్న యోధుడివి చేతక్ (గుర్రం)ను అధిరోహించి ఏ ఒక్క యుద్ధంలోనూ ఓటమి ఎరుగని యోధుడివి ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి జయంతి ఫిబ్రవరి 19 సందర్భంగా ఆ మహనీయుడికి ఇవే మా ఘన నివాళులు శ్రీమతి మంజుల పత్తిపాటి(కవయిత్రి) మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రం చరవాణి 9347042218

# అక్రమ అరెస్టులు గృహనిర్బంధాలను ఖండిస్తున్నాం

## కొంకుల రాజేష్ అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు




**విజేత బెల్లంపల్లి :** క్యాతనపల్లి మున్సిపాలిటీ 22 వార్డులకు ఎన్నికలు జరగగా పొత్తులో భాగంగా బీఆర్ఎస్ సిపిఐ 14 వార్డులు గెలవగా కాంగ్రెస్ 7వార్డులు ఒక ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలవడం జరిగింది, మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికకు బీఆర్ఎస్ సిపిఐ కి తగిన మెజారిటీ ఉన్న అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ మంత్రి ఎంపీలు ఈ ఎన్నిక ను వాయిదా వేయటానికి కుటిల ప్రయత్నాలు చేస్తున్నారు, నిన్న కేతనపల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ సిపిఐ కౌన్సిలర్ల మీద జరిగినటువంటి దాడి వైఖరిని చూస్తే ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుందని కళ్లకు కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది నిన్న జరిగినటువంటి దురాగాతానికి ఈరోజు కేతనపల్లి బంద్ కి సిపిఐ బిఆర్ఎస్ బందు పిలుపు ఇవ్వడం జరిగింది, ప్రభుత్వం ఈ బందు కొనసాగకుండా పోలీస్ బలగాలను పట్టణంలోని మోహరించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వనం సత్యనారాయణ నీ అరెస్టు చేసి జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, మిగతా కామ్రేడ్స్ అందరి ఇంటి వద్ద బీఆర్ఎస్ నాయకుల ఇంటి వద్ద పోలీస్ బలగాలను పెట్టి వారిని ఇంట్లోనే నిర్బంధించి హౌస్ అరెస్టులను చేయడాన్ని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ మంచిర్యాల జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తోందని వారన్నార, మంత్రివర్యులు ఇప్పటికైనా ప్రజల తీర్పును గౌరవించి క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, ఎన్నికను సజావుగా జరగనివ్వాలని నిర్బంధాలతో తెలంగాణ ప్రజలను అణిచివేయలేరని గ్రహించాల్సిందిగా కోరుతున్నాం.

# ఈవీఎం గోదాం ను తనిఖీ చేసిన కలెక్టర్ పమేలా సత్పతి




**విజేత : కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాం ను బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి రాజకీయ పార్టీ ప్రతినిధిలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ ఫుటేజ్ ల గదుల పనితీరు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేనీ శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్,టిడిపి పార్టీ ప్రతినిధి ఎర్రవెళ్ళి రవీందర్ సిపిఎం పార్టీ ప్రతినిధి డి.నరేష్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# ఈ దారి.. మృత్యువుకు రహదారి...!



**విజేత, నర్సాపూర్ ప్రతినిధి:** నర్సాపూర్ మండలంలోని మాడా పూర్ గ్రామం నుండి ఆవంచ గ్రామానికి వెళ్లే రహదారిలో మూల మలుపు వద్ద ప్రమాదవకరమైన గొయ్యి ఏర్పడి మృత్యువుకు రహదారిలా దర్శనమిస్తుంది. మాడాపూర్ గ్రామం నుండి ఆవంచ, ఎల్లాపూర్ తదితర గ్రామాలకు వెళ్లేందుకు ఈ రోడ్డు షార్ట్ కట్ రోడ్డుగా ప్రయాణికులు భావిస్తూ అనేకమంది ప్రయాణిస్తుంటారు. మాడాపూర్ గ్రామం దాటగానే కొద్ది దూరంలో ఈ గుంత ప్రమాదకరంగా ఉంది. ఇటీవల కురిసిన వర్షాల వరద ప్రవాహానికి సుమారు ఐదు అడుగుల లోతుతో మరింత ప్రమాదకరంగా మారింది. ఏమాత్రం ఏమరపాటుగా వాహనం నడిపినా, అధిక వేగంతో నడిపినా ప్రమాదం జరుగుతుందని ఇక వేరే చెప్పాల్సిన పనిలేదు. ఈ దారి గుండా ఆ గుంత దగ్గర వరకు ప్రయాణిస్తే తప్ప ఇక్కడ ప్రమాదకరమైన గుంత ఉందని ఏర్పడనే ఏర్పడదు. తెలియని వారు అతివేగంగా వస్తే ప్రమాదాల బారిన పడక తప్పదు. ఇకనైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న ఈ గుంతను పూడ్చి రోడ్డు బాగు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# చింతపల్లి గూడలో పారిశుధ్య పనులకు పాతర

## అధికారుల పనితనం దురదృష్టకరం... డాక్టర్ ఉక్కుల అశోక్.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** గత నెల రోజులుగా గ్రామంలో చెత్త చెదారం పేరుకుపోయి పరిశుభ్రత లేకుండా ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని డాక్టర్ ఉక్కుల అశోక్ విమర్శించారు. శంషాబాద్ జోనల్ ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని 54వ కొంగరకాలన్ డివిజన్‌లో ఉన్న చింతపల్లిగూడ ను గ్రామస్తులతో కలిసి అశోక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో గత ఒక నెల రోజులుగా సరైన తాగునీటి సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే వీధిదీపాలు కూడా పనిచేయకపోవడంతో రాత్రి సమయంలో పిల్లలు, వృద్ధులు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. అండర్ డ్రైనేజీ పనులకు అనుమతులు వచ్చి రెండు నెలలు గడిచినా ఇప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. చిన్న గ్రామానికే కనీస వసతులు కల్పించలేని అధికారులు సర్కిల్ మొత్తాన్ని ఎలా అభివృద్ధి చేస్తారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. వెంటనే డ్రైనేజీ పనులు ప్రారంభించి, చెత్త తొలగించి, తాగునీటి మరియు వీధిదీపాల సమస్యలను పరిష్కరించాలని డాక్టర్ ఉక్కుల అశోక్ సంబంధిత అధికారులను కోరారు. సమస్యలపై స్పందించని అధికారులు డీఈ భిక్షపతి, వర్క్ ఇన్స్పెక్టర్ జాన్ సన్ లకు ఎన్నో సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు కావున అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు జోగు శేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు జోగు నర్సింహా, సీనియర్ నాయకులు శేరి రమేష్, ఉడతల రవి గౌడ్, కొంపల్లి పాపిరెడ్డి, జోగు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాధకద్రవ్యాల నిర్మూలన సమిష్టి బాధ్యత

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిలి






**విజేత, కరీంనగర్ ప్రతినిధి:** మాధకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అధికారులతో పాటు ఉపాధ్యాయులు, యువత, తల్లిదండ్రులు సమిష్టిగా మత్తు పదార్థాల నిర్మూలనకు సహకరించాలని కోరారు. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మాధకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. ప్రైవేట్ మెడికల్ స్టోర్స్ లో అమ్మకాలను పరిశీలించాలని డ్రగ్ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. వైద్యుల చీటీ లేకుండా మత్తు కలిగించే మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను సందర్శించి కేవలం డ్రగ్స్ పైనే కాకుండా మద్యపానం, ధూమపానం అనర్థాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. జిల్లాలో అనుమానిత ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని పోలీస్, ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ. డ్రగ్స్ నిర్మూలనకు పోలీసు శాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. డ్రగ్స్ వినియోగం, రవాణా, అమ్మకం తదితర అంశాల్లో జనవరి 2025 నుండి జిల్లాలో ఇప్పటివరకు 37 కేసులు నమోదు చేశామని అన్నారు. 87 మంది నిందితులను అరెస్టు చేశామని తెలిపారు. జిల్లాలో 42 కిలోల 225 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. డాగ్ స్క్వాడ్ ద్వారా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటికే డ్రగ్స్ డిటక్షన్ కిట్ల ద్వారా తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ వినియోగంపై ఉక్కు పాదం మోపుతామని అన్నారు. డ్రగ్స్ అమ్మకాలు, వినియోగం, రవాణా వంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అక్షరాస్యత సాధనలో మిజోరం ప్రగతి స్ఫూర్తిదాయకం

(సి.హెచ్.ప్రతాప్)

అక్షరాస్యత సాధనలో మిజోరం రాష్ట్రం సాధించిన అద్భుతమైన ప్రగతి యావత్ దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. దాదాపు నూటికి నూరు శాతం అక్షరాస్యతను సాధించి విద్యా రంగంలో కొత్త ఒరవడిని సృష్టించిన ఆ రాష్ట్ర కృషి ఎంతో అభినందనీయం. కేవలం చదువుకోవడం మాత్రమే కాకుండా విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా సాగుతున్న మిజోరం విద్యా విధానం నేడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. బట్టీ పట్టే పద్ధతులకు స్వస్తి పలికి అనుభవపూర్వకమైన ఇంకా సామర్థ్య ఆధారిత విద్యా విధానానికి పెద్దపీట వేయడం ద్వారా జాతీయ విద్యా విధానం రెండు వేల ఇరవై లక్ష్యాలకు అనుగుణంగా ఆ రాష్ట్రం ముందడుగు వేస్తోంది. ఐదు ఇంకా ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ప్రామాణికమైన మూల్యాంకన పరీక్షలు నిర్వహించడం ద్వారా విద్యా నాణ్యతను మెరుగుపరుస్తోంది. ఈ ప్రయోగాత్మక మార్పులు విద్యార్థుల మేధో వికాసానికి ఎంతగానో తోడ్పడుతున్నాయి. మిజోరం విజయ రహస్యం కేవలం ప్రభుత్వ కృషిలోనే లేదు ఆ రాష్ట్ర ప్రజల భాగస్వామ్యంలో కూడా దాగి ఉంది. 'త్లామ్న గైహ్నా' అనే సాంస్కృతిక విలువలతో కూడిన సామాజిక బాధ్యత అక్కడి విద్యా వ్యవస్థను బలోపేతం చేసింది. సమాజం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పాఠశాలల అభివృద్ధిలో పాలుపంచుకోవడం స్వచ్ఛంద ఉపాధ్యాయులు సేవలందించడం వంటివి ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలుస్తాయి. ఏ రాష్ట్రమైనా కేవలం పాఠ్యప్రణాళికను మారిస్తే సరిపోదు స్థానిక సంస్కృతిని గౌరవిస్తూనే జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విద్యా బోధన సాగాలి. సమాజ భాగస్వామ్యం ఉన్నప్పుడే విద్యార్థుల్లో పరిపూర్ణమైన మార్పు వస్తుంది. తల్లిదండ్రులు ఇంకా స్థానిక నాయకులు విద్యా ప్రక్రియలో మమేకం కావడం వల్ల ఉత్తమ ఫలితాలు వస్తున్నాయి. ఉద్యమ స్థాయిలో మిజోరం ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక చర్యలే ఆ రాష్ట్ర అక్షరాస్యత విజయానికి మూలస్తంభాలుగా నిలుస్తాయి. ముఖ్యంగా నూతన భారత అక్షరాస్యత కార్యక్రమం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సమర్థవంతంగా అమలు చేసింది. రాష్ట్రంలోని ప్రతి ఇంటిని సందర్శించి అక్షర జ్ఞానం లేని వారిని గుర్తించేందుకు క్లస్టర్ రిసోర్స్ సెంటర్ కోఆర్డినేటర్ల ద్వారా భారీ సర్వే నిర్వహించింది.

కేవలం పాఠశాల విద్యపైనే కాకుండా పదిహేను ఏళ్లు పైబడిన వయోజనుల కోసం ప్రత్యేక విద్యా కేంద్రాలను ఏర్పాటు చేసింది. మాతృభాష అయిన మిజో భాషలో ప్రాథమిక విద్యా సామగ్రిని రూపొందించడం ద్వారా అభ్యాసకుల్లో ఆసక్తిని పెంచింది. అలాగే విద్యార్థులు ఇంకా విద్యావేత్తలతో కూడిన సుమారు రెండు వందల తొంభై రెండు మంది వాలంటీర్లు ఏ విధమైన ప్రతిఫలం ఆశించకుండా మారుమూల ప్రాంతాలకు వెళ్లి విద్యాబోధన చేయడం ప్రభుత్వానికి పెద్ద ఊతాన్ని ఇచ్చింది. కేవలం అక్షరాలు నేర్పడం దగ్గరే ఆగిపోకుండా డిజిటల్ ఇంకా ఆర్థిక అక్షరాస్యతను కూడా ఇందులో భాగం చేయడం విశేషం. బట్టీ పద్ధతికి స్వస్తి పలుకుతూ రెండు వేల ఇరవై ఆరు - ఇరవై ఏడు విద్యా సంవత్సరం నుండి కొత్త పాఠ్యపుస్తకాలను ప్రవేశపెట్టడం ఇంకా ఐదు ఎనిమిది తరగతులకు ఉమ్మడి ప్రామాణిక పరీక్షలను నిర్వహించడం ద్వారా నాణ్యతా ప్రమాణాలను పెంపొందించింది. విద్యావంతులైన యువతను స్వచ్ఛంద ఉపాధ్యాయులుగా ప్రోత్సహించడం ద్వారా సామాజిక బాధ్యతను పెంచింది. గిరిజన ప్రాంతాల్లో కూడా విద్యా వెలుగులు నింపేందుకు స్థానిక భాషలలో బోధనా సామగ్రిని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ విధంగా ప్రభుత్వ పట్టుదల ఇంకా ప్రజల భాగస్వామ్యం కలిసి మిజోరంను దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టాయి. ఇతర రాష్ట్రాలు కూడా తమ ప్రాంతీయ భాషల్లో ఇటువంటి ప్రయోగాలు చేయడం వల్ల సత్ఫలితాలు పొందే అవకాశం ఉంది.

మిజోరం నమూనాను దేశవ్యాప్తంగా అమలు చేయాలంటే అనేక సవాళ్లు కూడా ఉన్నాయి. ప్రస్తుతం దేశంలోని చాలా రాష్ట్రాల్లో ఉపాధ్యాయ ఖాళీలు విద్యా వ్యవస్థకు ప్రధాన అవరోధంగా మారాయి. శిక్షణ లేని ఉపాధ్యాయులు ఇంకా అరకొర వసతులతో ఉన్న పాఠశాలల మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం అత్యవసరం. కేవలం పరీక్షలను ఒక యాంత్రిక ప్రక్రియలా కాకుండా విద్యార్థుల నిజమైన ప్రతిభను గుర్తించేలా నిర్వహించాలి. దీని కోసం ఉపాధ్యాయులకు నిరంతరం శిక్షణ ఇవ్వడం ఇంకా వారికి తగిన మార్గదర్శకత్వ సౌకర్యాలు కల్పించడం చాలా అవసరం. తరగతి గదిలో తగినన్ని వనరులు ఉన్నప్పుడే సంస్కరణలు అర్థవంతంగా సాగుతాయి. శాస్త్ర సాంకేతిక రంగాలలో డిజిటల్ పరికరాల వినియోగాన్ని పెంచడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయవచ్చు.

మిజోరం సాధించిన అక్షరాస్యత విజయం అనేది ఒక గొప్ప ప్రారంభం మాత్రమే. దీనిని స్ఫూర్తిగా తీసుకుని ఇతర రాష్ట్రాలు కూడా విద్యపై పెట్టుబడులు పెంచాలి. కేవలం అక్షరాలు నేర్పడమే కాకుండా జీవన నైపుణ్యాలను నేర్పే విద్యా విధానం దేశ భవిష్యత్తును మారుస్తుంది. సామాజిక చైతన్యం ప్రభుత్వ పట్టుదల ఇంకా సాంకేతికత సమన్వయంతోనే భారతదేశం విద్యా రంగంలో ప్రపంచ స్థాయికి చేరుకోగలదు. మిజోరం నమూనా కేవలం ఒక చిన్న రాష్ట్రానికే పరిమితం కాకుండా అది ఒక జాతీయ ఉద్యమంగా మారాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే నిజమైన విద్య ప్రతి బిడ్డకు చేరువవుతుంది ఇంకా దేశాభివృద్ధికి బలమైన పునాది పడుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించడం ద్వారా ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించడం సాధ్యమవుతుంది. దేశం మొత్తం విద్యావంతులుగా మారినప్పుడే అసలైన సామాజిక న్యాయం చేకూరుతుంది.

# హర్షం వ్యక్తం చేస్తున్న మరిపెడ మున్సిపాలిటీ ప్రజలు



**విజేత మరిపెడ:** మరిపెడ మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా వీసారపు ప్రగతి ఎన్నిక కావడం పట్ల మరిపెడ మున్సిపాలిటీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకుని ప్రజాసేవలో ముందుకు సాగుతున్న ఆమెకు పార్టీ అధిష్టానం విశ్వాసం వ్యక్తం చేసింది. వీసారపు ప్రగతి తండ్రి టేకుల యాదగిరి రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా సేవలందించి పదవీ విరమణ అనంతరం తొర్రూర్ మార్కెట్ చైర్మన్‌గా పనిచేశారు. తల్లి టేకుల సుశీల పెదనాగారం గ్రామ సర్పంచ్‌గా (ఏకగ్రీవం), నరసింహులపేట మండల ఎంపీపీగా (ఏకగ్రీవం) బాధ్యతలు నిర్వహించారు. కుటుంబం నుంచే ప్రజాసేవా స్ఫూర్తి అందుకున్న ప్రగతి 2020లో మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు కౌన్సిలర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై సేవలందించారు. ప్రస్తుతం మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆమెకు స్థానిక ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రు నాయక్ మార్గదర్శకత్వం లభిస్తోంది. పార్టీ నాయకత్వానికి అనుకూలంగా, అభివృద్ధి లక్ష్యంగా ఆమె పని చేయనున్నట్లు తెలిసింది. ఇదే సమయంలో భర్త వీసారపు శ్రీపాల్ రెడ్డి విద్యారంగంలో విశేష సేవలందిస్తున్నారు. 1996లో వివేకానంద ఉన్నత పాఠశాల, 2011లో రెయిన్బో గ్లామర్ స్కూల్ స్థాపించి మూడు దశాబ్దాలుగా అనేక మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతున్నారు. అలాగే వ్యాపార రంగంలో జేజే బార్ అండ్ రెస్టారెంట్ నిర్వహిస్తున్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా మూడు సంవత్సరాలు సేవలందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అన్ని రంగాల్లో అనుభవం కలిగిన వీసారపు ప్రగతి చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించడంతో మరిపెడ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా వీసారపు ప్రగతి ఎన్నిక**

మరిపెడ మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా వీసారపు ప్రగతి ఎన్నిక కావడం పట్ల మున్సిపాలిటీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకుని ప్రజాసేవలో ముందుకు సాగుతున్న ఆమెకు పార్టీ అధిష్టానం విశ్వాసం వ్యక్తం చేసింది.వీసారపు ప్రగతి తండ్రి టేకుల యాదగిరి రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా సేవలందించి పదవీ విరమణ అనంతరం తొర్రూర్ మార్కెట్ చైర్మన్‌గా పనిచేశారు. తల్లి టేకుల సుశీల పెదనాగారం గ్రామ సర్పంచ్‌గా (ఏకగ్రీవం), నరసింహులపేట మండల ఎంపీపీగా (ఏకగ్రీవం) బాధ్యతలు నిర్వహించారు. కుటుంబం నుంచే ప్రజాసేవా స్ఫూర్తి అందుకున్న ప్రగతి 2020లో మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు కౌన్సిలర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై సేవలందించారు. ప్రస్తుతం మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆమెకు స్థానిక ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రు నాయక్ మార్గదర్శకత్వం లభిస్తోంది. పార్టీ నాయకత్వానికి అనుకూలంగా, అభివృద్ధి లక్ష్యంగా ఆమె పని చేయనున్నట్లు తెలిసింది. ఇదే సమయంలో భర్త వీసారపు శ్రీపాల్ రెడ్డి విద్యారంగంలో విశేష సేవలందిస్తున్నారు. 1996లో వివేకానంద ఉన్నత పాఠశాల, 2011లో రెయిన్బో గ్లామర్ స్కూల్ స్థాపించి మూడు దశాబ్దాలుగా అనేక మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతున్నారు. అలాగే వ్యాపార రంగంలో జేజే బార్ అండ్ రెస్టారెంట్ నిర్వహిస్తున్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా మూడు సంవత్సరాలు సేవలందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అన్ని రంగాల్లో అనుభవం కలిగిన వీసారపు ప్రగతి చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించడంతో మరిపెడ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# గురుపాదగుట్ట శివాలయానికి పూర్వవైభవం



## నేటి నుంచి ఉత్సవాలు ప్రారంభం



**విజేత, పెద్ద శంకరంపేట్:** మెదక్ జిల్లా, పెద్దశంకరంపేట మండల సమీపంలోని గురుపాదగుట్టపై ఉన్న శివాలయం 35 ఏళ్ల నిరాదరణ తర్వాత మళ్లీ పూర్వవైభవం సంతరించుకుంటోంది. శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని ధరకర్త బల్రాం సంగమేశ్వర్ పునర్నిర్మాణం చేయగా, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 19న పుణ్యాహవచనం, రుద్రాభిషేకం, ఆకుల పూజ, అన్నపూజలు నిర్వహించగా, 20న పార్వతీ-పరమేశ్వరుల కల్యాణోత్సవం, బండ్ల ఊరేగింపు, అమ్మవారికి ఓడిబియ్యం కార్యక్రమాలు జరుగనున్నాయి. ఆలయం పక్కనే ఉన్న మండపం, ఆంజనేయ స్వామి ఆలయం, నాగేంద్రుడు, నవగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్టలతో ఆలయానికి నూతన శోభ తీసుకొస్తున్నారు.

**ఆలయ చరిత్ర:**

పూర్వం జంగమయ్య (గురుపాదప్ప) తపస్సుతో ఈ ప్రాంతంలో శివాలయం నిర్మాణం జరిగింది. గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ నుంచి బంధువులను పిలిపించి ఆలయ నిర్మాణం చేపట్టారు. గురుపాదప్ప తరువాత హిమగిరి మహారాజ్ ఆలయ నిర్వహణ చేపట్టారు. రాణి శంకరమ్మ కాలంలో ఈ ప్రాంతానికి ప్రాముఖ్యత పెరిగి, గడికోటకు సొరంగ మార్గం ఏర్పాటు చేసినట్లు చరిత్ర చెబుతోంది. అప్పట్లో ప్రతి శివరాత్రికి జాతరలు, బండ్ల ఉత్సవాలు వైభవంగా జరిగేవి.

**మళ్ళీ జాతర సందడి**

సుమారు 35 ఏళ్ల తర్వాత మళ్లీ జాతర, బండ్ల ఊరేగింపులు పునరుద్ధరించబడుతున్నాయి. గురుపాదగుట్టతో పాటు కట్టమైసమ్మ ఆలయం ఉండటంతో ప్రతి ఆదివారం వందలాది మంది భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. శుక్ర, ఆది, మంగళ వారాల్లో విందు భోజనాలు నిర్వహించడం ప్రత్యేకత.

**దేవాలయానికి దారి:**

పెద్దశంకరంపేట నుంచి రేగోడ్ వెళ్లే రహదారిలో రెండు కిలోమీటర్ల దూరంలో గురుపాదగుట్ట కమాన్ వద్ద దిగి కొద్దిదూరం నడిస్తే ఆలయం చేరుకోవచ్చు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం....

## సర్పంచ్ లక్ష్మి పురుషోత్తం, ఉపసర్పంచ్ ఎరువోతుల శ్రీధర్ చేతుల మీదుగా పిల్లలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం.






**విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం రాజారాం గ్రామపంచాయతీ లోని చిలకామారిగూడ ఆదర్శ అంగన్వాడీ కేంద్రంలోని పౌష్టిక ఆహారాన్ని గూర్చి అంగన్వాడి సూపర్వైజర్ విజయ, అంగన్వాడీ టీచర్ జయప్రద,సర్పంచ్ లక్ష్మీ పురుషోత్తం, ఉప సర్పంచ్, ఎరువోతుల శ్రీధర్ బుధవారం రోజు పరిశోధన కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ పౌష్టిక ఆహారం తోనే సంపూర్ణంగా ఉంటారని, గర్భిణీలు, బాలింతలకు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని వాటి విలువల పైన అవగాహన కల్పించారు. సూపర్వైజర్ విజయ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భోజనంలో ఆకుకూరలు, పాలు, పండ్లు తీసుకోవాలని సూచించారు దీంతో ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఆదర్శ అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు సర్పంచ్ లక్ష్మీ పురుషోత్తం, ఉప సర్పంచ్ ఎరువోతుల శ్రీధర్, సెక్రటరీ బొంపల్లి సౌమ్య చేతుల మీదుగా దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు రాజారాం గ్రామపంచాయతీలోని ప్రజలకు ఎల్లప్పుడూ మేము సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాజారం గ్రామపంచాయతీ అంగన్వాడీ టీచర్ అమృత, చిలకమారి గూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు శిల్ప, ఆశ వర్కర్ రాజేశ్వరి, పిల్లల తల్లిదండ్రులు, ఓరగంటి గణేష్, మహేష్, పూదరి శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక రుగ్మతలనుండి బంజారా జాతిని చైతన్యం చేసిన మహనీయుడు సంత్ సేవలాల్ మహరాజ్



బంజారా జాతికి ప్రత్యేక గుర్తింపు తెచ్చింది సంత్ సేవలాల్ మహరాజ్

సంత్ సేవలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** బంజారాల ఆరాధ్య దైవం అయిన సంత్ సేవలాల్ 287వ జయంతి సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా బంజారా భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.నిరంజన్ రెడ్డి కి బంజారా నాయకులు ఘనంగా స్వాగతం పలికి సంప్రదాయ దుస్తులు బహుకరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సంత్ సేవలాల్ మహరాజ్ గారు బంజారాలను చైతన్యం చేసి అహింసనే ఆయుధంగా చైతన్యం చేశారని అన్నారు.



బంజారాలకు స్థిర నివాసాలు ఏర్పాటు చేయించి సంస్కృతి సంప్రదాయాలను నేర్పించి సామాజిక రుగ్మతలనుండి దూరం చేసిన మహనీయుడు సంత్ సేవలాల్ మహరాజ్ అని కొనియాడారు. బంజారా సోదరులకు ప్రత్యేక స్థలం కేటాయించి అద్భుతమైన భవనాన్ని నిర్మించామని రాబోవు కాలంలో బంజారా సోదరులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నిరంజన్ రెడ్డి వెంట జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, దేవర్ల. నరసింహ, చిట్యాల.రాము, చంద్రశేఖర్ నాయక్,జాత్రు నాయక్,ధర్మా నాయక్,నారాయణ నాయక్, టీక్యా నాయక్,రాజ్ కుమార్ నాయక్,కౌన్సిలర్ బాబు శంకరమ్మనాయక్, జంప్ల నాయక్,భూచ్యా నాయక్ తదితరులు ఉన్నారు.



# జేఈఈ మెయిన్స్ ఫలితాలలో భ్రుంగి జూనియర్ కళాశాలవిద్యార్థి అత్యుత్తమ ప్రతిభ

విద్యార్థిని అభినందించిన

కళాశాల కార్యదర్శి ఏ ప్రమీల

**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** జేఈఈ మెయిన్స్ ఫలితాలలో బృంగి జూనియర్ కళాశాల విద్యార్థి వి ఆర్ శ్రీకర్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 95.21 పర్సంటేజ్ సాధించాడని కళాశాల కార్యదర్శి ఏ ప్రమీల అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జేఈఈ మెయిన్స్ ఫలితాల లో మా కళాశాల విద్యార్థి వి ఆర్ శ్రీకర్ మన ప్రాంతం లోనే అతి ఉత్తమ మార్కులు సాధించాడనీ అన్నారు.గత మూడు సంవత్సరాలుగా ఏసిఆర్ కళాశాల, శ్రీ చేతన్య అకాడమీ సంయుక్తంగా జేఈఈ నీట్ వంటి కోర్సులలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు.రాబోయే కాలంలో ఇంకా మా విద్యార్థులు మంచి ర్యాంకులు సాధిస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రాంత విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని




సద్వినియోగం చేసుకోగలరనీ అన్నారు.మా కళాశాల లో చేరిన విద్యార్థులను ఇంజనీర్లు, డాక్టర్లు గా చేయడం మా కళాశాల ఉద్దేశం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బిందుప్రియ, డైరెక్టర్ కుమారస్వామి, శివప్రసాద్, ప్రిన్సిపల్ మహేందర్ రెడ్డి, రమాదేవి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# పదవ తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

కేజీలు, అక్రమాలకు తావు కల్పిస్తే కఠిన చర్యలు

సమన్వయక సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. టెన్త్, ఇంటర్ పరీక్షల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 14 నుండి ఏప్రిల్ 15వ తేదీ వరకు ప్రతీరోజు ఉదయం 9.30 నుండి మద్యాహ్నం 12.30 గంటల వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలు కొనసాగుతాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 24,542 మంది విద్యార్థినీ విద్యార్థులు ఎస్సెస్సి పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. వీరిలో 24,399 మంది రెగ్యులర్ విద్యార్థులు ఉండగా, 143 మంది ప్రైవేట్ అభ్యర్థులు ఉన్నారని వివరించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరీక్షల నిర్వహణ కోసం 144 ఎగ్జామినేషన్ సెంటర్స్ ఏర్పాటు చేశామని అన్నారు. అదేవిధంగా ఈ నెల (ఫిబ్రవరి) 25 నుండి మార్చి 18వ తేదీ వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు, ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల నుండి మద్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. ప్రథమ సంవత్సరం పరీక్షలకు 19,299 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 17,664 మంది కలుపుకుని మొత్తం 36,963 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరు కానున్నారని వివరించారు. విద్యార్థులు సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో 58 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్ష ప్రారంభం అయ్యే నిర్ణీత సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా పరీక్షలను



సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలను ఆయా రూట్ ల వారీగా పోలీస్ ఎస్కార్ట్ మధ్య తీసుకెళ్లాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తూ, తగిన పోలీసు బందోబస్తు ఉండేలా చూడాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచాలని ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎం లను ఎగ్జామ్ సెంటర్లలో నియమించాలని, ప్రథమ చికిత్స సదుపాయం అందుబాటులో ఉండాలని, పరీక్షలు కొనసాగే సమయాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు రవాణా పరంగా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా సమయాలకు అనుగుణంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు లోనవకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ హితవు పలికారు. ప్రశ్న పత్రాలు, ఆన్సర్ షీట్లను తగిన భద్రత మధ్య



తరలించాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లను అనుమతించకూడదని ఆదేశించారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీలు చేసిన తరువాతనే లోనికి అనుమతించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశం అయినందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ఎంతో అప్రమత్తంగా ఉంటూ, పదవ తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షలు సజావుగా జరిగేలా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు ఎంతో బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ఏ చిన్న పొరపాటు జరిగినా జిల్లాకు చెడ్డ పేరు వస్తుందని, విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పరీక్షల నిర్వహణలో ఏ దశలోనూ పొరపాట్లకు అవకాశం కల్పించవద్దని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, అవకతవకలకు తావు కల్పించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవికుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఏసీపీ మస్తాన్ అలీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



అమీన్‌పూర్‌లో విషాదం

# కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

**విజేత,అమీన్‌పూర్ :**

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ గృహిణి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది.

**వివరాల్లోకి వెళితే..**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కోనసీమ జిల్లా, అలవరం మండలం, కోటూరుపాడు గ్రామానికి చెందిన కాంద్రేగుల దుర్గ (40)కు, ఆమె మేనత్త కుమారుడైన వెంకటేశ్వరరావుతో 26 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరు బతుకుదెరువు నిమిత్తం 25 ఏళ్ల క్రితం హైదరాబాద్‌కు వలస వచ్చి.. అమీన్‌పూర్‌లోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఇల్లు నిర్మించుకుని స్థిరపడ్డారు. భర్త వెంకటేశ్వరరావు కార్పెంటర్‌గా పనిచేస్తుండగా, వీరికి సతీష్ (22), సాయికృష్ణ (20) అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కొడుకు కారు డ్రైవర్‌గా, చిన్న కొడుకు డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నారు.

**గొడవలే ప్రాణం తీశాయి..**

గత కొద్ది రోజులుగా దంపతుల మధ్య కుటుంబ విషయమై తరచూ గొడవలు జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం 6 గంటలకు కుమారులు ఇద్దరూ తమ పనులకు వెళ్లిపోయారు. ఉదయం 9 గంటల సమయంలో భార్యాభర్తల మధ్య మరోసారి వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత భర్త వెంకటేశ్వరరావు తన పనికి వెళ్లిపోయాడు. మధ్యాహ్నం 1 గంట సమయంలో చిన్న కుమారుడు సాయికృష్ణ ఇంటికి వచ్చి భోజనం చేసి, తిరిగి 3 గంటలకు డ్యూటీకి వెళ్లిపోయాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో భార్యాభర్తల మధ్య జరిగిన గొడవను తలచుకుని తీవ్ర మనస్తాపానికి గురైన దుర్గ బెడ్ రూమ్‌లోకి వెళ్లి ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుంది.తలుపులు పగలగొట్టి చూడగా రాత్రి 7:30 గంటల సమయంలో పని ముగించుకుని ఇంటికి వచ్చిన భర్త వెంకటేశ్వరరావు.. ఇంటి మెయిన్ డోర్ తెరిచి ఉండటం, భార్య ఇంట్లో కనిపించకపోవడంతో వెతకడం ప్రారంభించాడు. మాస్టర్ బెడ్‌రూమ్ తలుపులు లోపలి నుంచి గడియపెట్టి ఉండటం, ఎంత పిలిచినా పలకకపోవడంతో అతనికి అనుమానం వచ్చింది. వెంటనే ఇరుగుపొరుగున ఉండే రాజు, అమ్మోజీల సహాయంతో తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా.. అప్పటికే దుర్గ సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడుతూ విగతజీవిగా కనిపించింది. చిన్నచిన్న కుటుంబ గొడవలకే జీవితంపై విరక్తి చెంది ఆమె ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు సమాచారం.

# జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

102 యూనిట్ల రక్తం సేకరణ:

రక్తదానం ప్రాణదానం.

జనహిత సేవలు అభినందనీయం -బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్:దావ స్వాతి-రమేష్

**విజేత బెల్లంపల్లి :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో బెల్లంపల్లి పట్టణం తాపీ సంఘ భవనంలో తలసేమియా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల సహాయార్థం మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది.మెగా రక్తదాన శిబిరం లో 102 యూనిట్ల రక్తం సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావా స్వాతి-రమేష్, వైస్ చైర్మన్ రాగంశెట్టి సతీష్ లు హాజరై రక్తదాత లకు ప్రశంసా పత్రాలు అందించారు. అనంతరం మున్సిపల్ ఛైర్ పర్సన్ దావ స్వాతి-రమేష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి రక్తదానం గొప్పదని రక్తదానం ఒక నిండు ప్రాణాన్ని కాపాడుతుంది అని ఆరోగ్యవంతులు ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కోరారు జనహిత సేవా సమితి సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం



అని జనహిత సభ్యులని అభినందించారు. జనహిత సేవా సమితి యొక్క సేవా కార్యక్రమాలకి మున్సిపల్ కౌన్సిల్ నుండి ఎల్లవేళలా సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణ దానమని రక్త దానం వల్ల ఒక నిండు ప్రాణాన్ని కాపాడుతుందని తలసేమియా, సికిల్ సెల్, డయాలసిస్, అత్యవసర కేసుల్లో పేషెంట్స్ కి ఉపయోగపడతాయని రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న రక్త దాతల కి రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు సిబ్బంది కి జనహిత




సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జనరల్ సెక్రటరీ చందూరి మహేందర్, సభ్యులు కాసర్ల శ్రీనివాస్, కౌన్సిలర్లు బండారి స్రవంతి,నిచ్చకోల వంశీ,చంద్రవెల్లి గ్రామ సర్పంచ్ చిలుముల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు దావ రమేష్, శంకర్ సింగ్, పోలు శ్రీనివాస్, గాలి శ్రీనివాస్, దామెరా శ్రీనివాస్, పీక లక్ష్మణ్, బీజేపీ నాయకులు పట్టి వెంకటకృష్ణ, గజెల్లి రాజ్ కుమార్ రెడ్ క్రాస్ సిబ్బంది జనహిత సభ్యులు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మెడికల్ సిబ్బంది, రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్



**విజేత మరిపెడ :** మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల నమోదు గురించి, గర్భిణీ స్త్రీలు గర్భం దాల్చిన 12 వారాల లోపే తప్పనిసరిగా పేర్లను నమోదు చేసుకునేలా చూడాలని ఆదేశించారు. మొదటి రెండు పరీక్షలు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో,ఆ తర్వాత పరీక్షలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించాలని సూచించారు. 30 ఏళ్ల పైబడిన వారందరికీ బీపీ, మధుమేహం, క్యాన్సర్ వంటి వ్యాధుల స్క్రీనింగ్ నిర్వహించి అవసరమైన మందులు అందజేయాలని ఆదేశించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును, ఆన్‌లైన్ పోర్టల్‌లలో డేటా అప్‌డేట్‌లను సకాలంలో పూర్తి చేయాలన్నారు, అనంతరం వార్డ్ లో ఉన్న పేషెంట్స్ తో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు .ఈ కార్యక్రమం లో మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి,డాక్టర్ పూజిత,హెల్త్ ఎడ్యుకేటర్ రాజు,స్టాఫ్ నర్స్ మమత తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపిన: మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**విజేత, సిద్దిపేట ప్రతినిధి :** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలతో నిష్టగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని అన్నారు. అల్లా రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తు ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తారని అన్నారు. సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం ఎంత సంతోషంగా ఉంటుంది అని అన్నారు. ఈ మాసంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



# ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చిన గ్రామ సర్పంచ్ అంశీ మనోహర్




**విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయిపేట మండలం చెట్ల తిమ్మయి పల్లి గ్రామ ప్రజలకు నూతన సర్పంచ్ ఎన్నికల ముందు సర్పంచ్ గా గెలిపిస్తే ఎల్లమ్మ గుడి దగ్గర బోరు వేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. సర్పంచ్ అంసీ మనోహర్ ఆధ్వర్యంలో బుధవారం రోజు శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయం దగ్గర బోరు వేయించడం జరిగింది. గ్రామ ప్రజల ఆశీర్వాదం మరియు దేవుని దయతో పుష్కలంగా నీరు పడ్డాయి అని తెలిపారు. ఇంకా చేసే పనులు పూర్తి చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను నాకు గ్రామస్తులు సహకరించాలని వారు కోరారు.ఎన్నికల హామీ నెరవేర్చిన గ్రామ సర్పంచ్ కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ చారి, చేపూరి సాయిబాబు, లాలు నాయక్, చిన్నోల భాస్కర్, కరెంటోడు రతన్, మాజీ ఉపసర్పంచ్ బాలకృష్ణ, కొంగోటి యాదిరెడ్డి, తలారి సత్తయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దుందిగల నర్సింలు, సువర్ణ నరేష్ మరియు గ్రామ ప్రజలు యువకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైన పోరుమల్ల సన్ రైజ్ స్కూల్ విద్యార్థినులు




**విజేత, జగిత్యాల :** జిల్లా స్థాయిలో జరిగిన సీఎం కప్ వాలీబాల్ పోటీలలో మేడిపల్లి మండలం పోరుమల్ల సన్ రైజ్ స్కూల్ జట్టు విజేతగా నిలిచి, రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు తౌటి నయనిక, కుంటి సహస్ర, పొన్నం అమూల్యలు ఎంపికైనట్లు స్కూల్ ప్రిన్సిపాల్ ఎడ్వర్డ్ జోయల్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను స్కూల్ ప్రిన్సిపాల్ ఎడ్వర్డ్ జోయల్, స్కూల్ డైరెక్టర్లు తౌటి తిరుపతి రెడ్డి, పెద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పీఈటీ దార దిలీప్, అధ్యాపక బృందం అభినందించారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన వార్డు సభ్యులు పోయిల లావణ్య ఆంజనేయులు



**విజేత గజ్వేల్ :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ జన్మదిన సందర్భంగా మంగళవారం రోజు మర్కూక్ మండల పరిధిలోని ఎర్రవల్లి లో గల కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో చేబర్తి గ్రామ వార్డు సభ్యులు పోయిల లావణ్య ఆంజనేయులు కేసీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ కేసీఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.రాష్ట్ర రైతు బాంధవుడు కేసీఆర్ అని,రాష్ట్రంలో వారి అభివృద్ధి ,సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు.కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే కి ఆహ్వానం



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి ఉత్సవాలను నగరంలో గురువారం ఘనంగా నిర్వహించనున్నట్లు జయంతి ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాలను వివిధ సంఘాలు??ఆర్య మరాఠా యువత, హిందూ బంధు మిత్రుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవ నిర్వాహకులు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. అలాగే కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొని ఆశీర్వదించాలని వారు కోరారు. గురువారం మధ్యాహ్నం 1 గంటకు కుమార్ గల్లీలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి,?సాయంత్రం 4 గంటలకు విఠలేశ్వర్ ఆలయం నుండి శివాజీ చౌక్ వరకు శోభాయాత్ర, సాయంత్రం 4.30 గంటలకు కుమార్ గల్లీ దుర్గా మాత ఆలయం నుండి భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ స్వరాజ్య స్థాపనకు, ధర్మరక్షణకు, ప్రజాహిత పాలనకు ప్రతీకగా నిలిచారని తెలిపారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశభక్తి, సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయడానికి నగర ప్రజలు, యువత, మహిళలు, హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# బజార్ హత్నూర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా పర్చ సాయన్న ఎన్నిక



**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** బజార్ హత్నూర్ మండల సర్పంచుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా పర్చ సాయన్న, ఉపాధ్యక్షులుగా కృష్ణకాంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం మండల వ్యాప్తంగా హర్షం వ్యక్తమైంది. 31 గ్రామాల సర్పంచులు ఐక్యంగా పాల్గొని నూతన నాయకత్వానికి తమ పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పర్చ సాయన్న మాట్లాడుతూ, గ్రామాల సమగ్ర అభివృద్ధి, తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి ప్రాథమిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు సమన్వయంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యక్షులు కృష్ణకాంత్ రెడ్డి కూడా సర్పంచుల ఐక్యతే మండల బలమని పేర్కొన్నారు. నూతన కార్యవర్గానికి మరియు మండలంలోని 31 గ్రామాల సర్పంచులందరికీ శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందించి, బజార్ హత్నూర్ మండలానికి మంచి పేరు తీసుకురావాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను ఏమాత్రం సహించబోమని కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. ఇసుక తవ్వకం, రవాణా పూర్తిగా మన ఇసుక వాహనం (ఆన్‌లైన్) బుకింగ్ విధానం ద్వారా మాత్రమే జరగాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆఫ్‌లైన్ వే బిల్లులు లేదా అనుమతులు ఇవ్వకూడదని తహసీల్దార్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆన్‌లైన్ పర్మిట్‌లు లేకుండా ఇసుక రవాణా చేసినట్లయితే సంబంధిత వాహనాలపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇటీవల సాలూర మండలంలో రెండు అక్రమ ఇసుక రవాణా వాహనాలు పట్టుబడిన ఘటనలను తీవ్రంగా పరిగణించి, సంబంధిత తహసీల్దార్ కు షోకాజ్ నోటీసు జారీ చేసి వివరణ కోరడం జరిగిందన్నారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేసినచో సంబంధిత తహసీల్దార్, పోలీసు అధికారులు వెంటనే కేసు నమోదు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణా కార్యకలాపాల నిరోధానికి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, పూర్తి స్థాయిలో కట్టడి చేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ, అక్రమ ఇసుక రవాణాకు సహకరించే అధికారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టడం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లాలో ఎక్కడైనా ఇసుక అక్రమ రవాణా జరిగితే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినా, అక్రమార్కులకు సహకరించినా కఠిన చర్యలు చేపడతామని కరాఖండిగా తేల్చి చెప్పారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలి



**విజేత: తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రం లోని రైతు వేదికలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని అన్నారు గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ లబ్ధిదారులకు ఉపాధి హామీ జాబ్ కార్డులు జారీ చేయాలని, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పనులపై గ్రామపంచాయతీల వారిగా పురోభివృద్ధినీ అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లు , వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులకు 12,000 చెల్లించే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ అనంత్ రెడ్డి, హౌసింగ్ ఏఈ నరేష్, ఏపీవో నారాయణ ,ఈసీ యశోద, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎమ్మెల్యే మేఘారెడ్డి పైన తప్పుడు ఆరోపణలు తగదు

### 3వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ ఆర్టీఐ ఛైర్మన్ – కొంకి రమేష్

**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి ;** వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పై ఇటీవల కొందరు వ్యక్తులు డబ్బులకు పదవులు అమ్ముకున్నారంటూ చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఇవి పూర్తిగా నిరాధారమైనవి, వాస్తవాలకు విరుద్ధమైనవని వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ ఆర్టీఐ ఛైర్మన్ కొంకి రమేష్ అన్నారు. ప్రజాసేవను ధ్యేయంగా తీసుకుని పనిచేస్తున్న నాయకుడిపై ఇలాంటి తప్పుడు ప్రచారం చేయడం బాధాకరం. ఎమ్మెల్యే డబ్బులకు ఆశపడే వ్యక్తి కాదు. వనపర్తి నియోజకవర్గంలో ఎక్కడైనా కుటుంబంలో మరణం సంభవించినప్పుడు మేఘన్న అభయ హస్తం పేరిట రూ.5,000 ఆర్థిక సహాయం అందిస్తూ బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. కష్టం ఉందని తెలిసినా వెంటనే అక్కడికి చేరుకుని బాధితులకు ధైర్యం చెప్పడం ఆయన ప్రత్యేకత. ఎవరైనా సమస్యతో ఆయన తలుపు తట్టితే నేనున్నాను అనే నమ్మకాన్ని కలిగిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. విద్య, వైద్యం, అత్యవసర పరిస్థితుల్లో అనేక కుటుంబాలకు వ్యక్తిగతంగా సహాయం అందించిన సంఘటనలు ప్రజలకు తెలిసిందే. ప్రజలతో కలిసిమెలిసి ఉండే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది.మొన్న జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కూడా ఎంతో మంది అభ్యర్థులకు నైతికంగా, మార్గదర్శకంగా సహాయం చేసి ప్రజాస్వామ్య ప్రక్రియ బలపడేలా కృషి చేశారు. వ్యక్తిగత లాభనష్టాలు చూడకుండా ప్రజల అభివృద్ధి కోసం పనిచేయడం ఆయన నాయకత్వానికి నిదర్శనం. ఇలాంటి సేవాభావం కలిగిన నాయకుడిపై రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్న తప్పుడు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ఈ దుష్ప్రచారాన్ని వెంటనే నిలిపివేయాలని ప్రజల కోసం నిరంతరం సేవ చేస్తున్న నాయకులపై అసత్య ప్రచారాలు చేయడం



ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు.

# అభివృద్ధి పనులకై..మంత్రి కోమటిరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే నాయిని..

### పశ్చిమ రోడ్ల అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని వినతి..

### సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి..

**విజేత హన్మకొండ బ్యూరోచీఫ్ :** తెలంగాణ రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి చర్యలు చేపట్టాలని కోరుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ను ఈ రోజు హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న రహదారి పనులు, నూతన రోడ్ల నిర్మాణం, ప్రభుత్వ భవనాల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు మంత్రికి సమర్పించారు. నియోజకవర్గంలో పలు కాలనీలు మరియు ప్రధాన మార్గాలు దెబ్బతిన్న పరిస్థితిలో ఉన్నాయని, ప్రజలకు రాకపోకలు కష్టతరంగా మారుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి తగిన నిధులు విడుదల చేసి సహకరించాలని ఆయన వినతి పత్రం అందజేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతిపాదనలను శ్రద్ధగా పరిశీలించి, సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల విషయాన్ని సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మేయర్



గుండు సుధారాణి , రోడ్లు మరియు భవనాల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ వికాస్ రాజ్ కూడా పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం..

### పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం...

### ఇల్లంద గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

**విజేత హన్మకొండ బ్యూరో ఛీఫ్ :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం పరిధిలోని ఇల్లంద గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఆబర్ల కనకమ్మ – వెంకటయ్య , పుల్లా భాగ్య లక్ష్మి – సుధాకర్, మంద ఎల్లెంద్రా – భాస్కర్ ఇండ్లకు ముగ్గుపోసే కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు నిర్ణీత కాల వ్యవధిలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలియజేశారు... ఇందిరమ్మ ఇండ్లు కట్టుకో లేని వారి కోసం ఒక కంపెనీ తో మాట్లాడను ఇండ్లు మంజూరైన ప్రతి ఒకరు ఇండ్లు కట్టుకొని సొంత ఇంటి కలను సాకారం చేసుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు సూచనలు చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు..పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ



పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. లబ్ధిదారులకు విడుదలవారీగా రూ 5లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు.అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో



ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# 2024 ఏపీ ఎన్నికల్లో ‘అంతా గందరగోళం’ : ఎన్నికల సంఘం పారదర్శకతపై ప్రశ్నలు

రెండేళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్లో చోటుచేసుకున్న రాజకీయ భూకంపం స్థానిక రాజకీయాలను మాత్రమే కాదు, దేశ ఎన్నికల వ్యవస్థపై పలు అనుమానాలను కూడా లేపింది. అధికార కూటమి 175 స్థానాల్లో 164 గెలుచుకోవడాన్ని చాలామంది ప్రజాదరణగా భావించినా, అధికారిక గణాంకాలను సూక్ష్మంగా పరిశీలిస్తే ఆ విజయం వెనుక కొన్ని అసాధారణ పరిణామాలు కనిపిస్తాయి. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) విడుదల చేసిన ఓటింగ్ శాతం గణాంకాలలోని తేడాలు, కాలపరిమితుల్లోని వైరుధ్యాలు ఎన్నికల ప్రక్రియ యొక్క పారదర్శకతపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. పోలింగ్ ముగిసిన రోజు సాయంత్రం ఐదు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు--- మూడు గంటల వ్యవధిలో...కేవలం 0.08 శాతం ఓట్లు మాత్రమే నమోదయ్యాయి. దాదాపు 33 వేల ఓట్లు మాత్రమే ఈ వ్యవధిలో పడ్డాయి . కానీ అదే రోజు రాత్రి ఎనిమిది గంటల నుంచి 11:45 గంటల వరకు కేవలం మూడు గంటల 45 నిమిషాల్లో ఓటింగ్ శాతం 8.38 శాతం పెరిగింది. అంటే సుమారు 34.63 లక్షల ఓట్లు ఈ వ్యవధిలో నమోదైనట్లు లెక్క . పోలింగ్ కేంద్రాలు మూసివేయాల్సిన సమయం దాటిన తర్వాత ఓట్ల నమోదు వేగం అకస్మాత్తుగా పెరగడం మామూలు పరిణామం కాదు. ఇంకా ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే, పోలింగ్ ముగిసిన నాలుగు రోజుల తర్వాత ఈసీఐ మరోసారి ఓటింగ్ శాతాన్ని సవరించింది. మే 17న విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం, పోలింగ్ శాతం 80.66 శాతానికి పెంచబడింది . దీని ప్రకారం అర్ధరాత్రి తర్వాత 3,500 బూత్లలో ఏకంగా 17.19 లక్షల ఓట్లు అదనంగా నమోదైనట్లు తేలింది . సగటున ప్రతి బూత్లో 491 ఓట్లు అర్ధరాత్రి తర్వాత పోలయ్యాయి. ఆంధ్రప్రదేశ్ లో అసెంబ్లీతో పాటు లోక్ సభకు కూడా ఎన్నికలు జరిగిన విషయాన్ని గమనించాలి. ప్రతి ఓటరు ఒకేసారి రెండు ఓట్లు వేయాల్సి ఉంటుంది. ఈ సమయంలో ఒక్కో ఓటరు ఓటు వేయడానికి పట్టే సమయాన్ని అంచనా వేస్తే మరింత ఆశ్చర్యం కలుగుతుంది. సాధారణంగా ఒక్కో ఓటు వేయడానికి ఓటరు పేరు నమోదు, వేలి ముద్ర, ఇంకు, రెండు కంపార్ట్మెంట్లలో ఓటు వేయడం కలిపి కనీసం రెండు నుంచి మూడు నిమిషాల సమయం పడుతుంది. అప్పటి



ఆంధ్రప్రదేశ్ సీఈఓ ప్రకారం, మే 14 తెల్లవారుజామున 2 గంటలకు చివరి ఓటు పోలైంది . అంటే రాత్రి 11:45 నుంచి 2 గంటల మధ్య కేవలం 2 గంటల 15 నిమిషాల్లో ఈ 17.19 లక్షల ఓట్లు పోలవాలంటే ప్రతి నిమిషం 12,700కు పైగా ఓట్లు పోలై ఉండాలి. భౌతికంగా ఇది సాధ్యమయ్యే పని కాదు. ఈ అసాధారణ ఓట్ల పెరుగుదల ఎన్నికల ఫలితాలపై ఎంత ప్రభావం చూపించిందనేది కీలక ప్రశ్న. పరకాల ప్రభాకర్ తన విశ్లేషణలో మొత్తం 49 లక్షల ఓట్లు అదనంగా నమోదై ఉండవచ్చని, వీటి ప్రభావంతో ఏడు పార్లమెంట్ నియోజకవర్గాల ఫలితాలు తారుమారయ్యాయని ఆరోపించారు . ఒంగోలు, కర్నూలు, నంద్యాల, నరసరావుపేట, హిందూపురం, అనంతపురం, ఏలూరు నియోజకవర్గాల ఫలితాలు దీని ప్రభావంతో మారిపోయాయని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు . ఈయన గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో సలహాదారిగా పనిచేసిన వ్యక్తి కావడం విశేషం . ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం, పోలింగ్ సమయం ముగిసిన తర్వాత క్యూలో ఉన్న ఓటర్లకు టోకెన్లు ఇచ్చి, వారి వీడియోగ్రఫీ తప్పనిసరిగా చేయించాలి . ఈ ఆధారాలను భవిష్యత్తులో ధ్రువీకరణ కోసం భద్రపరచాలి. అలాంటప్పుడు, రాత్రి 11:45 తర్వాత 3,500 బూత్లలో క్యూలో నిల్చున్న ఓటర్ల వీడియోలు, వారికి ఇచ్చిన టోకెన్లు ఎక్కడ? ఎన్నికల సంఘం వద్ద ఈ ఆధారాలు ఉన్నాయా ఉంటే వాటిని ప్రజల ముందు పెట్టడానికి సంఘం సిద్ధంగా ఉందా? ఇక ఓట్ల లెక్కింపు తర్వాత కూడా కొన్ని అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. 2019 ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేల సగటు ఓటు శాతం 50.8 శాతం ఉండగా, 2024 ఎన్నికల్లో ఇది 55.8 శాతానికి పెరిగింది . ఒక్కసారిగా గెలిచిన అభ్యర్థుల సగటు ఓటు శాతంలో ఇంత భారీ పెరుగుదల సహజమేనా జనసేన అభ్యర్థి విశాఖ సౌత్ నుంచి 70.2 శాతం ఓట్లు సాధించారు . ఇది అసాధారణమైన ఓటు శాతమే. అదే సమయంలో, 2024 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి 53.48 శాతం ఓట్లు రాగా, వైసీపీకి 39.37 శాతం ఓట్లు వచ్చాయి . ఓట్ల పెరుగుదల సహజమైన ప్రక్రియ కావచ్చు. కానీ పోలింగ్ శాతంలోని ఈ భారీ వ్యత్యాసాలు, సమయంతో సంబంధం లేని ఓట్ల నమోదు, సాధ్యం కాని వేగంతో పోలైన ఓట్లు...ఇవన్నీ కలిపి చూస్తే ఎన్నికల ప్రక్రియ పారదర్శకతపై తీవ్రమైన సందేహాలు వస్తున్నాయి. ఓడిపోయిన వారు మాత్రమే కాదు, సామాన్య ప్రజలు కూడా తాము నమ్ముకున్న ఓటు హక్కు యొక్క పవిత్రత గురించి ఆలోచించాల్సిన పరిస్థితి. ఇప్పుడు తలెత్తే అతి పెద్ద ప్రశ్న ఒక్కటే...ఈ అసాధారణ ఓట్ల పెరుగుదల విజేతలకు తెలియకుండానే జరిగిందా? లేక ఇది రాజీ అనే అంశం ఎన్నికల వ్యవస్థలో ఎంత లోతుగా పాతుకుపోయిందో సూచిస్తుందా? ఎన్నికల సంఘం ఇప్పటికైనా స్పందించి, ఈ గణాంకాలపై స్పష్టత ఇవ్వాలి. లేదంటే ప్రజాస్వామ్యంలోనే కాదు, దాని ప్రాణమైన ఎన్నికలపై ప్రజల నమ్మకం కూడా శాశ్వతంగా దెబ్బతినే ప్రమాదం ఉంది. డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్. 9849328496.

# అధికార పార్టీ నుండి బి ఆర్ ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** అధికార కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు జరిగాయని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు.బుధవారం దారూర్ మండలం చింతకుంట గ్రామ సర్పంచ్ గంగారాం చంద్రయ్య, వార్డు మెంబర్లు పోలీస్ శ్రీలత రెడ్డి, వడ్డే అరుణ, మాజీ ఎంపీటీసీ రాములు, మాజీ ఉప సర్పంచ్ సురేష్ గౌడ్, మాజీ వార్డు మెంబర్లు మంగలి నర్సింలు, నింగం రవీందర్ రెడ్డి, పి ఎస్ సి ఎస్ డైరెక్టర్లు కొత్తగడి నర్సింహా రెడ్డి, వడ్డె శంకరయ్య నాయకులు కే.వేమారెడ్డి, కే.నరసింహారెడ్డి, టి.కిష్టయ్య, పి.రామ్ రెడ్డి, పి.శ్రీనివాస్ రెడ్డి, బి.రామచంద్రయ్య, బి. బాలరాజు, టి.శ్రీనివాస్, కే.శ్రీనివాస్, ఆర్.ప్రసాద్ గౌడ్, జి.సాయి ప్రసాద్ రెడ్డి, ఎన్.సాయి కృష్ణారెడ్డి, ఇ.మల్లయ్య గౌడ్, ఇ.సత్తయ్య గౌడ్, ఇ.సూరయ్య గౌడ్, జె.రాజు, టి.నరసింహారెడ్డి, అనంతయ్య, రాజు గౌడ్, బి.కిష్టమ్మ, ఎస్.కిష్టమ్మ, కే.యాదమ్మ, జే.బాలమ్మ, టి.బాలరాజు, పి.రామ్ రెడ్డి, మోహన్ రెడ్డి, రాములు, అంతయ్య



టి.శ్రీనివాస్, బి.పాండురంగారెడ్డి, పి.మహేశ్వర్ రెడ్డి, పి.సాయి రెడ్డి, బి.నందు, ఎం.చిన్న మల్లయ్య, టి.తిరుమలయ్య, టి.సాయిలులతో పాటు మరో 100 మంది కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీని వీడి వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు.పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి బి ఆర్ ఎస్ పార్టీలోకి డాక్టర్ మెతుకు ఆనంద్ ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ ధరూర్ మండల ధరూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, హఫీజ్, సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు

### కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల అభివృద్ధి

### సిసి రోడ్డు పనులను పరిశీలించిన బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానందరెడ్డి



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నాయని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద రెడ్డి అన్నారు. బుధవారం వికారాబాద్ మండల పరిధిలోని మైలార్ దేవరం పల్లి గ్రామంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిధుల ద్వారా మంజూరైనా సీసీ రోడ్డు పనులను బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ అమరేందర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రతి గ్రామపంచాయతీ అకౌంట్లో నేరుగా డబ్బులు జమ చేస్తున్నారని తెలిపారు. ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయని అన్నారు. మైలార్ దేవరంపల్లి గ్రామానికి కేంద్ర ప్రభుత్వ నిధులు పెద్ద ఎత్తున తెచ్చి అభివృద్ధి జరిగే విధంగా చూస్తామని అన్నారు. చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి సహకారం మరువలేనిదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె అనంతయ్య, ఉపసర్పంచ్ వసంత, వార్డ్ సభ్యులు ఎస్.అశోక్, బిజెపి నాయకులు,ఎం బస్వలింగం, అర్థ రాఘవేందర్ రెడ్డి, యువ నాయకుడు దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికుల మెరుపు సమ్మె








**విజేత, పినపాక :** కాంట్రాక్టు కార్మికుసకు బకాయివేతనాలు చెల్లించాలి సిఐటియు ఆధ్వర్యంలో 6గంటలపాటు బిటిపియస్ గేటుముందుదర్నా బిటిపియస్ లో శ్రమదోపిడి,అమలుకునోచుకోని కార్మికచట్టాలు,కనీసవేతనాలు సిఐటియుజిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి సి.ఇ.బిచ్చన్నతో చర్చలు సోమవారానికి జీతాలు చెల్లిస్తాం,ఇతరసమస్యల పరిష్కారానికి సర్క్యులర్ జారిచేస్తామని సిఇ హామీతో దర్నా విరమించిన సిఐటియు బి టి పి ఎస్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు రెండు నెలలు మొదలు ఆరు నెలల వరకు వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో బీటీపీఎస్ కాంట్రాక్ట్ కార్మికులు ఉదయం 7 గంటల నుండి 12:30 గంటల వరకు బి టి పి ఎస్ ప్రధాన గేటు ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి మాట్లాడుతూ బి టి పి ఎస్ లో కార్మిక చట్టాల ఉల్లంఘన యదేచ్ఛగా సాగుతుందని కనీస వేతనాలు అమలు కావడం లేదని పేర్కొన్నారు. జీవో నెంబర్ 11 గాని జీవో నెంబర్ 60 గాని అమలు చేయాల్సి ఉండగా వాటికి విరుద్ధంగా వేతనాలు చెల్లింపు జరుగుతుందని విమర్శించారు ప్రతి నెల మొదటి వారంలో వేతనాలు చెల్లించాలని నిబంధన ఉల్లంఘిస్తున్నారని ఈ విషయాన్ని బి టి పి ఎస్ యాజమాన్యం ఉదాసీనంగా వ్యవహరిస్తుందని కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతూ కార్మికులకు తీరని నష్టాన్ని యాజమాన్యం చేస్తుందని సిఐటియు నేతలు పేర్కొన్నారు కార్మికుల అకౌంట్లో జీతాల నుంచి కోత పెట్టిన ఈఎస్ఐ జమ కావడం లేదని కాంట్రాక్టర్ వాటాను చెల్లించకుండా ఎగ్గొడుతున్నారని సిఐటియు నేతలు పేర్కొన్నారు హత్య అత్యధిక మంది కార్మికులకు పిఎఫ్ అమలు కావటం లేదని బూట్లు హెల్మెట్లు ఇవ్వడం లేదని ఇచ్చిన కొద్దిమందికి నాసిరకం హెల్మెట్లు బూట్లు ఇచ్చారని కార్మికుల భద్రతకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వటం లేదని జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి తెలిపారు బ్యాంకు ద్వారా వేతనాలు చెల్లింపు జరగాలని నిబంధనను అమలు చేయడం లేదని పేర్కొన్నారు వేతనాల గురించి ఇతర సమస్యల గురించి ప్రశ్నించే కార్మికుల పట్ల వేధింపులు జరుగుతున్నాయని అక్రమ తొలగింపులు జరుగుతున్నాయని వీటిని అరికట్టాలని డిమాండ్ చేశారు సమస్యలు పరిష్కారం చేసే వరకు ధర్నా కొనసాగుతుందని సిఐటియు ప్రకటించింది సోమవారం లోపు వేతనాలు చెల్లిస్తాం సి ఈ బిచ్చన్న హామీ ధర్నా విషయాన్ని తెలుసుకున్న బి టి పి ఎస్ సి ఈ బిచ్చన్న ధర్నా వద్దకు అధికారులు పంపించి చర్చలు ఆహ్వానించారు. సీఈ ఛాంబర్ లో ఏడు డిమాండ్లపై చర్చలు జరిపారు పెండింగ్ వేతనాలన్నీ కాంట్రాక్టర్లతో మాట్లాడి సోమవారం లోపు చెల్లిస్తామని హామీ ఇచ్చారు పీఎఫ్ ఈఎస్ఐ అమలు విషయంలో ఇప్పటివరకు కార్మికుల వద్ద నుంచి ఎంత డబ్బులు కట్ చేశారు యాజమాన్యం ఎంత వాటా చెల్లించింది మొత్తం ఎన్ని డబ్బులు అకౌంట్ కు జమాయిని అనే విషయాలను ప్రతి కాంట్రాక్టర్ తన పరిధిలోని కార్మికులకు లిఖితపూర్వకంగా తెలియజేసే విధంగా కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇస్తామని హామీ ఇచ్చారు కాంట్రాక్ట్ కార్మికులకు ఏ జీవో ప్రాతిపదికన వేతనాలు చెల్లించేది రోజుకి ఎంత వేతనం నెలకు ఎంత వేతనం ప్రతి కాంట్రాక్టర్ తన పరిధిలోని కార్మికులకు సమగ్ర వివరాలు అందించే విధంగా బ్యాంకు ద్వారా జీతాలు చెల్లించే విధంగా ఆదేశాలు ఇస్తామని ఇచ్చారు అక్రమ తొలగింపు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఇదే విషయాలను సిఈ ఆదేశాల మేరకు ,ఎ డి ఎం మురళికృష్ణ యస్ ఈ లు ,టి.శ్రీనివాసరావు,రమేష్ బాబు లు దర్నావద్దకు వచ్చి కార్మికులు వివరించారు.అధికారుల హామీ మేరకు కార్మికులు,సీఐటీయూ నాయకులుచర్చించుకుని దర్నా విరమించారు ఇచ్చిన హామీలు అమలుచేయకపోతే తిరిగి దర్నా చేస్తామని సి ఐ టి యూ ప్రకటించింది ఈ ధర్నాలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీను మణుగూరు మండల కన్వీనర్ కొడిశాల రాములు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సత్రం పల్లి సాంబశివరావు. సాయి కృష్ణ.పినపాక మండల కన్వీనర్ సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యులు సారిక బిటిపిఎస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎగిడి రవి. బిక్షపతి. నాగరాజు. సూర్య రమేష్ స్వరూప కార్మికుల ఆర్థిక సంఖ్యలో పాల్గొన్నారు

## హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ నందు పిఏడి సమస్య వచ్చిన వారికి ఎండోవ్యాస్కర్ టెక్నిక్ ద్వారా వైద్యం







**విజేత ఖమ్మం :** ఖమ్మం యశోద హాస్పిటల్ లో జరిగిన సమావేశంలో ఎంబిబిఎస్ , ఎంఎస్ ( జనరల్ సర్జరీ ) డి ఎన్ బి (వసక్యూలర్ సర్జరీ ) కన్సల్టెంట్ వసక్యూలర్ మరియు ఎండువాసక్యూలర్ సర్జన్ ఫుట్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీ కాంత్ రాజు మాట్లాడుతూ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ నందు పిఏడి సమస్య వచ్చిన వారికి అడ్వాన్స్ టెక్నాలజీ ప్రొసీజర్ తో అత్యాధునిక సదుపాయాలతో అతి తక్కువ ఖర్చుతో ఓల్డ్ క్లాస్ స్థాయిలో ఎండోవ్యాస్కర్ టెక్నిక్ ద్వారా వైద్యం అందిస్తున్నాం అన్నారు . ఈ ప్రొసీజర్ ను నిడిల్ పంచర్ ద్వారా జస్ట్ వైర్లు పాస్ చేస్తారు ఎక్కడ కూడా ఒక్క కోత కూడా కనబడదు ఎటువంటి మత్తుమందు ఇవ్వకుండా పేషంట్ స్పృహలో ఉన్నప్పుడే చేస్తారన్నారు . ఆ తర్వాతకి యధా విధంగా అన్ని పనులు చేసుకోవచ్చు అని తెలిపారు . కాళ్లకు సంబంధించిన ఫిజికల్ యాక్టివిటీ వ్యాయామం చేయడం , దూమపానం , మద్యపానాలకు దూరంగా ఉండటం వల్ల ఆపరేషన్ ద్వారా వచ్చే ఫలితాన్ని ఎక్కువకాలం అనుభవించగలరని పేర్కొన్నారు . యశోద హాస్పిటల్ హైటెక్ సిటీలో స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఉండటం వల్ల ఇప్పటివరకు ప్రతి నెల సుమారు 100 నుంచి 150 మంది పేషెంట్లను రికవరీ చేసి పంపిస్తున్నామన్నారు . ప్రతి ముగ్గురిలో ఒకరికి షుగరు కంపల్సరిగా ఉంటుందని షుగర్ ఉండే వంద మందిలో 30 మందికి పెరిఫెరల్ అరటీరియల్ డిసైజ్ (పిఏడి) సమస్య ఉంటుందన్నారు . ఈ సమస్య వచ్చిన వారిలో మూడు రకాల సింటమ్స్ చూపిస్తుంది . ఫస్ట్ ది నడిచేటప్పుడు పిక్కలు బాగా పట్టుకుని భరించరని నొప్పితో ఏటువంటి పని చేసుకోలేరు , రెండవది పాదాలలో భరించరాన్ని నొప్పుతో నిద్ర పట్టక మనిషి ఆత్మహత్య చేసుకోవాలనే స్థితిలో ఉంటాడు , మూడవది మానని గాయాలు కాళ్లలో అవడం , కాళ్లలో ఒక భాగం నల్లగా మారడం , కుళ్ళిపోవడం , దుర్వాసన రావడం వంటి లక్షణాలు ఉంటాయి . అలా ఉన్నప్పుడు వెంటనే వాస్కులర్ సర్జన్ డాక్టర్ ను కలిసి సలహా సూచనలు తీసుకోవాలన్నారు . వ్యాధి లక్షణాలను పరిగణనలోకి తీసుకుని అవసరాన్ని బట్టి డాప్లర్ టెస్ట్ , సిటీ యాంజియోగ్రామ్ టెస్టు లు చేపించుకోవడం ద్వారా వ్యాధి తీవ్రత బయటపడుతుందన్నారు . ఈ వ్యాధిని సీరియస్గా తీసుకుని వీళ్ళంతవరకు చికిత్స చేయించుకోవాలని సూచించారు . ఒకేసారి రెండు కాళ్ళకు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు . ఇది ఎక్కువగా తంబాకు , సిగరెటు , మద్యపానం తీసుకునే వారికి మరియు ఉబకాయం ఉన్న వారికి ఈ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి అన్నారు . ఇది వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలు పోయే అవకాశం ఉంటుంది లేదా కాళ్లు గాని వేలు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు . దీనిని లెగ్ ఎటాక్ అంటారని పేర్కొన్నారు . హార్ట్ బైపాస్ సర్జరీ లేదా స్టెంట్ ఎలా వేస్తామో అదేవిధంగా కాళ్లలో బ్లాక్ అయినా రక్తనాళాలకు బైపాస్ సర్జరీ లేదా స్టెంట్ వేస్తారన్నారు . దాన్ని గుర్తించి తగిన వైద్యం అందించి కాళ్లలో తగిన రక్త సరఫరా పెంచడం ద్వారా వారి యొక్క ప్రాణాలు , కాళ్లు ,వేళు ౖకాపాడుకోగలుగుతాం ఎక్కువ శాతం షుగర్ పేషెంట్ కు కాళ్లకు ఒకచోట పుండు అయి దాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ సమస్యలు ఏర్పడుతుందన్నారు . ఎవరైనా హాట్ కు ఇంపార్టెంట్ ఇస్తారు గానీ కాళ్లకు ఇవ్వలేకపోతున్నారు అని అన్నారు . ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ హై టెక్ సిటీ మార్కెటింగ్ మేనేజర్ డి . బాలరాజు , టీం లీడర్ కే . మహేష్ తదితరులు పాల్గొన్నారు .

# రమజాన్ మాసం వరాల వసంతం




**అబ్దుల్ మాలిక్ ఖమ్మం.**



**విజేత ఖమ్మం:** పవిత్ర రమజాన్ అత్యంత శుభప్రదమైన మాసం శుభాల సిరులు వర్షంచే వరాల వసంతం. ఈ మాసంలోనే పవిత్ర అంతిము దివ్య ఖుర్ఆన్ అవతరించింది. ఇది సమస్త మానవాళికి మార్గదర్శిని. ఈ మాసంలోనే రోజా వ్రతం విధిగా నిర్ణయించబడింది. వేయి మాసాల కన్నా విలువైన రాత్రి అని చెప్పబడిన 'లైలతుల్ ఖద్ర్' ఉంది. ఈ మాసంలో చేసే ఒక్క సత్కార్యానికి అనేక రెట్లు అధికంగా పుణ్యఫలం లభిస్తుంది. ఒక విధిని ఆచరిస్తే డెబ్బై విధులు ఆచరించిన దానితో సమానమైన పుణ్యం లభిస్తుంది. సమాజంలో మంచి మార్పు కనిపిస్తుంది. 'ఫిత్రా' ఆదేశాలు కూడా ఈ మాసంలోనే అవతరించాయి. ఫిత్రా అన్నది పేదసాదల హక్కు, ఫిత్రాల వల్ల వారికి ఆర్థికంగా కాస్త ఊరట లభిస్తుంది. జకాత్ కూడా ఈ మాసంలోనే చెల్లిస్తారు. ఇది కూడా పేదసాదల ఆర్థిక అవసరాలు తీర్చడంలో గణనీయంగా తోడ్పడుతుంది. 'తరావీహ్' నమాజులు కూడా ఈ మాసంలోనే ఆచరించబడ తాయి. అదనపు పుణ్యాలు మూటగట్టుకోవడానికి ఇదొక సువర్ణా వకాశం. ఈ పవిత్ర మాసంలో ఎవరైతే ధర్మనిష్టతో ఆత్మ పరిశీలనతో పరలోక ప్రతిఫలాపేక్షతో రమజాన్ రోజాలు పాటిస్తారో వారు గతంలో చేసిన పాపాలను అల్లాహ్ మన్నిస్తాడు. సహనం వహించవలసిన నెల రమజాన్, రమజాన్ మాసం సహనం, నిగ్రహం పాటించవలసిన నెల, సహనానికి ప్రతిఫలం స్వర్గం. ఇది సమాజంలోని ఉపేక్షితుల పట్ల, బాధితుల పట్ల సానుభూతిని చూపించాల్సిన నెల. శారీరక సాధనాలు, ఆరాధనలు, ఉపవాసనలు, గ్రంథ పారాయణాలు మనిషి అంతర్యంలో పరివర్తన తెస్తాయి. మనిషి ఆలోచనా తీరు మారుతుంది. ఉన్నత ప్రమాణాలు అలవడతాయి. ఫలితంగా మునిషి ప్రవర్తనలలో నైతికత, మంచితనం, ప్రశాంతత, నిష్ఠా గరిష్ఠత, సదాచారం చోటుచేసుకుంటాయి. మనిషి ఆధ్యాత్మికతకు, సర్వతోముఖాభివృద్ధికి, మనోవికాసానికి రమజాన్ దారి చూపిస్తుంది. ఇది విశ్వప్రభువు సందేశమైన దివ్య ఖుర్ఆన్ ను మానవాళికి ఈ మాసంలోనే అందించింది. ఈ అంతిను దివ్య ఖుర్ఆన్ ఆవతరం సాధారణ విషయం కాదు. అజ్ఞానాంధకారంలో మగ్గుతున్న ఆనాటి అరబ్బులను విజ్ఞాన పథంలోకి మార్చి, వారిని విద్యా పోషకులుగా, క్రమశిక్షణా దురం ధరులుగా సంస్కారవంతులుగా చేసింది. బాధితులు, అణగారిన వారి కోసం, పోరాడే వారిగా మనుమల్ని తీర్చిదిద్దింది. పవిత్ర ఖుర్ఆన్ అవసరార్థుల కోసం, ప్రేరణాత్మక, విప్లవాత్మకమైన జీవన విధానాన్ని, నిరాడంబరమైన నైతిక జీవితాన్ని ప్రపంచానికి అందించింది.

**సౌమ్ అంటే ఉపవాసం**

ఉపవాసాన్ని అరబీ భాషలో 'సౌమ్' అంటారు. దీని అర్థం 'ఆగి పోవడం', 'నియంత్రించుకోవడం'. ఈ నెలలో ఆహారపదార్థాలను కొంచెం దూరంగా ఉండటమే కాదు. తమను తాము చెడు నుంచి కూడా దూరంగా ఉంటారు.

**ఫిత్రా నిరుపేదల హక్కు**

ఫిత్రా దానం పేదల పాలిట పెన్నిది. వారు పండుగ పూట పస్తు లుండకుండా అందరితో పాటు వారు కూడా సంతోషంగా పండుగ పూట గడిపేందుకు దైవం దీన్ని విధిగా చేశాడు. ఫిత్రా దానం వల్ల మూడు ప్రయోజనాలు కలుగుతాయి. ఒకటి విశ్వాసి మాత్రం ఫిత్రా చెల్లించి తన ఆనందాన్ని ప్రకటిస్తూ అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటాడు. రెండు, ఉపవాసస్థితిలో జరిగిన పొరపాట్లు ఫిత్రా చెల్లించడం వల్ల దూరమవుతాయి, మూడు, ఇది నిరుపేదల ఇళ్ళల్లో సంతోషాన్ని, ఆనందాన్ని నింపుతుంది. వారు సంతోషంగా పండుగ జరుపుకునేందుకు ఉపయోగపడుతుంది.

**అసమానతలను తొలగించే సాధనం జకాత్**

జకాత్ అన్న పదం 'జకీ' నుంచి వచ్చింది. జక అంటే అర్థం పెరుగుట, ఎదుగుట, వృద్ధి చెందుట, అభివృద్ధి, వ్యాపించుటం మొదలైనవి. జకాత్ అంటే ప్రతి ధనవంతుడు తన ధనం నుండి కొంత ధనాన్ని అవసరమైన వారికి ఇవ్వడం. నిర్ణీత సమయంలో, నిర్ణీత ధనంనుండి నిర్ణీత ప్రజల కొరకు ఇచ్చే ధనమే జకాత్

**తరావీహ్ నమాజ్**

రమజాన్ నెలలోని తరావీహ్ నమాజు పుణ్యం రీత్యా ఎంతో ఘనమయిన నమాజు. దాన్ని నెరవేర్చమని హదీసుల్లో తాకీదు చేయబడింది. అయినప్పటికీ అది నఫిల్ నమాజు మాత్రమే. ఈ నఫిల్ నమాజును రమజాన్ నమాజుగా పేర్కొనటం జరిగింది. కాని తర్వాతి కాలంలో ఇది 'తరావీహ్ నమాజ్'గా నామాంతరం జరిగింది. తరావీహ్ అనేది తర్వీహ్ అనే పదానికి బహు వచనం. తరావీహ్ అంటే విశ్రాంతి, విరామం అని అర్థం. మహాప్రవక్త(స) అనుచరులు ఆయన సంప్రదాయానుసారం చాలాసేపు నిలబడి నమాజు చేసేవారు. ఆ విధంగా నాలుగు రకాతుల తరువాత కాసేపు విశ్రాంతి తీసుకునేవారు. ఎవరయితే ధర్మనిష్టతో ఆత్మ పరిశీలనతో పరలోక ప్రతిఫలా పేక్షతో తరావీహ్ నమాజ్ చేస్తాడో అతడు పూర్వం చేసిన అపరా ధాలను అల్లాహ్ క్షమిస్తాడు. (ముత్తపకున్ అలైహి) దైవప్రవక్త(స)రమజాన్ మాసం చివరి పదిరోజులు ఏతెకాఫ్ చేసే వారని అబ్దుల్లా బిన్ ఉమర్(ర) తెలిపారు. (బుఖారీ, ముస్లిమ్) హజ్రత్ ఆయిషా (రజి) ఇలా ఉల్లేఖించారు: దైవ సందేశహరులు (స) రమజాన్ చివరి పది రోజులు రాగానే రాత్రిళ్ళు ఇతోధికంగా జాగరణ చేసి దైవారాధనలో గడిపేవారు. తన సతీమణుల్ని కూడా మేల్కొలిపేవారు. అధికోత్సహంతో దైవారాధనలో నిమగ్నులయ్యే వారు. ఫిబ్రవరి 19 ( గురువారం ) నుండి రంజాన్ మాసం ఆరంభం

# నేడే రంజాన్ (పవిత్ర )మాసం ఆరంభం

**మీ డీజె ఎఫ్ యూనియన్ గ్రేటర్ వరంగల్ వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్ట్ ఆదిల్**



**విజేత హన్మకొండ బ్యూరో ఛీఫ్ :** రంజాన్ ఇస్లామిక్ క్యాలెండర్ 9 వ అత్యంత పవిత్రమైన నెల, ప్రవక్త మహమ్మద్ (స)కు దివ్య ఖురాన్ అవతరించిన మసంగా దీనిని భవిస్తారు, ఈ నెలలో ముస్లింలు నెల రోజుల పాటు ఉపవాసాలు (రోజా )పాటిస్తూ ఆత్మ నియంత్రణ దాన ధర్మలు, ప్రత్యేక ప్రార్ధనలతో అల్లాహ్ ను ఆరాధిస్తారు.

**రంజాన్ వెనుక ఉన్న విశిష్టత–:**

ఖురాన్ అవతరణ : సుమారు 1400 సంత్సరాల క్రితం రంజాన్ మాసంలో అల్లాహ్ తన సందేశాన్ని దేవాదుతా జిబ్రహీల్ ద్వారా ప్రవక్త మహమ్మద్ (స )కు ఖురాన్ రూపంలో అందించాడు, ఈ రాత్రిని లైలాత్ అల్ –ఖాదర్ ( శక్తి రాత్రి )అని పిలుస్తారు, ఇది చాలా పవత్రమైనది

**ఉపవాసం ఆరంభం :–**

ఈ నెలలో ఉదయం (సాహిరి )నుండి సాయంత్రం (ఇఫ్తర్ )వరకు అన్న పానియాలు లేకుండా ఉపవాసం ఉండటం ఆకలి దాహం విలువలను అర్ధం చేసుకోవటం, పేదల పట్ల కరుణ చూడటం దీని ముఖ్య ఉద్దేశ్యం.

**అత్యద్మిక శుద్ధి :–**

రంజాన్ నెలలో స్వర్గ దారులు తెరిచుంటాయని నరక ద్వారాలు మూసిఉంటాయని ముస్లింల నమ్మకం రోజు ద్వారా భక్తి క్రమశిక్షణ పెరుగుతాయి అని అంటారు.

**దానధర్మలు :–**

రంజాన్లో జకత్ (దానం )పిత్ర (పేదలకు సహాయం )చేయటం ద్వారా సమాజంలో సమానత్వంను పాటిస్తారు.

**పండగ ముగింపు :–**

నెల రోజులు భక్తి శ్రద్దాల తర్వాత చంద్ర దర్శనం (ఈద్ ఊల్ పీతర్ )తో రంజాన్ ముగుస్తుంది, రంజాన్ పండుగ కేవలం ఉపవాసం కాదు అది ఆత్మ సాక్షాత్కారంఅని, దేవుడుచింతనతో కూడిన పవిత్ర సమయం అంటారు పెద్దలు.

## యాదగిరిని కోర్టులో హాజరు పరిచిన పోలీసులు

**ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ ఎంపికపై స్టే ఎత్తివేసిన హైకోర్టు.**






**విజేత, ఇబ్రహీంపట్నం :–** ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక వివాదంపై హైకోర్టులో విచారణ ముగిసింది. కౌన్సిలర్ ఆకుల యాదగిరిని పోలీసులు న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టారు. గత మూడు రోజులుగా జరుగుతున్న చైర్మన్ ఎన్నికపై జరుగుతున్న పరిస్థితుల దృశ్య, యాదగిరి మీద ఎటువంటి ఒత్తిడి లేకుండా చూడాలని, ఆయన స్వచ్ఛందంగా మద్దతు ఇచ్చేలా చూడాలని కలెక్టర్, పోలీసులకు సూచించింది. ఇక మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక బాధ్యత ఎన్నికల రిటర్నింగ్ అధికారి అని హైకోర్టు స్పష్టం చేసింది. ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి నిర్ణయం ఏ విధంగా తీసుకోవడం జరుగుతుందని ఇబ్రహీంపట్నం ప్రజలు ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నారు.

## కోల్చారం వద్ద ఘోర రోడ్డుప్రమాదం

**బీసీవై పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వనపర్తి రోహిత్ గుప్తా మృతి**



**విజేత మెదక్ :** మెదక్ పట్టణానికి చెందిన బీసివై పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వనపర్తి రోహిత్ గుప్తా రోడ్డు ప్రమాదంలో కొల్చారం వద్ద దుర్మరణం చెందిన ఘటన జిల్లాలో విషాదాన్ని నింపింది. సమాచారం ప్రకారం, రోహిత్ గుప్తా భక్తి దర్శనార్థం కనకదుర్గమ్మ దేవాలయంకు వెళ్లి తిరిగి వస్తుండగా, కోల్చారం సమీపంలో ఆయన ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఘటన విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు తెలియాల్సి ఉంది. రోహిత్ గుప్తా మృతితో మెదక్ పట్టణంలో విషాద ఛాయలు కమ్ముకున్నాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడిగా ఆయనకు మంచి గుర్తింపు ఉండేదని పలువురు పేర్కొన్నారు. అకాల మరణంతో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

## ఓల్డ్ బోయినిపల్లిలో ఎంఎం పటేల్ పౌల్ట్రీ ట్రేడర్స్ ప్రారంభం

**ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్**





**విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఓల్డ్ బోయినిపల్లి డివిజన్లో వినియోగదారులకు నాణ్యమైన మాంసాహారం అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఎంఎం పటేల్ పౌల్ట్రీ ట్రేడర్స్ నూతన షోరూమ్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఓల్డ్ బోయినిపల్లి మల్లికార్జున్ కాలనీలో ప్రారంభించిన ఈ వ్యాపార సంస్థను తాజా మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు ఇమ్రాన్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆహార ప్రియుల విశ్వాసాన్ని సంపాదించి వ్యాపారంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆశీర్వదించారు. నాణ్యత, శుభ్రత, వినియోగదారుల నమ్మకం వ్యాపార విజయానికి మూల సూత్రాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ వహీద్ అలీ, ముజాహిద్ భాయ్, సాజిత్, వాజీద్, మహమ్మద్ మజీద్ అలీ, సయ్యద్ సలీం, ఇమ్రాన్, కర్రీ జంగయ్య, పోచయ్య, నరేందర్ గౌడ్, మక్కల నర్సింగ్ రావు, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల జాతర ఆదాయం రూ.87.56 లక్షలు

**గతేడాదితో పోలిస్తే పెరిగిన ఆదాయం రూ.26.06 లక్షలు**





**విజేత,పాపన్నపేట :** ఏడుపాయల వనదుర్గాభవానీ మాత జాతర ఆదాయం రూ.87 లక్షల56 వేల268 వచ్చినట్లు ఏడుపాయల దేవస్థానం ఈఓ వీరేశం వెల్లడించారు. బుధవారం ఏడుపాయల్లోని గోకుల్ షెడ్ లో హుండీ లెక్కింపు జరిగింది. 29 రోజుల హుండీ ఆదాయం రూ. 39 లక్షల 87 వేల178, ఒడిబియ్యం ద్వారా రూ.69200, కేశఖండనం ద్వారా రూ.56 వేల 600, ప్రత్యేక దర్శనం ద్వారా రూ.13లక్షల 69 వేల 29, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 22లక్షల 48 వేల 640, పులిహోర ప్రసాదం ద్వారా రూ.10 లక్షల 25 వేల 630, మొత్తం కలిపి రూ.87 లక్షల 56 వేల 268 రూపాయలు వచ్చిందని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సారి అదనంగా ఆదాయం రూ.26 లక్షల 6 వేల 31 రూపాయలు వచ్చిందని ఈఓ వీరేశం తెలిపారు. ఏడుపాయల జాతర ప్రత్యేక అధికారి, సహాయ కమీషనర్ చంద్రశేఖర్ పర్యవేక్షణలో జరిగిన ఈ హుండీ లెక్కింపులో ఈఓ వీరేశం తోపాటు దేవస్థానం సిబ్బంది, శ్రీ వెంకట అన్నమాచార్య సేవా సమితి బృందం తదితర భక్తులు పాల్గొన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## ఆహార నాణ్యతా ప్రమాణాలు పాటించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి!.. నిర్మల్ జిల్లా పౌరసరఫరాల అధికారి





**విజేత మామడ:** మండలం లోని న్యూ సాంగ్వి కేజీబీవీ,మండల కేంద్రం లోని బీసీ బాలుర సంక్షేమ వసతి గృహం,గిరిజన ఆశ్రమ పాఠశాల వసతి గృహాలను డిఎస్ఒ రాజేందర్, ఎన్ఫోర్స్మెంట్ డిటి కార్తీక్ రెడ్డి తో కలిసి బుధవారం రోజున తనిఖీ నిర్వహించారు. పరిసరాలు,వంటగది,మరియు సరుకులు నిల్వచేసే స్టోర్ రూమ్,డార్మెటరీ,డైనింగ్ హాల్ లను పాఠశాల స్టాక్ రిజిస్టర్ పరిశీలించి మెనూ ప్రకారం సమయానుకూలంగా ఆహారపదార్థాలు అందిస్తున్నది లేనిది వాకబు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజాపంపిణి ద్వారా విద్యార్థులకు అందించే పోషకాల విలువలతో కూడిన బియ్యం లోని పోర్టిఫైడ్ రైస్ అవశ్యకతను వివరించి, సరుకు నిల్వ విషయం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. అదేవిధంగా మండలం లోని రైస్ మిల్లు ను తనిఖీ చేసి రికార్డులు, నిల్వవుంచిన వరిధాన్యం, బియ్యం వివరాలను పరిశీలించారు.

## విద్యుత్ ఘాతంతో మంటలు చెలరేగి పలు మేకలు మృతి





**విజేత,రాయికోడ్:** షెడ్డులో అనుమానాస్పద స్థితిలో మంటలు చెలరేగి పలు మేకలు మృతిచెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నగ్వార్ గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే నగ్వార్ గ్రామానికి చెందిన వడ్ల వీరన్న కు చెందిన 25 మేకలను రోజు మాదిరి తన షెడ్డులో కట్టేసి ఇంట్లో పడుకున్నాడు రాత్రి సమయంలో అకస్మాత్తుగా విద్యుత్ ఘాతంతో మంటలు చెలరేగి 6 మేకలు మృతి చెందగా పలు మేకలకు తీవ్ర గాయాలయ్యాయని,మంటలను గమనించి ఆర్పేందుకు ప్రయత్నించిన ఫలితం లేకుండా పోయిందని తనకు ప్రభుత్వం తరపున తగిన సహాయం అందించాలని యజమాని కోరారు.ఈ సందర్భంగా సమాచారం అందుకున్న ఆర్ఐ శ్రీకాంత్,అధికారులు,గ్రామ సర్పంచ్ గురుదాస్, ఉప సర్పంచ్ జయశ్రీ,పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.

## రేగా సైన్యం వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం





**విజేత,, పినపాక :** పినపాక మండలం పొట్లపల్లి గ్రామంలో రేగా సైన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వడం ఎంతో అవసరమని, యువత క్రీడల ద్వారా శారీరకంగా దృఢంగా, మానసికంగా బలంగా ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్తిబాబు, దాట్ల వాసుబాబు,రవి శేఖర్ వర్మ, గుమ్మడి గాంధీ,నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోల్చారం వద్ద ఘోర రోడ్డుప్రమాదం

### బీసీవై పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వనపర్తి రోహిత్ గుప్తా మృతి



**విజేత మెదక్ :** మెదక్ పట్టణానికి చెందిన బీసీవై పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వనపర్తి రోహిత్ గుప్తా రోడ్డు ప్రమాదంలో కొల్చారం వద్ద దుర్మరణం చెందిన ఘటన జిల్లాలో విషాదాన్ని నింపింది. సమాచారం ప్రకారం, రోహిత్ గుప్తా భక్తి దర్శనార్థం కనకదుర్గమ్మ దేవాలయంకు వెళ్లి తిరిగి వస్తుండగా, కోల్చారం సమీపంలో ఆయన ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఘటన విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు తెలియాల్సి ఉంది. రోహిత్ గుప్తా మృతితో మెదక్ పట్టణంలో విషాద ఛాయలు కమ్ముకున్నాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడిగా ఆయనకు మంచి గుర్తింపు ఉండేదని పలువురు పేర్కొన్నారు. అకాల మరణంతో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

## వనపర్తి జిల్లా మున్సిపల్ చైర్మన్ పదవి ఆశిస్తూ భంగ పాటు గురైన చీర్ల చందర్

### బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ప్రతినిధులు నైతిక మద్దతు



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి ;** జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి రాము యాదవ్ చందర్ స్వగృహానికి వెళ్లి, వారికి జరిగిన అన్యాయాన్ని, అవమానాన్ని కులం కుశంగా వారితో మాట్లాడారు. "మీకు జరిగిన తీవ్రమైన అన్యాయం 100 మంది బీసీ ప్రతినిధులను రాజకీయంగా హత్య చేసిన దాంతో సమానమని" పేర్కొన్నారు.బీసీ సమాజం భవిష్యత్తులో డాక్టర్ విశారదన్ మహరాజు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మద్దతు అలాగే ఇతర సబ్బండ కుల సంఘాల స్వధర్మంతో కూడిన రాజకీయ పోరాటం చేస్తూ ముందుకు సాగి ఈ అగ్రకుల నాయకుల రాజకీయ ధన అలాగే వికృత క్రీడలను బద్దలు కొడదామని తెలియజేశారు. చీర్ల చందర్ కి జరిగిన అన్యాయంపై బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ప్రతినిధులు ఎందుకు నైతిక మద్దతు తెలిపారు.బీసీ సమాజం భవిష్యత్తులో ఏ విధంగా పోరాటం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ కమిటీ సభ్యుడు వీరపాగ రామకృష్ణ, చిన్న పాగా అశోక్, కురుమన్న, మధు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో గేదె మృతి



**విజేత, పినపాక :** పినపాక మండలంలోని ఏడూళ్ల బయ్యారం పంచాయతీ కొత్తరెడ్డిపాలెం గ్రామంలో కరెంట్ షాక్ తో గెదె మృతి చెందింది. కొత్తరెడ్డిపాలెం గ్రామానికి చెందిన తుమ్మ సంజీవ రెడ్డి అనే రైతుకు చెందిన గేదే మేతకు వెళ్లి తిరిగి ఇంటికి వెళ్లె సమయంలో ప్రధాన రహదారి పక్కన గల కరెంట్ ట్రాన్ఫారం ఎర్తు తగలడం వలన అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ సుమారు లక్ష ఇరవై వేల రూపాయలు ఉంటుందని రైతు తెలిపారు. గతంలో ఇదే ప్రాంతంలో ఆరు గేదెలు చనిపోయినట్లు రైతులు తెలిపారు. ఇకనైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి కరెంట్ స్థంబాల వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఔషధ మొక్కలు నాటే మహాయజ్ఞంలో యోగ శక్తి సాధకులు





**విజేత ఖమ్మం :** నేలకొండపల్లి సిద్ధార్థ యోగ విద్యాలయం ఆయుర్వేద మూలిక వనం లో ప్రకృతి వైద్యులు డాక్టర్ రామచంద్ర రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఔషధ మొక్కలు నాటే మహా యజ్ఞ కార్యక్రమం పిలుపు మేరకు ఖమ్మం నాయుడుపేట డివిఎస్ స్పోర్ట్స్ ఏరిన యోగ శక్తి సెంటర్ యోగసాధకుల బృందం బుధవారం కొన్ని ఔషధ మొక్కలు స్వయంగా తీసుకు వెళ్లి ఔషధ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు, ఆదిమ కాలము నుండి ఆధునిక కాలం వరకు ప్రకృతిలో సహజ సిద్ధంగా లభిస్తున్న వనమూలికల వైద్యం ఆయుర్వేదం సకల జీవరాశి తో పాటు మానవజాతి ఆరోగ్యాన్ని కాపాడుతున్నదని, అడవులతో పాటు వనమూలికలు కూడా అంతరించిపోతున్న పరిస్థితులు దాపరిస్తున్నందున ఎక్కడి కక్కడ వనమూలికల వనాలను పెంచవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని బావి తరాల ఆరోగ్యాలను కాపాడుకొనుటకు మన వంతు కర్తవ్యంగా భావించి ఔషధ వనాలను పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా యోగ టీచర్ కె సీతారాములు తెలిపారు, ఈ కార్యక్రమంలో యోగా శక్తి సెంటర్ యోగ సాధకులు నారాయణ భాస్కర్ పంజాల ఐలయ్య దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్‌లో ఎన్నికలు నిర్వహించాలి: బీజేపీ డిమాండ్

### రెండోసారి నామినేటెడ్ సభ్యురాలిగా భానుక నర్మద ప్రమాణస్వీకారం






**విజేత, హైదరాబాద్ బ్యూరో:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలిగా భానుక నర్మదా మల్లికార్జున్ రెండోసారి ప్రమాణస్వీకారం చేశారు. బుధవారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రాంతంలో తక్షణమే ఎన్నికలు నిర్వహించి, ప్రజల చేత ఎన్నుకోబడిన పాలక మండలిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కంటోన్మెంట్ బోర్డుల ఎన్నికలు పెండింగ్‌లో ఉన్నాయని, కేవలం నామినేటెడ్ సభ్యులతో కాకుండా ప్రజాప్రతినిధుల ద్వారానే వార్డుల సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమని పేర్కొన్నారు. కంటోన్మెంట్ అంటే కేవలం మిలటరీ ప్రాంతం మాత్రమే కాదని, ఇక్కడ నివసించే సామాన్య ప్రజలకు ఇతర పట్టణ ప్రాంతాల ప్రజలతో సమాన హక్కులు, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రోడ్ల మూసివేత, పాత ఇళ్ల మరమ్మతులు, మౌలిక సదుపాయాల కొరత వంటి సమస్యలు ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధుల సలహాలు లేకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని భానుక నర్మదా అన్నారు. అన్ని డివిజన్ల ప్రజల సమస్యలపై సమగ్ర చర్చ జరగాలని కోరారు. కంటోన్మెంట్ ప్రాంత ప్రజల హక్కుల కోసం బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బానుక మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు..

## గేటువాల్ కు(గుంతకు)శాశ్వత పరిష్కారమేది?



**విజేత,రాయికల్ :** గేట్వాల్ శాశ్వత మరమ్మత్తు,గుంత పైకప్పు ఇంక ఎన్నినాల్లో అని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. రాయికల్ పట్టణ కేంద్రంలోని బైపాస్ రోడ్డు ప్రభుత్వ బాలుర పాఠశాలకు వెళ్లే (చౌరస్తా)దారిమూలమలుపు సమీపంలో రోడ్డుని ఆనుకొని పురపాలక సంఘ మంచినీటి సరఫరా చేసే గేట్వాల్ రిపేర్ మరియు గుంతపైకప్పు చాలా రోజులనుండి లేదని, గెట్వాల్ నెలల వ్యత్యాసంతోతరచుగా చెడిపోతుంది. అలా ఎందుకు చెడిపోతుందని,నాణ్యత లేక నాసిరకం గేట్ వాల్ అమర్చడం వల్ల ఇలా జరుగుతుందోనని ప్రజలు అనుమానాన్ని వ్యక్తం చేశారు. గేట్ వాల్ ను మరమ్మత్తుచేయడం కొరకు ప్రతిసారి గుంతను తవ్వడం చాలా రోజులు అలాగే వదిలిపెడుతున్నారు. దానివల్ల పాఠశాలకు వెళ్లే విద్యార్థులు సైకిల్ నడుపుకుంటూ గుంతలో పడిపోవడం,ద్విచక్రవాహనాలు కార్లు,వివిధవాహనాలు దారి పొడుగునానడిచేవారు,అసలే చౌరస్తా కావటంచే వాహనాలను మూలమలుపులు తిప్పేటప్పుడు ప్రమాదవశాత్తు గుంతలో పడిపోతామోనని భయంతో జంకుతున్నారు.గుంత వద్ద ఎలాంటి ప్రమాదసూచికలు మున్సిపల్ సిబ్బంది పెట్టలేదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు అన్నారు. ప్రమాద సూచిక లేకపోవటంతో రాత్రిపూటగుంత సరిగ్గా కనిపించకపోవడంవల్ల ఆకస్మికప్రమాదాలు జరుగుతాయోనని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఆ గుంతకి గేట్వాల్ కుశాశ్వత పరిష్కారం ఎప్పుడో? ఈ సమస్యపై మున్సిపల్ అధికారులకు చాలాసార్లు విన్నవించిన శాశ్వత పరిష్కారం లభించడం లేదని ఇకనైనా అధికారుల స్పందించి శాశ్వత మరమ్మత్తులు చేయించి,గుంత సమస్యను పరిష్కరిస్తారని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## అప్పయ్య పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ అంగన్వాడీల తనిఖీ



**విజేత, గణపురం :** గణపురం మండలం అప్పయ్య పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎలుక పెల్లి రమేష్ ఆధ్వర్యంలో గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో పిల్లలకు అందవలసిన మెనూ ప్రకారం సక్రమంగా పెడుతున్నారని తనిఖీ చేయడం జరిగింది.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదవారికి ఐదు లక్షల తో ఇందిరమ్మ ఇల్లు పనులు ఎంతవరకు అవుతున్నాయో గ్రామంలో తిరిగి తెలుసుకోవడం జరిగింది. గ్రామంలో నర్సరీ లో చెట్ల పెంపకానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అలాగే అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగింది.మహిళలకు గర్భిణీ స్త్రీలకు, అందవలసిన ప్రభుత్వం అందజేసి పౌష్టిక ఆహారాన్ని సక్రమంగా అందిస్తున్నారా 18 సంవత్సరాల నిండిన ఆడబిడ్డలకు అందిస్తున్న పౌష్టికాహారం రిజిస్టర్ ను తనిఖీ చేశారు. గ్రామంలోని సమస్యలను తెలుసుకుంటూ అభివృద్ధి పనులు చేస్తున్న సర్పంచిని పలువురు నాయకులు గ్రామ ప్రజలు అభినందిస్తూ హర్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రగిరి రాకేష్ కారోబార్ రాజు పాల్గొన్నారు.

## ఇన్ఫోసిస్, ఐటిసి అకాడమీ శిక్షణ




**విజేత ఖమ్మం :** ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, లో బుధవారం ఇన్ఫోసిస్ ఐటిసి అకాడమీ వారి ఆధ్వర్యంలో 15 రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. డిగ్రీ అనంతరం విద్యార్థినిలు ఉద్యోగాలలో స్థిరపడటానికి కావలసిన నైపుణ్య శిక్షణను కలిగి ఉంటే సులభంగా ఉద్యోగాలు పొందవచ్చని దీనికి కావలసిన శిక్షణ రెండు వారాల్లో పూర్తిచేసి వారికి సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుంది., అర్థశాస్త్ర విభాగం నిర్వహణలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బానోత్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏజే రామారావు, అర్థశాస్త్ర విభాగ అధిపతి శ్యామల దేవి,ప్రొఫెసర్ చేకూరి రమేష్, షేక్ గౌస్ పాషా సీనియర్ రిలేషన్షిప్ మేనేజర్ ఐ సి టి అకాడమీ మరియు పూర్ణిమ సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధికి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి ;** వనపర్తి నూతన మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్‌ను సిపిఐ అనుబంధ భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా నేతలు అభినందించారు. మహిళాభివృద్ధికి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. మున్సిపాలిటీలో మహిళల కోసం ప్రత్యేకంగా పథకాలు రూపొందించి అభివృద్ధికి కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో కేతేపల్లి మాజీ సర్పంచ్ భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా గౌరవ అధ్యక్షురాలు కళావతమ్మ, జిల్లా అధ్యక్షురాలు, కేతేపల్లి ఉపసర్పంచ్ కృష్ణవేణి, పట్టణ కన్వీనర్ జయమ్మ, శిరీష, రూప, జ్యోతి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## మూడు లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు అక్షర విజేత :** నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించి వారికి ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలవడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ కాలనీకి చెందిన ప్రసాద్ రావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. శస్త్ర చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన మూడు లక్షల రూపాయల విలువైన ఎల్ఓసి అనుమతి పత్రాలను బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా ప్రసాద్ రావు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఎన్ని సార్లు చెప్పాలి కృష్ణ మీకు

## బాల్కొండ లో జోరుగ అభివృద్ధి పనులు





**విజేత,బాల్కొండ :** బాల్కొండ లో జోరుగ పలు అభివృద్ధి పనులు ఉపందుకుందు కోవడం పట్ల ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తు న్నారు.ఇందులో భాగంగా బుధ వారం రోజున బాల్కొండ లోని వీక్లీ మార్కెట్ లో టాయలెట్స్ నిర్మానానికి స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గాండ్ల రాజేష్ భూమి పూజను నిర్వ హించారు.ఉపసర్పంచ్ గాండ్ల రాజేందర్,సర్పంచ్ గాండ్ల రాజేష్ గ్రామ పంచాయత్ కార్యదర్శి జి. రజనీకాంత్ రెడ్డి,ఉపాధి హామీ అధికారిని ఇందిరాదేవి కాంగ్రెస్ నాయకులు కుందారపు శ్రీని వాస్,సంజీవ్ గౌడ్, యునోస్,వార్డ్ మెంబర్స్ నవీన్ కుమార్, వివేక్, కొత్తింటి రాకేష్, రవి కుమార్,పిట్ల తేజ, కిషన్,గంగాధర్, ఏపీవో ఇందిరా మేడం టి ఏ రవీందర్,శేషు, బొట్ల మధుసూదన్,నర్సింగ్ రావు, పిట్ల దయాకర్,మెడికల్ నవీన్ జి. పి పాలక వర్గంలో విద్యా వంతులే బాల్కొండ మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కనివిని ఎరుగని రీతిలో విద్యావంతులు సర్పంచ్ నుండి వార్డు మెంబర్ దాకా ఎన్నిక కావడం విశేషం.ఇది ఇలా ఉండగా బాల్కొండ మేజర్ గ్రామ పంచాతి సర్పంచ్ గాండ్ల రాజేష్ పాలక వర్గం నిర్ణయం మేరకు 1వ వార్డ్ మొదలుకొని 16 వార్డుల్లో ఒక్కొక్క రోజు ఆయా వార్డుల్లో పరిసరాలు పరిశుద్ధ,పరిశుభ్రత లో భాగంగా పెరుక పోయిన చెత్తను తొలగించారు,పైగా గత వారం నుండి గ్రామ పంచాయతి సర్పంచ్ గాండ్ల రాజేష్ ఆదేశాల తో జి. పి.కార్యదర్శి జి.రజనీ కాంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో బాల్కొండ పుర వీధుల్లో దోమల నివారణ నిమిత్తం దోమ మందుల్ని పిచికారు చేయించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.బాల్కొండ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో "దేశ స్వాత్రంత్రం నుండి మొట్ట మొదటి సారి కనివిని ఎరుగని రీతిలో " ఓటుకు నోటు ఇచ్చిన వాళ్ళని " కాదని విద్యావంతుల్ని ఏన్నుకోవడం" విశేషం మని ఎన్నికల్లో విశేషమైన పాత్ర పోసించిన గ్రామ అభివృద్ధి కమిటీ మరియు గ్రామ ఆమ్ సంగం సభ్యులకు బాల్కొండ కు చెందిన సీనియర్ సిటిజెన్ మరియు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నేషనల్ యూత్ ప్రాజెక్ట్ యునై టెడ్ నేషన్స్ ఆఫ్ యూత్ ఆర్గ నైజేషన్ దక్షిణ ఆసియా మైత్రి సదస్సు సెక్రెటరీ జనరల్ బిఆర్ నర్సింగ్ రావు హర్షం వ్యక్తం చేశారు.బాల్కొండ సమ స్యలపై అవగాహన ఉన్న బాల్కొండ విద్యావేత్త గాండ్ల రాజేష్ ను సర్పంచ్ గా ఎన్నుకో వడం పట్ల గ్రామ ప్రజల్లో చాలా మార్పు వచ్చిందని నర్సింగ్ రావు బాల్కొండ ప్రజల్ని మరియు జి. పి పాలక వర్గాన్ని అభినందిం చారు.

## దుండిగల్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

### అవినీతి ఆరోపణలపై ఆకస్మిక తనిఖీలు పలువురు అధికారుల గైర్హాజరు




**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో తెలంగాణ ఏసీబీ అధికారులు మంగళవారం ఉదయం ఆకస్మిక సోదాలు నిర్వహించారు. అవినీతి ఆరోపణల నేపథ్యంలో నిర్వహించిన ఈ తనిఖీలు కార్యాలయ వర్గాల్లో కలకలం రేపాయి.ఏసీబీ అధికారులు డిప్యూటీ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్ క్యాబిన్‌ను తమ ఆధీనంలోకి తీసుకుని, వివిధ శాఖల అధికారులతో పాటు సిబ్బంది సెల్ ఫోన్లు, కంప్యూటర్లు స్వాధీనం చేసుకున్నారు. రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, అడ్మినిస్ట్రేషన్ విభాగాలకు చెందిన రికార్డులను సవివరంగా పరిశీలించారు.ఇటీవల చింతల్ సర్కిల్ లో కూడా తనిఖీలు నిర్వహించిన ఏసీబీ అధికారులు ఓ బిల్ కలెక్టర్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అదే క్రమంలో దుండిగల్ సర్కిల్ కార్యాలయంలోనూ వరుస దాడులు నిర్వహిస్తున్నారు.సోదాలు జరుగుతున్నాయన్న సమాచారంతో పలువురు ఉన్నతాధికారులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది గైర్హాజరైనట్లు సమాచారం. కొందరి సెల్ ఫోన్లు స్విచ్ ఆఫ్‌లో ఉన్నాయని తెలిసింది.ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ గంగసాని శ్రీధర్ మాట్లాడుతూ, ఫిర్యాదుల ఆధారంగా సర్ప్రైజ్ చెకింగ్ చేపట్టినట్లు తెలిపారు. అనధికారికంగా పనిచేస్తున్న ఉద్యోగులను గుర్తించినట్లు వెల్లడించారు. ముఖ్యంగా శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న సిబ్బంది సంఖ్య రికార్డులతో సరిపోకపోవడం గమనించినట్లు చెప్పారు.టౌన్ ప్లానింగ్, శానిటేషన్, రెవెన్యూ విభాగాల్లో అక్రమాలు జరిగి ఉండొచ్చన్న అనుమానంతో ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. విస్తృత స్థాయిలో దర్యాప్తు కొనసాగించి, అవినీతికి పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఏసీబీ సోదాలతో దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# సంత్ సేవాలాల్ జీవిత చరిత్ర పాఠ్యాంశంగా చేర్చాలి

### రిటైర్డ్ హైకోర్టు జడ్జి చంద్రకుమార్

**విజేత ఖమ్మం :** లంబాడీలా ఆరాధ్యుడు , సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను భవిష్యత్ తరాలకు అందజేసేందుకు గాను ఒక పాఠ్యాంశం గా చేర్చాలని రిటైర్డ్ హైకోర్టు జడ్జి చంద్రకుమార్ అన్నారు. వీరనారీ మణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యాలయంలో బుధవారం లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బానోత్ బద్రు నాయక్ అధ్యక్షతన సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు, అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చంద్రకుమార్ మాట్లాడుతూ లంబాడీల ఐక్యతకు వారి సంస్కృతి , సాంప్రదాయ రక్షణకు సేవాలాల్ జీవితాంతం పాటుపడ్డారని కొనియాడారు. బంజారాస్ పేరుతో దేశంలో దేశ దిమ్మరులుగా వలసలు పోతూ , జీవించే లంబాడీలకు ఒక దిశ నిర్దేశాన్ని కల్పించిన మహనీయుడు, సామాజిక విప్లవకారుడు సేవాలాల్ అని పేర్కొన్నారు. తండాల లో నేడు స్థిర నివాసం ఏర్పరచూ జీవిస్తున్న లంబాడీలు ప్రస్తుతంసామాజికంగా , రాజకీయంగా ఎదుగుతున్నారంటే సేవాలాల్ , లంబాడి జాతికి చేసిన సేవలే కారణమన్నారు.



లంబాడీల అభివృద్ధికి అభ్యున్నతికి ఆయన అనేక నైతిక అంశాలలో చూపిన మార్గం సదా అనుసర అనుసరణీయమన్నారు. అటువంటి మహనీయుడి జయంతి , వర్ధంతిలా కార్యక్రమాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని సూచించారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ తమ సంఘం లంబాడీల హక్కుల సాధన తో పాటు వారి సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ , సంత్ సేవాలాల్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నాం అంటూ సేవాలాల్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి , జిల్లా కార్యదర్శి స్పందన , న్యాయ సలహాదారులు షేక్. నజీమా , సహాయ కార్యదర్శి షరీఫా బేగం , ఆఫీస్ ఇంచార్జి బానోతు కృష్ణవేణి , జిల్లా ఉపాధ్యక్షురాలు బి. జ్యోతి , సలహాదారులు కే .లక్ష్మి , శృతి ,న్యాయవాది వి. లక్ష్మీనారాయణ , బహుజన జేఏసీ , సావిత్రిబాయి పూలే కమిటీల నాయకులు దాసరి శ్రీనివాస్ , నకరికంటి సంజీవరావు , బి. వెంకటేశ్వర్లు , సురభి నాయక్ , వీరన్న నాయక్, ,శ్రీనివాస చారి , ప్రకాష్ ,రవీందర్ ,నాగేశ్వరావు, రమేష్ ,జాన్ భీ ,త్రివేణి , వెంకటనారాయణ , సరోజని , ఝూన్సీ తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# నూతన వార్డ్ కౌన్సిలర్ కు సన్మానం



**విజేత మామడ :** ఇటీవల జరిగిన నిర్మల్ పురపాలక ఎన్నికల్లో గాజులపేట నుండి వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన ముజైత్ ఫర్వీన్,జాకీర్ దంపతులను కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఆజామ్, అబ్దుల్ రఫీ, నిర్మల్ జిల్లా రేషన్ డీలర్ల సంఘం సెక్రటరీ షేక్ మౌలానా వారి నివాసం లో బుధవారం రోజున మర్యాద పూర్వకం గా కలిసి అభినందనలు తెలియజేసి శాలువాతో సత్కరించి పూల గుచ్చం అందించి రాజకీయాల్లో తొలిప్రయత్నం లోనే మంచి మెజార్టీతో ఎన్నికైన ఫర్వీన్ అభివృద్ధి,సంక్షేమ పథకాలను వార్డు ప్రజలకు అందించి ముందుకెళ్లాలని ఆకాంక్షించారు.

# అపురూప క్షణాలకు వేదికైన స్నేహసమ్మేళనం..

### ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక..

**విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల పరిధిలోని తిగుల్ ఉన్నత పాఠశాలలో 2002-2003 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపురూప కలయిక బుధవారం ఘనంగా జరిగింది.మార్కుక్ మండలంలోని పాములపర్తి గ్రామ పరిసరాల్లోని ఓ ప్రైవేట్ ఫామ్ హౌస్‌లో నిర్వహించిన ఈ ఆత్మీయ సమావేశం పాత జ్ఞాపకాలను తడిమి చూసుకునే అరుదైన వేదికగా మారింది.దాదాపు రెండు దశాబ్దాల తరువాత కలుసుకున్న స్నేహితులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ చిన్ననాటి రోజుల్ని గుర్తు చేసుకున్నారు.పాఠశాల గదులు,ఉపాధ్యాయుల బోధనలు,వార్షికోత్సవాలు,క్రీడా పోటీలు,పరీక్షల ఆందోళనలు ఇలా ప్రతి జ్ఞాపకాన్ని స్మరించుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.కొందరు విద్యార్థులు తమ జీవిత ప్రయాణాన్ని,ఉద్యోగ అవకాశాలను,కుటుంబ పరిస్థితులను పంచుకోవడం సమావేశానికి మరింత సాన్నిహిత్యాన్ని తెచ్చింది.ముందుగా పరస్పర పరిచయ కార్యక్రమం నిర్వహించి,అనంతరం సహపంక్తి భోజనంతో స్నేహ



బంధాన్ని మరింత బలపరిచారు.పాత ఫోటోలు ప్రదర్శిస్తూ నవ్వులు పూయించగా,కొందరు తమ గురువులను స్మరించుకుంటూ కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో ప్రతి సంవత్సరం ఇలాంటి సమావేశాన్ని నిర్వహించాలని,పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని తీర్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి నిమిత్తం పూర్వ విద్యార్థుల సంఘాన్ని బలోపేతం చేయాలని,అవసరమైన సౌకర్యాల కల్పనకు సహకరించాలని నిర్ణయించారు.సాయంత్రం వరకు సందడిగా సాగిన ఈ ఆత్మీయ కలయిక ప్రతి ఒక్కరి మనసులో చిరస్థాయిగా నిలిచిపోయింది.ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరగడానికి కృషిచేసిన స్నేహితులకు పూర్వ విద్యార్థుల బృందం కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సురేష్, ఉద్దేమరిరాజు, కనకరాజు,ప్రకాష్ రెడ్డి,శ్రీను, విజయ్ కుమార్, శివ,హరిబాబు, దయాకర్, ప్రవీణ్ రెడ్డి, చంద్రారెడ్డి, చంద్ర శేఖర్, దేవేందర్, మైపాల్, డి.కనకరాజు, కనకరాజు,మమత, సంధ్య, రాణి, పుష్పలత, సువర్ణ, అస్మా, చిన్న రాణి, స్రవంతి, రేణుక,సబేర బేగం,ఉమారాణి, కవిత, జ్యోతి, అనంత లక్ష్మి,రేణుక తదితరులు ఉన్నారు.

# సిపిఎం సానుభూతిపరురాలు కొర్రకొప్పు సమాధానం అనారోగ్యంతో మృతి

### నివాళులర్పించిన సిపిఎం మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు.



**విజేత ఖమ్మం :** వైరా మండలం లింగన్నపాలెం గ్రామానికి చెందిన కొర్ర కొప్పు సమాధానం గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు బుధవారం తెల్లవారుజామున మృతి చెందింది. సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు బుధవారం ఉదయం లింగన్నపాలెం గ్రామం నందు కొర్రకొప్పు సమాధానం భౌతికకాయంపై పూలమాలవుంచి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు. కొర్ర కొప్పు సమాధానం భర్త అయిన దివంగత కొర్ర కొప్పు యాకోబు లింగన్నపాలెం మొట్టమొదటి పంచాయతీ పాలకవర్గంలో మెంబర్ గా పని చేశారు. పార్టీ సభ్యులుగా తుది వరకు ఉన్నారు . గ్రామ అభివృద్ధి మరియు సిపిఎం పార్టీ నిర్మాణ అభివృద్ధిలో ముఖ్య నాయకులుగా ఉండి పనిచేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించారు.వీరి కుమారుడైన కొర్రకొప్పు శ్రీకాంత్ పార్టీ, ప్రజానాట్యమండలి కళాకారునిగా కొంతకాలం పనిచేశారు. వీరికి ముగ్గురు కుమారులు వెంకటరత్నం, ఇర్మియ, సాల్మన్ రాజు (శ్రీకాంత్), ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సమాధానం భౌతిక ఖాయంపై పుష్పాలు ఉంచి నివాళులర్పించిన వారిలో సిపిఎం గ్రామ కార్యదర్శి బాణాల కృష్ణమాచారి, మాజీ ఎంపీటీసీ షేక్ జానిమియా, మాజీ సర్పంచ్ తోటకూర బాబురావు, కుమారులు ఇర్మియ, సాల్మన్ రాజు, గ్రామపంచాయతీ సెక్రటరీ పురుషోత్తమరావు, తోటకూర గోపాలరావు, సజ్జ నాగేశ్వరరావు, కొర్రకొప్పు నాగేష్, జంజునూరు రాజు, వైకుంఠం, షేక్ ఉద్దండ్ సాహెబ్, తోటకూర శ్యామ్ తదితరులు ఉన్నారు.

# తప్పుడు కుల పత్రంతో గెలిచిన నీలం శ్వేతపై కలెక్టర్ కు ఫిర్యాదు

### నీలం శ్వేతా బాలకిషన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

### కాంగ్రెస్ పార్టీ 23వ అభ్యర్థి చెనమోని చంద్రకళ యాదగిరి ముదిరాజ్.

**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి తప్పుడు కుల పత్రంతో ఇబ్రహింపట్నం మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన నీలం శ్వేత బాలకిషన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చెనమోని చంద్రకళ యాదగిరి ముదిరాజ్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు, ఇబ్రహీంపట్నం తహసిల్దార్ కు, ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంత రెడ్డికి, మున్సిపల్ కమిషనర్ కు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో బుధవారం ఫిర్యాదు చేశారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికలలో 23వ వార్డు బిసి మహిళ కు రిజర్వేషన్ కేటాయించారు స్థానంలో ఓసి అభ్యర్థి తప్పుడు ధ్రువపత్రాలతో గెలుపొందింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈ ఎన్నికలలో నాతో పాటు 23వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన నీలం స్వేత భర్త బాలకిషన్ ఈ అభ్యర్థి అసలు కులం "ఒసి కాపు" సామాజిక వర్గానికి చెందిన కుటుంబం పొలనాటి స్వేత తండ్రి




లేట్.పి.డి.ప్రసాద్, తల్లి పేరు పొలనాటి వెంకట లక్ష్మి, ఈ అభ్యర్థి పేరు నీలం స్వేత ఇబ్రహింపట్నం నివాసి, ఈ అభ్యర్థి ప్రేమించి బిసి కులస్థుడిని కులాంతర వివాహం చేసుకున్నది. ఆమె అధికారులను తప్పుదోవ పట్టించి అక్రమంగా ఉద్దేశపూర్వ కంగా బిసి కుల దృవీకరణ పత్రం పత్రం పొంది, ఎన్నికలలో పోటీ చేయడం జరిగింది. ఈ వ్యవహారంలో పురపాలక స్థాయిలో ఎటువంటి విచారణ చేయకుండా, బిసి కుల దృవీకరణ పత్రం ఇచ్చిన అధికారులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని భారత రాజ్యాంగం పరిధిలో పని చేసే ఎన్నికల అధికారులను తప్పు దోవ



పట్టించి తప్పుడు పత్రాలతో గెలుపొంది రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరించిన వీరిపై తక్షణమే విచారణ జరిపి పదవి నుండి తొలగించి ఆ స్థానంలో నన్ను ఇబ్రహింపట్నం మున్సిపాలిటి 23వ వార్డు కౌన్సిలర్ గా అధికారికంగా ప్రకటించగలరని తెలిపారు. అప్పటి వరకు వీరి ద్వారా ఇబ్రహింపట్నం మున్సిపాలిటిలో 23వ వార్డు పరిధిలో ఎటువంటి ఆధికారిక వ్యవహారాలు జరుపకుండా తక్షణమే ఆదేశాలు ఇవ్వగలరని, అలాగే చట్టవ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడినందున చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు న్యాయం కోరారు.

# గిరిజన తండాలో మంచినీటి సమస్యను పరిష్కరించిన సంఘ సేవకులు!

### తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా!!

**విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని బిక్యాతండా గ్రామపంచాయతీ లోని తుక్యతండ లో మంచినీటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న విషయం గ్రామ సర్పంచ్ నేనావత్ విజయ్ నాయక్ ఉపసర్పంచ్ దేవరాజ్ తో సమాచారం తెలుసుకున్న తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా తన సొంత నిధులతో బోరు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ పింకు నాయక్ మాజీ వార్డ్ మెంబర్ కిషన్ నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మోహన్ నాయక్ మాజీ వార్డ్ మెంబర్ సుశీల సురేష్ నాయక్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లాలు నాయక్ మాజీ వార్డ్ మెంబర్ సుశీల రవీందర్ నాయక్ వేణు నాయక్ బిక్యానాయక్ రాజు నాయక్ ప్రసాద్ నాయక్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల పట్ల దురుసుగా ప్రవర్తించిన వ్యవసాయ అధికారి పై చర్యలు తీసుకోవాలి

### తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు



**విజేత : చిగురుమామిడి :** చిగురుమామిడి మండలం నవాబుపేట్ గ్రామానికి చెందిన రైతు పిల్లి తిరుపతి మంగళవారం రోజున ఆన్లైన్ లో రెండు యూరియా బస్తాలు బుక్ చేసుకున్నాడు బుక్ అయిన యూరియా బస్తాలు తనకు కాకుండా వేరే వాళ్లకు ఇచ్చారని ఈ విషయం వివరణ కోరుతూ స్థానిక మండల వ్యవసాయ అధికారిని ఫోన్ చేసి అడగగా రైతులను వాడు విడి అంటూ అన్ని మూసుకొని నేను చెప్పింది విను అని బెదిరించాడని పిల్లి తిరుపతి తెలుపగా బీజేపీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ మాట్లాడుతూ రైతులకు అవకాహన కల్పించి వారి సమస్యలు తెలుసుకొని వారికి న్యాయం చేయవలసిన అధికారి ఈ విధంగా మాట్లాడి బెదిరించడం మండల పార్టీ పక్షాన ఖండిస్తున్నామని కావున వెంటనే మండల వ్యవసాయ అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో పిల్లి తిరుపతి బుద్ధర్తి మహేందర్, జంగా శ్రీనివాస్ రెడ్డి,గుళ్ళ సంతోష్,పడాల శ్రీనివాస్ పెంద్యాల రాజేందర్, సిద్దెంకి అనిల్, తదితరులు పాల్గొన్నారు

# వికలాంగులపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది

### పిట్లం మండల వికలాంగుల ఆరోపణ

**విజేత పిట్లం :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని వికలాంగులు ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ వికలాంగుల తలరాతలు మాత్రం మారడం లేదని వారు ఆరోపించారు. ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్‌ను రూ.4,000 నుండి రూ.6,000కు పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ, రెండు సంవత్సరాలు గడిచినా ఎలాంటి పురోగతి కనిపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని, బ్యాంకుల్లో సొంత పూచీకత్తుపై రుణాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా వికలాంగుల సంక్షేమ శాఖ ద్వారా ప్రతి సంవత్సరం అవసరమైన పరికరాలను అందించాలని, వికలాంగులకు 35 కిలోల అంత్యోదయ రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పిట్లం మండలానికి చెందిన పలువురు వికలాంగులు పాల్గొని తమ డిమాండ్లను వ్యక్తం చేశారు.

# కొంతన్ పల్లిలో పుట్టిన ప్రతి ఆడబిడ్డకు ఆర్థిక భరోసా!

### సర్పంచ్ చింతల విజయ వెంకట్రాం రెడ్డి!!



**విజేత శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని కొంతన్ పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, ప్రముఖ సంఘసేవకులు, కొంతాన్‌పల్లి గ్రామ సర్పంచ్ చింతల విజయ వెంకట్రాం రెడ్డి గ్రామంలో పుట్టిన ప్రతి ఆడపిల్లకు ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో రూ.5,000 ఆర్థిక సహాయం అందజేయడం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా, తలారి నర్సింలు -- మౌనిక దంపతులకు పుట్టిన ఆడ బిడ్డ పుట్టిన సందర్భంగా రూ.5,000 మరియు బ్యాగరి సంతోష్ -- నందు కిషోర్ దంపతులకు ఆడ బిడ్డ పుట్టిన సందర్భంగా రూ.5,000లను సర్పంచ్ స్వంత నిధుల నుండి అందజేశారు.ఆడపిల్లల భవిష్యత్తు భద్రత, విద్యాభివృద్ధి మరియు సమాన హక్కుల పరిరక్షణ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. గ్రామంలో పుట్టిన ప్రతి ఆడపిల్లకు ఈ సహాయం అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు మరియు చింతల వెంకటరామిరెడ్డి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఏసిపి కార్యాలయంలో గాంధేయవాదికి ఏసిపి సన్మానం

**విజేత, ఆర్మూర్ :** ఏసీపీ ఆర్మూర్ పట్టణంలో తన ఆఫిస్ నందు గాంధీదెయ్యావాది అయినా అబ్దుల్ హుసైన్ ఆటో డ్రైవర్ ప్రజలకు చేస్తూ వున్న సేవలకు ఏసిపి సత్కారించి శాలువా కప్పి పారితోషకం 5000/- ఇచ్చినారు. అనంతరం పోలీస్ సిబ్బంది గాందేయవాదైన అబ్దుల్ హుస్సేన్ కు ధన్యవాదాలు తెలిపారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేసిన ఎమ్మెల్యే పాయం




**విజేత, పినపాక :** మణుగూరులోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కును ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు లబ్ధిదారునికి అందజేశారు. పినపాక మండలం జనంపేట గ్రామానికి చెందిన బలుగురి నాగేశ్వరరావు అనారోగ్యం కారణంగా అత్యవసర వైద్య చికిత్సల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేసిన చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనారోగ్యం మరియు అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేలా తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. లబ్ధిదారు కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి కి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అవసరమైన వారికి ప్రభుత్వ సహాయం సమయానికి అందేలా అధికారులు చురుకుగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.

# పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపిన ములుగు మున్సిపల్ నాలుగో వార్డు కౌన్సిలర్ గుంటూజు పావని

**విజేత ములుగు ప్రతినిది :** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ములుగు మున్సిపల్ 4 వార్డు కౌన్సిలర్ గుంటూజు పావని శుభాకాంక్షలు తెలిపారు రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు దైవ ప్రార్థనలతో సామరస్య ఆనందం వెల్లి వీరియాలని ఆకాంక్షించారు క్రమశిక్షణ దాతృత్వ ధార్మిక చింతనల కలయికి రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులంతా రెండు రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలతో నిష్ఠంగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం సాగిస్తారని అన్నారు అల్లా రక్షణ కరుణ పొందాలని లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ ప్రతి ఒక్కరు ఉన్న దానిలో ఎంతో కొంత దానధర్మాలు చేస్తారని అన్నారు సేవా సహానానికి ప్రతికగా ఈ పండుగ జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంటుంది అని అన్నారు ఈ మాసంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు ఉపవాసం ఉండే ప్రతి ముస్లిం సోదర సోదరీమణులు వారి యొక్క అవసరాలను బట్టి బయటికి రావాలని అన్నారు ఎందుకంటే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయి కనుక ప్రతి ఒక్కరూ కటోర ఉపవాసం చేస్తున్న క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు.



# ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపిన సంఘ సేవకులు!

### తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా!!



**విజేత, శివంపేట :** శివంపేట మండల ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలతో నిష్టగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని అన్నారు. అల్లా రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తు ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తారని అన్నారు. సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం ఎంత సంతోషంగా ఉంటుంది అని అన్నారు. ఈ మాసంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్త అన్నారు.

# గవర్నమెంట్ స్కూల్ ఆవరణంలో చెట్లు నరికివేత







**విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం జైత్వరం గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఉన్న చెట్లను నరికి ట్రాక్టర్లు తరలిస్తుండగా గ్రామస్తులు పట్టుకొని, స్కూల్లో చెట్లును నరకమని ఎవరు చెప్పారు అని ప్రశ్నించగా, గ్రామ సర్పంచ్ చెట్లను నరకమన్నాడని, పొంతన లేని సమాధానం చెప్పారు, గ్రామ సర్పంచ్ ప్రైవేట్ వ్యక్తులతో ఎలాంటి పర్మిషన్ లేకుండా గ్రామపంచాయతీ తీర్మానం చేయకుండా కనీసం స్కూల్ హెడ్ మాస్టర్ కూడా తెలియకుండా, చెట్లను నరికించడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు, చెట్లను నాటాలే పరిరక్షణ కాపాడాలి అని ఒక వైపు ప్రభుత్వం చెపుతుంటే, దానికి విరుద్ధంగా పిల్లలకు నీడ లేకుండా స్కూలులో చెట్లు నరకడం వల్ల స్కూల్ పిల్లలకు నీడ లేకుండా చేశారు అని సర్పంచ్ బైరు కొండల్ రెడ్డి ని గ్రామస్తులు అడగగా స్కూల్లో పిల్లలకు నీడ లేకుండా చెట్లను నరికారు ఎందుకు అని ప్రశ్నించగా, సర్పంచ్ మాట్లాడుతూ, ఒకసారి స్కూల్ హెడ్మాస్టర్ చెప్పిన విషయం ఏమిటి అంటే పిల్లలకు చెట్లనుండి బొంత పురుగులు వస్తున్నాయని, స్కూల్ పక్కన ఉన్నా ఇంటి యజమాని ఈ చెట్ల వల్ల మాకు ఇబ్బందిగా ఉంది, చెట్టు వేరు మా ఇంటి కిందికి వస్తుంన్నాయి, ఈ చెట్ల నరికిపించండి అని చెప్పాడు, అని తెలియజేశారు, ఈ విషయంపై గ్రామస్థులు ఖండిస్తూ, నువ్వు చెట్లు నరకాలంటే మీ గ్రామపంచాయతీ పాలకమండలతో తీర్మానం చేసి, స్కూల్ హెడ్ మాస్టర్ చెప్పి చెట్లు నరకాలి కానీ ఎవరికి తెలియకుండా చెట్లనుఎందుకు నరికి వేశారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్లను నరికిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పుల్లారెడ్డి, వెంకటేష్, బక్క రాజు, ఓర్సు శంకర్, సిద్దు, పాండు, మహేష్, పోషగారి నవీన్, రేవంత్, మధు, అంజి, బోజి రెడ్డి, ఆంజనేయులు, కార్తీక్, జైపాల్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంకాపూర్ గ్రామంలో శ్వాస మీద ధ్యాస ధ్యానం బోధించిన గురువులు




**విజేత, ఆర్మూర్ :** అంకాపూర్ వైదిక ధ్యానయోగ ఆశ్రమంలో 7వ రోజు బుధవారం అధర్వవేద పారాయణ మహా యజ్ఞాన్ని నిర్వహించారు. వేద విద్వాంసులు, ప్రముఖ వక్త, శ్రీధరానంద భారతి స్వామి, గాయకుడు, ధర్మ ప్రబోధకులు వేద పునీతానంద భారతి స్వామి తమ అనుగ్రహ భాషణం చేస్తూ మనిషి జీవితంలో సుఖ దుఃఖాలకు ప్రధాన కారణం బాహ్య పరిస్థితులు కావు. అవి మనసులో ఉద్భవించే భావాలు మరియు ఆలోచనలు. అందుకే భారతీయ శాస్త్రాలు మనస్సుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చాయి. ఉపనిషత్తులు కూడా స్పష్టంగా చెప్పాయి."మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః"అంటే మనస్సే బంధానికి కారణం మనస్సే మోక్షానికి కూడా కారణం మనస్సు ఇంద్రియాలకు నాయకుడు కళ్ళు చూసినా, చెవులు విన్నా,మనస్సు పాల్గొనకపోతే అనుభవం కలగదు. అశాంతమైన మనస్సు ఉన్నచోట సంపద ఉన్నా సుఖం ఉండదు. ప్రశాంతమైన మనస్సు ఉన్నచోట సాధారణ జీవితం కూడా ఆనందంగా మారుతుంది. ఆధ్యాత్మకత అంటే లోకాన్ని వదిలిపెట్టడం కాదు. కుటుంబం, బాధ్యతలు,పనులు వదిలేయడమూ కాదు. మనస్సును శుద్ధి చేసుకుంటూ జీవించడమే ఆధ్యాత్మకత అని శాస్త్రాలు చెబుతున్నాయి.

**కఠోపనిషత్ మనస్సును రథసారథిగా పోలుస్తుంది.**

సారథి సరైన దారి చూపితే రథం గమ్యానికి చేరుతుంది. అలాగే నియంత్రిత మనస్సు జీవితాన్ని ఉన్నతంగా నడిపిస్తుంది. భగవద్గీత మనస్సు అశాంతికి కారణాన్ని స్పష్టంగా వివరిస్తుంది. విషయాలపై అధిక ధ్యాస,ఆసక్తి,కోరిక,కోపం,మోహ నాశనం ఈ శ్రేణి అంతా అశుద్ధ మనస్సు నుంచే ప్రారంభమవుతుంది. కాబట్టి ఆధ్యాత్మక సాధన యొక్క ప్రధాన లక్ష్యం మనస్సును శుద్ధి చేయడం శాస్త్రాలు మనస్సు శుద్ధికి అనేక మార్గాలను సూచించాయి కర్మయోగం ద్వారా ఫలాపేక్ష లేకుండా పని చేయడం, భక్తియోగం ద్వారా మనస్సును భగవంతునిపై నిలిపడం, జ్ఞానయోగం ద్వారా నేను శరీరం కాదు,శుద్ధ చైతన్యాన్ని అనే భావనను పెంపొందించడం ఇవి అన్నీ మనస్సును స్థిరంగా, ప్రశాంతంగా చేస్తాయి. నేటి సమాజంలో సాంకేతిక విజ్ఞానం పెరిగినా మనస్సుకు ప్రశాంతత తగ్గుతోంది. దానికి కారణం శాస్త్రబోధను ఆచరణలోకి తేవకపోవడమే సత్సంగం, స్వాధ్యాయం,సేవ,ధ్యానం వంటి సాధనలు మనస్సును ఆరోగ్యంగా ఉంచుతాయి. అంతిమంగా చెప్పాలంటే, మనస్సు మారితే జీవితం మారుతుంది. శాస్త్రాల సందేశం ఒక్కటే. మనస్సు శుద్ధి అయినప్పుడు అదే నిజమైన ఆధ్యాత్మకత,అదే సత్యమైన ఆనందం,అదే మోక్షానికి దారి అని అన్నారు.

# అయ్యప్ప భక్తుల దీక్ష కోసం ఆలయ ప్రాంగణం నిర్మాణం



**విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ పట్టణం మామిడిపల్లి అయ్యప్ప ఆలయ ప్రాంగణం లో అయ్యప్ప భక్తుల దీక్ష సమయంలో భక్తుల అన్నదాన సత్రం కొరకు ఆలయ కమిటీ ఆర్మూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రొద్దటూరి వినయ్ కుమారును సంప్రదించగా అతని సహకారం తో 2 డాంపర్లు సుమారు 1200 స్క్వేర్ ఫీట్ల వెట్ మిక్స్ ని విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ కౌన్సిలర్ భుపెందర్,శాల ప్రసాద్,మాజి కౌన్సిలర్ ఆకుల రాము,ఆలయ కమిటీ సభ్యులు గోజూర్ హరీష్,పటాక్ నర్సారెడ్డి, కాంగ్రెస్ నాయకులు తవన్న ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు.

# రాంపూర్‌లో ఏడు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం

## గృహప్రవేశానికి పోచారం శ్రీనివాస్ రెడ్డి శంభు రెడ్డి హాజరు



**విజేత పిట్లం :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని రాంపూర్ గ్రామానికి పోచారం శ్రీనివాస్ రెడ్డి తల్లిగారి స్వగ్రామమైన రాంపూర్‌లో సామాజిక బాధ్యతగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. తల్లి అన్న కుమారులకు తన సొంత ఖర్చులతో ఏడు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి అందజేశారు. ఈ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం ఈరోజు ఘనంగా జరిగింది. కార్యక్రమానికి పోచారం శ్రీనివాస్ రెడ్డి దంపతులు తమ్ముడు శంభు రెడ్డి హాజరై రెండో కార్యక్రమాన్ని నిర్వహించారు కుటుంబ సభ్యులను అభినందించారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ నాయకులు వారి కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రేప్ అండ్ మర్డర్ కేసుల్లో నిందితుడికి జీవిత ఖైదు




**విజేత మరిపెడ :** మరిపెడ మండలం పరిధిలోని తండా ధర్మారం గ్రామానికి చెందిన నిందితుడైన ధర్మసోత్ రాజేష్ తండ్రి మంగీలాల్ 22 సంవత్సరాలు ,లంబాడ డ్రైవింగ్ , తండాధర్మారమ్ చెందిన ఇతను 2021 లో జరిగిన రేప్ అండ్ మర్డర్ కేసులో నిందితులని ఎస్సై వీరభద్ర రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్టి ఘటనలో కేసు నమోదు చేసిన అప్పటి సీఐ సాగర్ జిల్లా కోర్టు మహబూబాబాద్ లో నిందితుడిపై ఛార్జిషీట్ దాఖలు చేసినారు ఆతర్వాత ప్రస్తుత సీఐ మరిపెడ రాజ్ కుమార్ కేసును పర్యవేక్షించి త్వరిత గతిన కేసులోనీ సాక్ష్యాలను సిడిఓ ఏ శ్రీనివాస్ ద్వారా కోర్టులో హాజరు పరిచిన స్పెషల్ పీపీ కొంపల్లి వెంకయ్య కేసులో ట్రయల్ నడిపించారని తెలిపారు. కేసు పూర్వాపరాలను పరిశీలించి ఈరోజు గౌరవ జిల్లా కోర్టు జడ్జి మహబూబాబాద్ నిందితునికి జీవిత ఖైదు మరియు 50,000/ ల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రొమ్ము ఆరోగ్య అవగాహన సదస్సు



**విజేత, బాల్కొండ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రొమ్ము ఆరోగ్య అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా ఫ్యూజీ ఫ్లిం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రొమ్ము ఆరోగ్య అవగాహన కార్యక్రమం బాల్కొండ మండలంలోని శ్రీ భాష్యంలో పాఠశాలలో గల ఉపాధ్యాయినులకు రొమ్ము క్యాన్సర్ కార్యక్రమ మేనేజర్ అయినటువంటి నవ్య శ్రీ తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ భూస రత్నాకర్ మరియు ఉపాధ్యాయినులు పాల్గొనడం జరిగింది.

# అభివృద్ధి పనులు ప్రారంభించిన సర్పంచ్



**విజేత,బాల్కొండ :** కిసాన్ నగర్ గ్రామంలో వడ్డెర కాలనీ యందు 5 వార్డులో 3,50,000 వ్యయంతో సీసీ డ్రైనేజ్ మరియు కలవట్ల నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ రామరాజు గౌడ్,ఏఈ షరీఫ్, ఈవో రేణుకాదేవి, ఉప సర్పంచ్ స్వామి, వార్డ్ మెంబర్ లక్ష్మణ్, మోతిరాం, ప్రసాద్,గ్రామ కమిటీ అధ్యక్షుడు హనుమంత్, వడ్డెర సంఘం అధ్యక్షులు పోశెట్టి, సంఘం సభ్యులు మరియు యాదగిరి కాంట్రాక్టర్ వెంకటేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత .....



**విజేత ,తరిగొప్పుల :** మండలంలోని బొంతగట్టు నాగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఇరుమళ్ల బాపురాజు ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ఘాతంతో మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ నాయకులు పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భూక్య జుమ్లాల్ నాయక్ ,మద్రి కుమార్ , అనంతారం సుధాకర్ , కంభం సంపత్ , నక్కల యాదగిరి , పొగాకుల రవి గౌడ్ , మంచినీల్ల కృష్ణ ,చల్ల రాకేష్ ,ఎగుర్ల సతీష్ ,గుంటి కుమార్,ముక్కెర ఎల్లయ్య జాటోత్ రాజు, మద్రి సంపత్ , సుంకరి హరీష్ , ఆసరి రాజు ,నాశీ రాజయ్య , నాశీ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం శివగంగ రాజరాజేశ్వరి బ్రహ్మోత్సవాలకు ఘన వైభవం

## భక్తి, భరతమాత సేవ భావనలతో డా. చికోటి ప్రవీణ్, అప్పాజీ, ప్రత్యేక పూజలు





**విజేత మహేశ్వరం :** మహేశ్వరం ప్రాంతం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడింది. శ్రీ శివగంగ రాజరాజేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాలు మహోన్నతంగా నిర్వహించబడగా, ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, హిందూ ధర్మ రక్ష ఫౌండర్ గౌ/డా. చికోటి ప్రవీణ్, పాల్గొన్నారు. వీరితో పాటు కర్ణాటక మహల్ రోజా మఠాధిపతి పూజ్యశ్రీ మల్లికార్జున ముత్య అప్పాజీ, హాజరై కార్యక్రమానికి మరింత ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని చేకూర్చారు.డా. చికోటి ప్రవీణ్,మహేశ్వరం చేరుకున్న వేళ, స్కై సిటీ రియల్ ఎస్టేట్ కార్యాలయం వద్ద సిరిగిరిపురం మాజీ సర్పంచ్ కాసుల సురేష్,ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ ర్యాలీతో శివాలయం వైపు ప్రయాణం సాగింది. ఈ ర్యాలీలో భక్తులు, అభిమానులు, హిందూ ధర్మ పరిరక్షణకు కట్టుబడి ఉన్న కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రాంతాన్ని భక్తి ఉత్సాహంతో నింపారు. శివాలయం వద్ద స్వయంభూ ఆ ముక్కంటి నాథుడు బోలా శంకరుడి సన్నిధిలో డా. చికోటి ప్రవీణ్, మరియు మల్లికార్జున ముత్య అప్పాజీ,ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ శ్రేయస్సు, ధర్మ రక్షణ, ప్రజల సౌఖ్యసంపదల కోసం ప్రార్థనలు చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచాయి. ఈ వేడుకలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమంగా మాత్రమే కాకుండా, హిందూ సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలిచాయి. ధర్మ పరిరక్షణే దేశ పరిరక్షణ అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం మహేశ్వరం ప్రాంతంలో భక్తి భావాన్ని మరింత బలపరిచింది

# పిట్లం గ్రామపంచాయతీ కి నూతన కార్యదర్శిని నియమించండి




**విజేత పిట్లం :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం పిట్లం గ్రామ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శిని 45 రోజుల ట్రైనింగ్ నిమిత్తం డోంగ్లి మండలంకు కేటాయించడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో జనన మరణ ధృవపత్రాలు, పన్నుల చెల్లింపులు, వివిధ దరఖాస్తుల ప్రక్రియలు నిలిచిపోవడంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. తక్షణం ప్రత్యామ్నాయంగా ఇంకొక కార్యదర్శిని నియమించి గ్రామ ప్రజలకు సేవలు అంతరాయం లేకుండా అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# జేఈఈ మెయిన్స్ లో సైనిక్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ




**విజేత చొప్పదండి :** చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలో గల సైనిక్ పాఠశాల విద్యార్థులు గతంలో జరిగిన జేఈఈ మెయిన్స్ 2026 ఫలితాల్లో ఏడుగురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు కళాశాలకు చెందిన 48 మంది విద్యార్థులు మెయిన్స్ ఎంట్రన్స్ పరీక్ష రాయగా జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు ఏడుగురు విద్యార్థులు అర్హత సాధించారు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు రాఘవ వెంకటేష్ భాను కుమార్ వర్షిత్ వినయ్ యశ్వంత్ సాయి చరణ్ లను కళాశాల డైరెక్టర్ రాజ దత్త ప్రిన్సిపాల్ లింగయ్య అభినందించారు

# ఖైదీలకు ఇఫ్తార్ విందుకు అనుమతివ్వాలి

## జైలు సూపరింటెండెంట్ ను కలిసిన ఎంఐఎం పార్టీ నాయకులు




**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా జైల్ సారంగపూర్ లో ముస్లీం ఖైదీలకు ఇస్తార్ విందు అందించుటకు అనుమతివ్వాలని కోరుతూ ఎంఐఎం నాయకులు బుధవారం నిజామాబాద్ జైలు సూపరింటెండెంట్ ను కలిసారు. ఎంఐఎం అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసి ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం నిజామాబాద్ ఏఐఎంఐఎం పార్టీ తరఫున ఉపవాసం ఉండే ఖైదీలకు రంజాన్ మాసంలో ఇస్తార్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే జైలులో ఉంటే ముస్లీం ఖైదీలకు ఉదయం సహేల్ లో, ఇష్టార్ సర్వాన తొందరగా అన్నం వడ్డించుటకు, నమాజ్ చేయుటకు ప్రత్యేక 3 స్పెషల్ బ్యారక్ కేటాయించారని అధికారులు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎంఐఎం జిల్లా ప్రెసిడెంట్ మహ్మద్ ఫయాజుద్దీన్, టౌన్ ప్రెసిడెంట్ షకీల్ అహ్మద్, జనరల్ సెక్రటరీ షాబాజ్ అహ్మద్, 30 డివిజన్ షైక్ సలీమ్ కార్పొరేటర్, 31 డివిజన్ ముజాహిద్ రియాజ్ అమర్, అర్షద్ పాషా అలీ భగవాన్ హాఫీజ్ ఇంతియాజ్ ఫైసల్ సిరాజ్ తదితరులు

## ఆర్టీసీ బస్సులోంచి కింద పడిన మహిళకు తీవ్ర గాయాలు..





**విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కొమురం భీం రెబ్బెన మండలం కాగజ్ నగర్ ఎక్స్ రోడ్డు సమీపంలో బుధవారం సాయంత్రం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది వేగంగా వెళ్తున్న ఆర్టీసీ బస్సులోంచి ప్రమాదవశాత్తు ఓ గుర్తు తెలియని మహిళ కిందపడిపోవడంతో ఆమె రెండు కాళ్లు విరిగాయి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆసిఫాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ప్రయాణికులతో కాగజ్నగర్ వైపు వెళ్తున్న క్రమంలో రెబ్బెన మండల పరిధిలోని ఎక్స్ రోడ్డు వద్దకు చేరుకోగానే బస్సులో ప్రయాణిస్తున్న మహిళా ప్రయాణికురాలు ఒక్కసారిగా ద్వారం నుంచి కిందకు పడిపోవడంతో రెండు కళ్ళు విరిగి అక్కడికి అక్కడే కుప్పకూలింది వెంటనే క్షతగాత్రులు స్పందించి పోలీసులకు 108 సిబ్బందికి సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది బాధితురాలికి ప్రాథమిక చికిత్స అందించి అత్యవసర చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తామని తెలిపారు

## ఫిజికల్ సైన్స్ మండల స్థాయి టాలెంట్ టెస్ట్



**విజేత గజ్వేల్ :** ఫిజికల్ సైన్స్ మండల స్థాయిలో టాలెంట్ టెస్ట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (పిఎం శ్రీ )పాములపర్తి లో బుధవారం నిర్వహించబడినది. ఈ టాలెంట్ పరీక్షలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్ కు చెందిన లింగ వర్షిత ప్రథమ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరకుంట ద్వితీయ స్థానం లింగ ఉజ్వల,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంకు చెందిన తుమ్మ చరణీ తృతీయ స్థానం పొందారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటరాములు,మర్కూక్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతి సైదా,ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫణీంద్రుడు,పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిజయాతి చాటుకున్న 108 సిబ్బంది




**విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** రెబ్బన మండలం లో జాతీయ రహాధారి నక్కలగూడ రోడ్డు సమీపంలో లారీ అదుపు తప్పిన లారీ డ్రైవర్ కు గాయాలు జరిగినది సమాచారం అందుకున్న 108 రెబ్బన సిబ్బంది వెంటన చేరుకోని గాయపడిన లారీ డ్రైవరు నీ ప్రథమ చికిత్స అందించి ప్రాంతియా హాస్పిటల్ బెల్లంపల్లి కి తిసుకెల్లరు లారీ డ్రైవర్ వద్ద ఉన్నా చరవాణి మరియు మూడు వేల రూపాయాలు వారి బంధవులు కి సమాచరం ఇచ్చి వారికి అందచేయడం జరిగి 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి సతీష్ మరియు పైలట్ విలాస్ కి పేషెంట్ బందువులు కృతజ్ఞతలు తెలియజేసారు

## రామకోటి సంస్థ ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్లకు సన్మానం

ప్రజలందరికి అందుబాటులో ఉండి మంచి పాలన అందించాలి

భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



**విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో నూతనంగా గెలుపొందిన కాంగ్రెస్ కౌన్సిలర్లకు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నాడు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు కౌన్సిలర్లను ఘనంగా సన్మానించి సీతారాములు ఫొటో రామకోటి పుస్తకం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతో 5 సంవత్సరాల పాటు ప్రజలందరికి అందుబాటులో ఉండి మంచి పాలన అందించాలని కోరారు. ప్రతి రోజు రామకోటి పుస్తకంలో రామ నామాలు లిఖించి మేము చేపట్టే 1000కోట్ల లిఖిత మహాయజ్ఞంలో మీరు పాల్గొని శ్రీరాముని అనుగ్రహం పొందాలన్నారు. త్వరలో నిర్వహించే గోటి తలంబ్రాల కార్యక్రమంలో భాగస్వాములవ్వాలన్నారు. సన్మాన గ్రహీతలు 7వ వార్డు కౌన్సిలర్ మన్నే విష్ణువర్ధన్ రెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ వెల్దండి నరసింహారెడ్డి, 14వ వార్డు కౌన్సిలర్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్,15వ వార్డు కౌన్సిలర్ నక్క సంతోషి రాములు గౌడ్, 17వ వార్డు కౌన్సిలర్ నాయిని సత్యలక్ష్మి యాదగిరి.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

మండల వ్యవసాయ అధికారి వినోద్




**విజేత పిట్లం :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోనీ తిమ్మనగర్ గ్రామంలో బుధవారం రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి వినోద్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రైతు పథకాల లబ్ధి పొందేందుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో)ల ద్వారా గ్రామస్థాయిలోనే రైతులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహిస్తున్నామని తెలిపారు. మండలంలోని రైతులు తమ తమ గ్రామాల ఏఈవోలను సంప్రదించి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లావణ్యతో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఈ మొక్కలు మీ ఇంట్లో ఉంటే ఎలాంటి రోగాలు ఉండవు.. సీజనల్ వ్యాధులు రావు..!



వర్షాకాలంలో చాలా మందికి సహజంగానే దగ్గు, జలుబు వంటి సమస్యలతోపాటు జ్వరాలు కూడా వస్తుంటాయి. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటే ఈ వ్యాధులు అంత సులభంగా తగ్గవు. కనుక మనం అన్ని సీజన్లలోనూ రోగ నిరోధక శక్తిని అధికంగా కలిగి ఉండాలి. అందుకు గాను పలు రకాల మొక్కలు మనకు ఎంతో మేలు చేస్తాయి. ఆయుర్వేద ప్రకారం పలు రకాల మొక్కలు మనకు అద్భుతమైన ఆరోగ్యప్రయోజనాలను అందిస్తాయి. అలాంటి మొక్కల్లో కొన్నింటిని మనం ఇంట్లో పెంచుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. ముఖ్యంగా ఈ మొక్కలను వర్షాకాలం సీజన్‌లో కచ్చితంగా ఇంట్లో పెంచుకోవాలి. దీంతో ఎప్పటికప్పుడు ఆయా మొక్కల ఆకులను మనం తాజాగా సేకరించి ఉపయోగించుకోవచ్చు. ఇక మనం ఈ సీజన్‌లో ఇంట్లో కచ్చితంగా పెంచుకోవాల్సిన మొక్కలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

### తులసి, పుదీనా..

తులసి మొక్క దాదాపుగా అందరి ఇళ్లలోనూ ఉంటుంది. దీన్ని ఆధ్యాత్మిక పరంగా ఇంట్లో పెట్టుకుంటారు. కానీ ఆయుర్వేద ప్రకారం తులసి మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పలు వ్యాధులను నయం చేస్తుంది. ఒక వేళ ఆధ్యాత్మిక పరంగా ఈ మొక్కను ఇంట్లో పెంచుకోకపోయినా ఆరోగ్యం దృష్ట్యా అయినా కూడా ఈ మొక్కను ఇంట్లో పెంచుకోవాలి. తులసి ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి మనల్ని రోగాల నుంచి రక్షిస్తాయి. సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. దగ్గు, జలుబు, జ్వరం తగ్గేలా చేస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. తులసి ఆకులను 3 లేదా 4 తీసుకుని ఉదయం పరగడుపునే నేరుగా అలాగే తినాలి. లేదా తులసి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను అయినా తాగవచ్చు. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. ఇక పుదీనా మొక్కలను కూడా ఇంట్లో పెంచుకోవాల్సి ఉంటుంది. ఈ ఆకులు కూడా మనకు ఎంతగానో ఉపయోగపడతాయి. రోగాలను నయం చేస్తాయి. ఈ ఆకులను వంటల్లోనూ ఉపయోగించుకోవచ్చు.

### వాము, కలబంద..

వాము మొక్కలను కూడా ఇంట్లో పెంచుకోవాలి. ఇవి జీర్ణకోశ, శ్వాసవ్యవస్థ సమస్యలను తగ్గిస్తాయి. వాము ఆకులను కూరల్లో వేసుకోవచ్చు. లేదా ఈ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. ఈ ఆకుల రుచి ఘాటుగా ఉంటుంది కనుక నేరుగా తినలేరు. దగ్గు, జలుబు, అజీర్తి వంటి సమస్యలను తగ్గించేందుకు ఈ ఆకులు ఎంతో మేలు చేస్తాయి. అలాగే కలబందను కూడా ఇంట్లో కచ్చితంగా పెంచుకోవాలి. కొందరు ముళ్ల మొక్క అని చెప్పి కలబందను ఇంట్లో పెంచుకోరు. కానీ ఇది అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కలబంద ఆకుల నుంచి రసాన్ని నేరుగా సేకరించి తాజాగా వాడుకోవచ్చు. ఇందులో కొద్దిగా తేనె, నిమ్మరసం వంటివి కలిపి తాగవచ్చు. లేదా జుట్టు, చర్మానికి కూడా కలబందను ఉపయోగించవచ్చు. కలబంద వల్ల గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి. జీర్ణవ్యవస్థలో ఉండే అల్సర్లు నయమవుతాయి.

### లెమన్ గ్రాస్, కరివేపాకు..

లెమన్ గ్రాస్ మొక్క చిన్నగా ఉంటుంది కనుక దీన్ని కూడా ఇంట్లో పెంచుకోవచ్చు. ఇది కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. లెమన్ గ్రాస్ మొక్క ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. లేదా ఈ ఆకులను పేస్ట్‌లా చేసి శిరోజాలకు, చర్మానికి రాయవచ్చు. లెమన్ గ్రాస్ మొక్క ఆకుల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. ఈ ఆకులతో తయారు చేసిన టీని సేవిస్తే అన్ని రకాల జీర్ణ సమస్యలు తగ్గుతాయి. జ్వరం నుంచి కోలుకుంటారు. ఒళ్లు నొప్పులు తగ్గుతాయి. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. కరివేపాకు మొక్కను కూడా ఇంట్లో పెంచుకోవాలి. దీని ఆకులను వంటల్లో వేసి తినవచ్చు. లేదా ఈ ఆకుల నుంచి రసం తీసి తాగవచ్చు. వీటిని నేరుగా తినవచ్చు. ఈ ఆకుల రసాన్ని మజ్జిగలో కలిపి సేవించవచ్చు. కరివేపాకును తీసుకుంటున్నా కూడా రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ వ్యాధులు తగ్గుతాయి. ఇలా ఈ మొక్కలను ఇంట్లో పెంచుకుంటే అన్ని సీజన్‌లలోనూ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.

## డయాబెటిస్ ఉన్నవారు కోడిగుడ్లను తినవచ్చా..? అసలు కోడిగుడ్లను ఎవరు తినకూడదు..?



కోడిగుడ్లను తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్న విషయం అందరికీ తెలిసిందే. కోడిగుడ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. వీటితో అనేక రకాల వంటలను కూడా చేస్తుంటారు. కోడిగుడ్లలో మన శరీరానికి కావల్సిన దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. అందుకనే గుడ్లను సంపూర్ణ పౌష్టికాహారంగా పోషకాహార నిపుణులు చెబుతుంటారు. అయితే కోడిగుడ్లను తినే విషయంలో చాలా మందికి అనేక సందేహాలు ఉంటాయి. కోడిగుడ్లను అసలు ఎవరు తినకూడదు..? షుగర్ ఉన్నవారు గుడ్లను తినవచ్చా..? కోడిగుడ్లను ఎంత మోతాదులో తినాలి..? వీటిని అధికంగా తింటే ఎలాంటి దుష్పరిణామాలు కలుగుతాయి..? అన్న విషయాలపై చాలా మందికి సందేహాలు వస్తుంటాయి. ఇక వీటికి నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

### డయాబెటిస్ ఉంటే..?

డయాబెటిస్ ఉన్నవారు కోడిగుడ్లను తినాలా.. వద్దా.. అని సందేహిస్తుంటారు. అయితే డయాబెటిస్ ఉన్నప్పటికీ కోడిగుడ్లను తినవచ్చు. మానేయాల్సిన పనిలేదు. కానీ మోతాదులోనే తినాలి. కోడిగుడ్డులో ఉండే పచ్చ సొన తీసేని తినాల్సి ఉంటుంది. లేదంటే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దీంతో ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ పెరుగుతాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు కోడిగుడ్లను తినే విషయంలో జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ (ఏడీఏ) చెబుతున్న ప్రకారం ఆరోగ్యవంతమైన వ్యక్తి రోజుకు 2 గుడ్లను తినవచ్చు. లేదా వారంలో 7 నుంచి 12 గుడ్ల వరకు తినవచ్చు. కానీ డయాబెటిస్ ఉన్నవారు మాత్రం రోజూ ఒక గుడ్డును తిన్నా అందులోని పచ్చ సొనను తీసి తినాల్సి ఉంటుంది.

### ఎవరు తినకూడదు..?

కోడగుడ్లలో హై క్వాలిటీ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్ కూడా సమృద్ధిగాలభిస్తాయి. కనుక కోడిగుడ్లను తింటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. కోడిగుడ్లలో ఉండే ప్రోటీన్లు కడుపు నిండిన భావనను కలిగిస్తాయి. దీని వల్ల ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉండేలా చేస్తుంది. ఇక గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు కోడిగుడ్లను అసలు తినకూడదు. ఎందుకంటే రక్త నాళాల్లో క్లాట్స్ ఏర్పడే అవకాశం ఉంటుంది. ఇది మళ్లీ హార్ట్ ఎటాక్ కు దారి తీయవచ్చు. కనుక గుండె సమస్యలు ఉన్నవారు గుడ్లను తినకూడదు, లేదా డాక్టర్ సూచన మేరకు తినాల్సి ఉంటుంది.

### పోషకాలు అధికం..

అలర్జీలు ఉన్నవారికి కొన్ని రకాల ఆహారాలు పడవు. సోయా అలర్జీలు ఉన్నవారికి కోడిగుడ్లు పడవు. కనుక అలాంటి వారు కూడా కోడిగుడ్లను తినకడూదు. అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నవారు కూడా గుడ్లకు దూరంగా ఉండాల్సి ఉంటుంది. లేదంటే గుండెపై భారం పడి స్ట్రోక్స్ వచ్చే ప్రమాదం ఉంటుంది. ఒక మీడియం సైజ్ కోడిగుడ్డును తినడం వల్ల మనకు 72 క్యాలరీల శక్తి లభిస్తుంది. 6 గ్రాముల ప్రోటీన్లు, 5 గ్రాముల కొవ్వులు, 186 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్ లభిస్తాయి. అలాగే విటమిన్ బి12, డి, బి2, సెలీనియం, కోలిన్ వంటి పోషకాలు గుడ్లలో అధికంగా ఉంటాయి. ఆరోగ్యవంతులు అయినా సరే కోడిగుడ్లను మోతాదులోనే తినాలి. అధికంగా తింటే శరీరంలో కొలెస్ట్రాల్ పెరిగిపోతుంది. అలర్జీలు వచ్చే అవకాశాలు ఉంటాయి. జీర్ణశక్తి మందగిస్తుంది. సాల్మొనెల్లా బ్యాక్టీరియా బారిన పడి ఫుడ్ పాయిజనింగ్ అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక కోడిగుడ్లను తినే వారు ఈ జాగ్రత్తలను పాటిస్తూ వాటిని తింటే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## 40వేల అమెరికన్ ఉద్యోగులను తొలగించి.. హెచ్1బీ వీసా హోల్డర్ల నియామకం

హెచ్1బీ వీసాలపై ట్రంప్ నిర్ణయంతో అమెరికాలో పెద్ద వివాదమే చెలరేగుతున్నది. ఈ ఏడాది అనేక యూఎస్ కంపెనీలు 40వేల మందికిపైగా అమెరికన్ టెక్ ఉద్యోగులను తొలగించి.. వారి స్థానంలో కొత్త విదేశీ ఉద్యోగులను, ప్రధానంగా హెచ్1బీ వీసా హోల్డర్స్‌ను నియమించారని వైట్‌హౌస్ పేర్కొంది. ఈ చర్య అమెరికన్ యువత సైన్స్, టెక్, ఇంజినీరింగ్, స్టెమ్ కెరీర్‌లపై ఆసక్తిని తగ్గిస్తోందని.. ఇది యూఎస్ జాతీయ భద్రతకు ముప్పును కలిగిస్తోందని వైట్‌హౌస్ పేర్కొంది. వైట్ హౌస్ విడుదల చేసిన ఫ్యాక్ట్ షీట్ ప్రకారం.. ఒక కంపెనీకి 5,189 %ఎ-1దీ% వీసాలకు ఆమోదం లభించింది. కానీ, అది ఈ సంవత్సరం 16వేల మంది అమెరికన్ ఉద్యోగులను తొలగించింది.

మరొక కంపెనీకి 1,698 %ఎ-1దీ% వీసాలకు ఆమోదం లభించగా.. జులై ఒరెగాన్‌లో 2,400 మంది కార్మికులను తొలగించింది. మూడవ కంపెనీ 2022 నుంచి 27వేల మంది ఉద్యోగులను తొలగించింది.. అదే సమయంలో సదరు కంపెనీ 25,075 %ఎ-1దీ% వీసాలను పొందినట్లుగా పేర్కొంది. మరో కంపెనీ ఫిబ్రవరి 2025లో 1,000 మంది అమెరికన్లను ఉద్యోగాల నుంచి తొలగించగా.. 1,137 %ఎ-1దీ% వీసాలకు ఆమోదం పొందింది. బహిర్గతం చేయని ఒప్పందాల (%చీణూం%) కింద అమెరికన్ ఉద్యోగులను కొన్ని సార్లు తమ విదేశీ ప్రత్యామ్నాయాలకు శిక్షణ ఇవ్వాల్సి వచ్చేదని వైట్‌హౌస్ వెల్లడించింది. ఈ వివాదం మధ్య, ప్రతి కొత్త %ఎ-1దీ% వీసాకు కంపెనీలు ఇప్పుడు 100,000 డాలర్లు (సుమారు రూ. 8.3 మిలియన్లు) ఒకేసారి రుసుము చెల్లించాల్సి ఉంటుందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ప్రోగ్రామ్ దుర్వినియోగాన్ని నిరోధించడానికి, అమెరికన్ ఉద్యోగులు తమ వేతనాలను కోల్పోకుండా నిరోధించడానికి, జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి ఈ చర్య తీసుకున్నట్లు వైట్ హౌస్ పేర్కొంది.




ఈ రుసుము కొత్త వీసా దరఖాస్తులకు మాత్రమే వర్తిస్తుంది. ఇది గతంలో జారీ చేసిన వీసాలు, వాటి పునరుద్ధరణలను ప్రభావితం చేయబోదు. ఈ నియమం సెప్టెంబర్ 21 నుంచి అమలులోకి వస్తుంది. 2025 %ఎ-1దీ% లాటరీని గెలుచుకున్న అభ్యర్థుల నుంచి కూడా కొత్త ఫీజులను వసూలు చేయరు. సెప్టెంబర్ 21 కి ముందు దాఖలు చేసిన వీసా దరఖాస్తులకు కొత్త ఫీజులను వసూలు చేయబడవని యూఎస్‌సీఐసీఎస్ స్పష్టం చేసింది. ట్రంప్ నిర్ణయం భారతదేశ ఐటీ నిపుణులను నేరుగా ప్రభావితం చేయనున్నది. ప్రతి సంవత్సరం అత్యధిక సంఖ్యలో వీసాలను కంపెనీ భారతీయులకు ఇస్తున్నాయి. అయితే, ఇప్పటికే యూఎస్‌లో పనిచేస్తున్న, వారి వీసాలను పునరుద్ధరించుకునే భారతీయ ఉద్యోగులు ఈ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు.

## భారతీయుల కోసం భారీ ఆఫర్ ప్రకటించిన ఎలాన్ మస్క్..! 48 శాతం తగ్గింపుతో చౌవకా..



ఎలాన్ మస్క్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ భారతదేశంలో తన ప్రీమియం చందాల ధరలను గణనీయంగా తగ్గించింది. మొబైల్ వినియోగదారులకు 48 శాతం వరకు, వెబ్ వినియోగదారులకు 34 శాతం వరకు తగ్గింపులు లభిస్తున్నాయి. ప్రాథమిక చందా ధరలు కూడా తగ్గాయి. భారతీయుల కోసం ఎలాన్ మస్క్‌కు చెందిన ఎక్స్ భారీ ఆఫర్‌ను ప్రకటించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ భారతదేశంలోని తన వినియోగదారులకు సబ్‌స్క్రిప్షన్ ఫీజులను గణనీయంగా తగ్గించిందని నివేదికలు సూచిస్తున్నాయి. సోసిలా మీడియా ప్లాట్‌ఫామ్ 48 శాతం వరకు డిస్కౌంట్లను అందిస్తోంది. దాని పోర్టల్‌లోని అప్డేట్ ప్రకారం.. మొబైల్ యాప్ వినియోగదారులకు ప్రీమియం ఖాతా సబ్‌స్క్రిప్షన్ ఫీజును దాదాపు 48 శాతం తగ్గించారు. ఈ డిస్కౌంట్ నెలవారీగా ఖర్చును రూ.900 నుండి రూ.470కి తగ్గించింది. అదనంగా వెబ్ ఖాతాలకు ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ఫీజు దాదాపు 34 శాతం తగ్గింది, రూ.650 నుండి రూ.427కి మారింది. ప్రీమియం, ప్రీమియం-ప్లస్ సేవల సబ్‌స్క్రైబర్లు వారి పేరు లేదా %×ణ% పక్కన చెక్‌మార్క్‌ను అందుకుంటారు. యాప్ స్టోర్‌లు విధించే అదనపు రుసుముల కారణంగా మొబైల్ యాప్ సబ్‌స్క్రిప్షన్ ధర రూ.470 ఎక్కువగా ఉందని గమనించబడింది. ప్రాథమిక సబ్‌స్క్రైబర్‌ల కోసం నెలవారీ సబ్‌స్క్రిప్షన్ రుసుములో 30 శాతం తగ్గింపు కూడా ఉంది, ఇది రూ.243.75 నుండి రూ.170కి తగ్గించబడింది. ప్రాథమిక ఖాతాదారులు పోస్ట్‌లను సవరించడానికి, పొడవైన పోస్ట్‌లను వ్రాయడానికి, నేపథ్య వీడియో ప్లేబ్యాక్‌ను ప్రారంభించడానికి, వీడియోలను డౌన్‌లోడ్ చేయడానికి అనుమతించే లక్షణాలను ఆనందిస్తారు. ప్రాథమిక ఖాతాలకు వార్షిక చందా రుసుము దాదాపు 34 శాతం తగ్గింది. గతంలో రూ.2,590.48గా ఉన్న దీని ధర ఇప్పుడు రూ.1,700గా ఉంది. ఎక్స్ ఖాతాలకు ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ ఇప్పుడు వెబ్ వినియోగదారులకు 26 శాతం తక్కువ రేటుతో రూ.2,570కి అందుబాటులో ఉంది. గతంలో ఇది రూ.3,470గా ఉండేది. ప్రీమియం ప్లస్ ఖాతాలు ఉన్న వినియోగదారులు ప్రకటన రహిత అనుభవాన్ని, కథనాలను వ్రాయగల సామర్థ్యాన్ని 4తో ను ఆస్వాదించవచ్చు. చివరగా, ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ మొబైల్ వెర్షన్ ధర ఇప్పుడు రూ. 3,000గా ఉంది. ఇంతకుముందు దాదాపు రూ. 5,100గా ఉండేది.

## భారత్‌లో ఇటాలియన్ స్కూటర్లు.. ఫీచర్స్ మామూలుగా లేవుగా..



ఈ స్కూటర్ రెండు రంగులలో వస్తుంది. వీటిలో ఎరుపు, బూడిద రంగు ఎంపికలు ఉంటాయి. ఈ స్కూటర్ హై టెన్సైల్ స్టీల్ ఫ్రేమ్‌పై నిర్మించింది కంపెనీ. హైడ్రాలిక్ సస్పెన్షన్‌ను కలిగి ఉంటుంది. రెండు చక్రాలలో బ్రేకింగ్ కోసం డిస్క్.. ఇటాలియన్ ద్విచక్ర వాహన సంస్థ (వెలోసిఫెరో) ఈ సంవత్సరం పండుగ సీజన్‌లో భారతదేశంలో తన కొత్త మాబ్‌స్టర్ స్కూటర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. మాబ్‌స్టర్ భారతదేశంలో కంపెనీ రెండవ మోడల్ అవుతుంది. కంపెనీ గతంలో %ూఖీ% టెన్నిస్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేసింది. ఇది స్పోర్టీ స్కూటర్ అవుతుంది. ఇందులో ఇన్-బిల్ట్ డాష్‌క్యామ్ వంటి అనేక అధునాతన లక్షణాలు ఉంటాయి. భారతదేశంలో బ్రిక్స్టన్ మోటార్ సైకిళ్లను కూడా విక్రయించే మోటోహాస్ ద్వారా %ూఖీ% భారతదేశానికి తీసుకువస్తోంది. మోబ్‌స్టర్ పెట్రోల్‌తో నడిచే స్కూటర్, ప్రత్యేకంగా యువ కస్టమర్ల కోసం రూపొందించారు. దీనిని ప్రముఖ ఇటాలియన్ డిజైనర్ అలెశాండ్రో టార్టారిని రూపొందించారు. దీని లుక్ హై-పెర్ఫార్మెన్స్ స్ట్రీట్‌ఫైటర్ మోటార్‌సైకిళ్ల నుండి ప్రేరణ పొందింది. దీని డిజైన్ చాలా పదునైనది, ఆకర్షణీయమైనదిగా ఉండనుంది. దీని బాడీపై చాలా కట్‌లు, మడతలు ఉన్నాయి. దీని ముందు భాగంలో లతో కూడిన ట్విన్ హెడ్‌లైట్లు, పొడవైన ఫ్లైస్క్రీన్, ఓపెన్ హ్యాండిల్‌బార్ ఉన్నాయి. సైడ్ ప్రొఫైల్‌లో తక్కువ బాడీవర్క్, ఎక్స్‌పోజ్డ్ ఇంజిన్, కాంపాక్ట్ సీటు ఉన్నాయి.

**అద్భుతమైన ఫీచర్స్:** ఈ స్కూటర్ రెండు రంగులలో వస్తుంది. వీటిలో ఎరుపు, బూడిద రంగు ఎంపికలు ఉంటాయి. ఈ స్కూటర్ హై టెన్సైల్ స్టీల్ ఫ్రేమ్‌పై నిర్మించింది కంపెనీ. హైడ్రాలిక్ సస్పెన్షన్‌ను కలిగి ఉంటుంది. రెండు చక్రాలలో బ్రేకింగ్ కోసం డిస్క్ బ్రేక్‌లు ఉంటాయి. ఇందులో అల్లాయ్ వీల్స్ ఉంటాయి. వీటిపై ప్రీమియం టైర్లు ఉంటాయి. అయితే కంపెనీ పెద్దగా సమాచారాన్ని పంచుకోలేదు. ఇందులో ఫ్రంట్ డాష్‌క్యామ్, లిక్విడ్ కూలింగ్, స్విచ్చబుల్ %ూదీూ% వంటి ఫీచర్లు ఉంటాయి. దీనితో, 5-అంగుళాల డిస్‌ప్లే అందుబాటులో ఉంటుంది. ఇది రైడ్ డేటా, నోటిఫికేషన్‌లు, కంట్రోల్ సిస్టమ్ ఉంటుంది. ఇది మొబైల్ స్క్రీన్ మిర్రరింగ్ సౌకర్యాన్ని కలిగి ఉంటుంది. తద్వారా నావిగేషన్, కాల్స్, మ్యూజిక్‌ను నియంత్రించవచ్చు. %ఖూదీ% ఛార్జింగ్ పోర్ట్ కూడా అందుబాటులో ఉంటుంది.

### శక్తివంతమైన ఇంజిన్

ఇది లిక్విడ్-కూల్డ్‌గా ఉంటుందని, అంతర్జాతీయంగా ఈ స్కూటర్ 125 సిసి, 180 సిసి ఇంజిన్ ఎంపికలలో లభిస్తుంది. 125 సిసి ఇంజిన్ 11.8 బిహెచ్‌పి, 11.7 ఎన్‌ఎమ్ టార్క్‌ను ఇస్తుంది. అయితే 180 సిసి ఇంజిన్ 17.7 బిహెచ్‌పి, 15.7 ఎన్‌ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 180 సిసి వెర్షన్ భారతదేశంలో లాంచ్ అవుతుందని నమ్ముతారు. మోటోహాస్ ఇండియా మొదట ఢిల్లీ, పూణే, బెంగళూరు, అహ్మదాబాద్, గోవా, కొల్హాపూర్, సాంగ్లి వంటి ముఖ్య నగరాల్లో మోబ్‌స్టర్ అమ్మకాలను ప్రారంభించి, తరువాత ఇతర నగరాలకు విస్తరిస్తుంది. రాబోయే కొన్ని నెలల్లో ఈ లాంచ్ జరుగుతుందని భావిస్తున్నారు. ఈ స్కూటర్ ఒక ప్రత్యేక విభాగాన్ని లక్ష్యంగా చేసుకుంటుంది. ఇది రాబోయే హీరో జూమ్ 160, కొత్త అప్రిలియా 175, యమహా ఏరోక్స్ 155 వంటి ప్రీమియం స్కూటర్లతో పోటీ పడనుంది.

## బంగారం మెరుపులు..వచ్చే ఏడాది డిసెంబర్‌కల్లా రూ.90వేల పై మాటే..?!



పెండ్లిండ్ల సీజన్ ప్రారంభం కావడంతో రిటైలర్లు, జ్యువెల్లర్ల నుంచి గిరాకీ పెరగడంతో కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం, వెండి ధరలు తిరిగి ధగధగ మెరుస్తున్నాయి. మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.600 వృద్ధితో రూ.78,050లకు చేరుకుంది. సోమవారం తులం బంగారం ధర రూ.77,450 వద్ద స్థిర పడింది. మరోవైపు కిలో వెండి ధర బుధవారం రూ.1,500 పుంజుకుని రూ.93,500 వద్ద ముగిసింది. సోమవారం కిలో వెండి ధర రూ.92 వేలు పలికింది. ఇక 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం రూ.600 పెరిగి రూ.77,650 వద్ద నిలిచింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ బంగారం తులం ధర రూ.615 వృద్ధితో రూ.75,662లకు చేరుకున్నది. అలాగే డిసెంబర్ డెలివరీ వెండి కాంట్రాక్ట్స్ ధర రూ.677 వృద్ధితో రూ.91,190 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 19.50 డాలర్లు పెరిగి 2,634.10 డాలర్ల వద్ద స్థిర పడింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరగడంతో ఇన్వెస్టర్ల పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతోంది. కామెక్స్ సిల్వర్ లో ఔన్స్ వెండి ధర 0.79 శాతం పెరిగి 31.47 డాలర్లకు చేరుకున్నది. పరిస్థితులు ఇలాగే కొనసాగడంతోపాటు యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గిస్తే 2025 డిసెంబర్ నెలాఖరు నాటికి ఔన్స్ బంగారం ధర 3000 డాలర్లకు దూసుకెళ్తుందని ప్రముఖ రేటింగ్ సంస్థ గోల్డ్ మాన్ సాచెస్ అంచనా వేసింది. వివిధ కేంద్రీయ బ్యాంకుల నుంచి డిమాండ్ రావడం కూడా బంగారం ధరల పెరుగుదలకు మరో కారణం అని పేర్కొంది.

## ఆధార్ అప్‌డేట్ 2025.. మొబైల్ నంబర్, అడ్రస్, స్పెల్లింగ్ మార్చండిలా!




ఆధార్ కార్డులో వివరాలు సరిచేసుకోవడం ఇప్పుడు మరింత సులభం. మీ పేరులో అక్షర దోషం ఉన్నా, మొబైల్ నంబర్ మారినా, చిరునామా మార్చుకోవాలన్నా.. 2025 నాటికి ఈ ప్రక్రియ చాలా సరళమైంది. ఆన్‌లైన్‌లో గానీ, దగ్గర్లోని ఆధార్ కేంద్రంలో గానీ ఈ మార్పులు చేసుకోవచ్చు.

బ్యాంకింగ్, ప్రభుత్వ పథకాలు వంటి ముఖ్యమైన సేవలకు ఆధార్ వివరాలు పక్కాగా ఉండడం తప్పనిసరి. మీ ఆధార్ వివరాలు వేగంగా, ఇబ్బందులు లేకుండా ఎలా అప్‌డేట్ చేసుకోవాలో ఇక్కడ వివరిస్తున్నాం. కొన్ని పెద్ద మార్పులు లేదా దిద్దుబాట్ల కోసం, ముఖ్యంగా బయోమెట్రిక్స్‌కు సంబంధించిన వాటికి, లేదా మీ మొబైల్ నంబర్ ఆధార్‌తో రిజిస్టర్ కాకపోతే, ఆధార్ నమోదు కేంద్రం లేదా ఆధార్ సేవా కేంద్రాన్ని సందర్శించడం తప్పనిసరి. ఏ అప్‌డేట్ అభ్యర్థనకైనా అసలు సహాయక పత్రాలను వెంట తీసుకెళ్లండి.

**ఆధార్ కార్డులో చిరునామా మార్చండి ఇలా (ఆన్‌లైన్‌లో):** మీ మొబైల్ నంబర్ ఆధార్‌తో అనుసంధానమై ఉంటే, చిరునామా మార్పు సులభం.

1: వెబ్‌సైట్‌లోకి వెళ్ళండి. అధికారిక వెబ్‌సైట్‌కువెళ్ళండి. మీ 12 అంకెల ఆధార్ నంబర్, క్యాప్చా ఎంటర్ చేసి, రిజిస్టర్ మొబైల్ నంబర్‌కు వచ్చిన తో లాగిన్ అవ్వండి.

2: 'అడ్రస్ అప్‌డేట్' ఎంచుకోండి. లాగిన్ అయ్యాక, డాష్‌బోర్డ్‌లో 'అడ్రస్ అప్‌డేట్' ఆప్షన్ క్లిక్ చేయండి.

3: ఆన్‌లైన్ అప్‌డేట్ మొదలుపెట్టండి. ఆ తర్వాతి పేజీలో 'అప్‌డేట్ ఆధార్ ఆన్‌లైన్' బటన్ నొక్కండి.

4: మార్గదర్శకాలు చదవండి. చూపించిన మార్గదర్శకాలను జాగ్రత్తగా చదివి, 'ప్రొసీడ్ టు అప్‌డేట్ ఆధార్' నొక్కండి.

5: 'అడ్రస్' ఎంపిక చేసుకోండి. ఇచ్చిన ఆప్షన్ల నుండి 'అడ్రస్'ను ఎంచుకుని, మళ్ళీ 'ప్రొసీడ్ టు అప్‌డేట్ ఆధార్' క్లిక్ చేయండి.

6: కొత్త చిరునామా వివరాలు, రుజువు అప్‌లోడ్ చేయండి. మీ ప్రస్తుత చిరునామా వివరాలు కనిపిస్తాయి. కిందకు స్క్రోల్ చేసి, కొత్త వివరాలు ఎంటర్ చేయండి. 'కేర్ ఆఫ్' ఫీల్డ్‌లో (తల్లిదండ్రులు/జీవిత భాగస్వామి పేరు) సహా కొత్త చిరునామా, సంబంధిత పోస్ట్ ఆఫీస్ వివరాలు నింపండి. ఆమోదయోగ్యమైన అడ్రస్ ప్రూఫ్ డాక్యుమెంట్‌ను డ్రాప్‌డౌన్ లిస్ట్ నుండి ఎంచుకుని, దాని స్పష్టమైన స్కాన్ కాపీని అప్‌లోడ్ చేయండి. ఆపై 'నెక్స్ట్' నొక్కండి.

7: వివరాలు సరిచూసి, డబ్బు చెల్లించండి. మీరు అప్‌డేట్ చేసిన వివరాలు కనిపిస్తాయి. అన్ని వివరాలు సరిచూసుకోండి. సరిగ్గా ఉంటే, రూ. 50 చెల్లించి ప్రక్రియను పూర్తి చేయండి. ఈ రుసుము తిరిగి ఇవ్వరు.

**ఆధార్ కార్డులో మొబైల్ నంబర్ మార్చండి ఇలా:** 2025 జూలై నాటికి, ఆధార్‌లో మొబైల్ నంబర్ మార్పు పూర్తిగా ఆన్‌లైన్‌లో సాధ్యపడదు. దీనికి బయోమెట్రిక్ వెరిఫికేషన్ అవసరం. మీరు ఆధార్ సేవా కేంద్రాన్ని సందర్శించాలి. అయితే, అపాయింట్‌మెంట్ ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు.

1: వెబ్‌సైట్‌కు వెళ్ళండి. అధికారిక వెబ్‌సైట్‌కు వెళ్ళి, మీకు నచ్చిన భాషను ఎంచుకోండి.

2: అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోండి. "మై ఆధార్" విభాగంలోకి వెళ్లి, "గెట్ ఆధార్"పై క్లిక్ చేసి, ఆపై "బుక్ యాన్ అపాయింట్‌మెంట్"ను ఎంచుకోండి.

3: నగరం/ప్రాంతం ఎంచుకోండి. సెర్చ్ బార్‌లో మీ నగరం లేదా ప్రాంతం ఎంటర్ చేసి, "ప్రొసీడ్ టు బుక్ అపాయింట్‌మెంట్" బటన్ నొక్కండి.

4: జనరేట్ చేయండి. యాక్టివ్‌గా ఉన్న మొబైల్ నంబర్ (ఇది మీ రిజిస్టర్డ్ నంబర్ కానవసరం లేదు) మరియు స్క్రీన్‌పై చూపిన క్యాప్చా కోడ్‌ను ఇవ్వండి. ఆపై "జనరేట్ " నొక్కండి.

5: వెరిఫై చేయండి. మీకు వచ్చినని ఇచ్చిన చోట ఎంటర్ చేసి, ముందుకు వెళ్ళడానికి "వెరిఫై " క్లిక్ చేయండి.

6: వివరాలు నింపండి. మీ ఆధార్‌లో ఉన్న విధంగా అవసరమైన వివరాలను ఫామ్‌లో నింపండి:

**12 అంకెల ఆధార్ నంబర్**
**పూర్తి పేరు (ఆధార్‌లో ఉన్నట్లుగా)**
**పుట్టిన తేదీ**
**అవసరమైన సేవ రకం**
**రాష్ట్రం, నగరం**
**మీరు కోరుకునే ఆధార్ సేవా కేంద్రం**

7: మొబైల్ నంబర్ అప్‌డేట్ సర్వీస్ ఎంచుకోండి. అందుబాటులో ఉన్న సేవల నుండి మీ మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయడాన్ని ఎంచుకోండి.

8: తేదీ, సమయం ఎంచుకోండి. "నెక్స్ట్" క్లిక్ చేసి, అపాయింట్‌మెంట్ కోసం మీకు నచ్చిన తేదీ, సమయాన్ని ఎంచుకోండి.

9: బుకింగ్ నిర్ధారించండి. మీరు ఎంటర్ చేసిన అన్ని వివరాలను జాగ్రత్తగా చూసుకోండి. అన్ని సరిగ్గా ఉంటే, బుకింగ్‌ను పూర్తి చేయడానికి "సబ్మిట్" క్లిక్ చేయండి.

10: ఆధార్ సేవా కేంద్రానికి వెళ్ళండి. ఎంచుకున్న రోజున, మీ అపాయింట్‌మెంట్ ప్రకారం ఆధార్ సేవా కేంద్రానికి వెళ్లి, మీ వంతు కోసం వేచి ఉండండి.

11: బయోమెట్రిక్ వెరిఫికేషన్. మీ మొబైల్ నంబర్‌కు మార్పులు చేయడానికి ముందు అధికారి మీ గుర్తింపును బయోమెట్రిక్ వెరిఫికేషన్ ద్వారా ధృవీకరిస్తారు.

12: రుసుము చెల్లించి రసీదు పొందండి. అప్‌డేట్‌ను పూర్తి చేయడానికి రూ. 50 రుసుము చెల్లించండి. మీకు (అప్‌డేట్ రిక్వెస్ట్ నంబర్) ఉన్న ఒక రసీదు వస్తుంది. ఈ నంబర్ ఉపయోగించి మీ మొబైల్ నంబర్ అప్‌డేట్ స్థితిని ఆన్‌లైన్‌లో ట్రాక్ చేయవచ్చు.

ఆధార్ కార్డులో అక్షర దోషాలు సరిచేయండి ఇలా: మీ పేరులో అక్షర దోషాలను ఆన్‌లైన్‌లో సరిచేసుకోవచ్చు, మీ మొబైల్ నంబర్ రిజిస్టర్ అయి ఉంటే ఇది సాధ్యం. అయితే, ముఖ్యమైన పేరు మార్పులకు లేదా ఆన్‌లైన్ అప్‌డేట్‌లు సాధ్యం కానప్పుడు, ఆధార్ సేవా కేంద్రాన్ని సందర్శించడం మంచిది.

1: అప్‌డేట్ పోర్టల్‌ను సందర్శించండి. అధికారిక వెబ్‌సైట్‌కు వెళ్ళి, ఆధార్ సెల్ఫ్-సర్వీస్ అప్‌డేట్ విభాగాన్ని తెరవండి.

2: మీ ఖాతాలోకి లాగిన్ అవ్వండి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ ఉపయోగించి లాగిన్ అవ్వండి. మీ ఫోన్‌కు వచ్చిన ని ఎంటర్ చేసి మీ గుర్తింపును ధృవీకరించండి.

3: అప్‌డేట్ అభ్యర్థనను ప్రారంభించండి. మీ ఆధార్ వివరాలను ఆన్‌లైన్‌లో మార్చడానికి అనుమతించే ఆప్షన్ క్లిక్ చేయండి.

4: సవరించాల్సిన సమాచారాన్ని ఎంచుకోండి. మీరు అప్‌డేట్ చేయాలనుకుంటున్న నిర్దిష్ట ఫీల్డ్‌ను ఎంచుకోండి ఉదాహరణకు, పేరులో అక్షర దోషాన్ని సరిచేయడం.

5: సరైన వివరాలను ఇవ్వండి. మీరు మీ ఆధార్‌లో ఎలా కనిపించాలనుకుంటున్నారో సరిచేసిన సమాచారాన్ని అలానే ఎంటర్ చేయండి.

6: సహాయక పత్రాలను అప్‌లోడ్ చేయండి. మీరు అభ్యర్థిస్తున్న మార్పులకు మద్దతు ఇచ్చే చెల్లుబాటు అయ్యే పత్రాలను (ఉదాహరణకు, పాస్‌పోర్ట్, పాన్ కార్డ్, సరైన స్పెల్లింగ్ ఉన్న ఓటరు అటాచ్ చేయండి.

7: సరిచూసి నిర్ధారించండి. మీరు ఎంటర్ చేసిన అన్ని వివరాలను మళ్ళీ సరిచూసుకోండి. సరిచూసిన తర్వాత, మీ అభ్యర్థనను ప్రాసెసింగ్ కోసం సబ్మిట్ చేయండి. ఈ అప్‌డేట్ కోసం ఆన్‌లైన్‌లో రూ. 50 రుసుము చెల్లించాల్సి రావచ్చు.

## ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన క్రెడిట్ కార్డ్ ఇదే.. ఖర్చు లిమిట్ తెలిస్తే షాకవుతారు!



నేటి కాలంలో క్రెడిట్ కార్డులు నిత్య జీవితంలో ఒక అంతర్భాగంగా మారిపోయాయి. ఉద్యోగులు ఒకటి కన్నా ఎక్కువ కార్డులు వాడడం సర్వసాధారణం. సినిమా టికెట్లు, రివార్డ్ పాయింట్లు, ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ వంటి అనేక ప్రయోజనాల కోసం చాలా మంది వీటిని ఇష్టపడతారు. అయితే, సరైన పద్ధతిలో వాడకపోతే ఇవి ఆర్థికంగా తలనొప్పిగా మారే ప్రమాదం కూడా ఉంది. కానీ, మీకు తెలుసా... ప్రస్తుతం క్రెడిట్ కార్డులు ఎంతగా ప్రాచుర్యం పొందాయో మనందరికీ తెలుసు. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన అత్యంత ప్రత్యేకమైన ఒక క్రెడిట్ కార్డ్ ఉంది. అది అందరికీ అందుబాటులో ఉండదు, కేవలం ఆహ్వానం ద్వారా మాత్రమే లభిస్తుంది.

అదే అమెరికన్ ఎక్స్‌ప్రెస్ సెంచురియన్ కార్డ్. ఇది కేవలం కొద్దిమంది అత్యంత సంపన్న వ్యక్తులకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఇంతకీ ఆ కార్డు ఏంటి? దాని ప్రత్యేకతలు, షాకింగ్ ఖర్చు పరిమితి ఏంటో తెలుసుకుందాం.

### అమెక్స్ బ్లాక్ కార్డ్ ఎందుకు అంత ప్రత్యేకం?

**ప్రత్యేక ఆహ్వానం ద్వారా మాత్రమే:** ఈ కార్డును పొందడం అంత సులువు కాదు. అమెరికన్ ఎక్స్‌ప్రెస్ బ్యాంక్ ప్రత్యేక ఆహ్వానం ద్వారా మాత్రమే దీనిని జారీ చేస్తుంది. ఈ ఆహ్వానం అత్యంత ధనవంతులకు మాత్రమే వెళుతుంది.

**పరిమిత సంఖ్యలో జారీ:** ప్రపంచవ్యాప్తంగా కేవలం లక్ష మందికి మాత్రమే ఈ కార్డును జారీ చేశారు. భారతదేశంలో, మీడియా నివేదికల ప్రకారం, సుమారు 200 మంది వద్ద మాత్రమే ఈ కార్డు ఉంది. ఈ కార్డును 2013లో భారతదేశంలో కూడా విడుదల చేశారు.

**అమెరికన్ ఎక్స్‌ప్రెస్ సెంచురియన్ కార్డ్ ప్రయోజనాలు:** ఈ ప్రీమియం కార్డ్ హోల్డర్‌లు ఎన్నో ప్రత్యేకమైన ప్రయోజనాలను పొందుతారు, వాటిలో కొన్ని

**ఫైన్ డైనింగ్:** ప్రపంచంలోని అత్యుత్తమ రెస్టారెంట్‌లలో ప్రత్యేక ప్రవేశం మరియు రిజర్వేషన్లు.

**లగ్జరీ వసతి:** విలాసవంతమైన హోటళ్ళలో ప్రత్యేక ప్రయోజనాలు, అప్‌గ్రేడ్‌లు ప్రత్యేక సేవలు.

**ప్రైవేట్ ఎయిర్ ట్రావెల్:** ప్రైవేట్ జెట్ ఛార్టర్ ఎంపికలు ప్రత్యేక విమానయాన ప్రయోజనాలు.

**విమానాశ్రయ సేవలు:** ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లోని 1400 విమానాశ్రయాలలో వేగవంతమైన విఐపి సేవలు లభిస్తాయి.

**వ్యక్తిగత కన్సియర్జ్:** కార్డ్ హోల్డర్‌ల కోసం వ్యక్తిగత కన్సియర్జ్ సేవలు అందుబాటులో ఉంటాయి, ఇది ప్రయాణ ఏర్పాట్లు, ఈవెంట్ టికెట్లు మరియు మరెన్నో విషయాలలో సహాయపడుతుంది.

**అమెరికన్ ఎక్స్‌ప్రెస్ సెంచురియన్ కార్డ్ ఖర్చు పరిమితి:** ఈ కార్డుకు ఉన్న ఖర్చు పరిమితి నిజంగా షాకింగ్! ఈ కార్డును పొందిన వారికి రూ. 10 కోట్ల వరకు ఖర్చు పరిమితి ఉంటుంది. దీనిని బట్టి ఈ కార్డు ఎంత ప్రీమియం అనేది అర్థం చేసుకోవచ్చు. అమెరికన్ ఎక్స్‌ప్రెస్ బ్యాంక్ అత్యంత సంపన్నులకు మాత్రమే ఈ ఆహ్వానాలను పంపుతుంది కాబట్టి, వారి ఖర్చు సామర్థ్యాన్ని బట్టి ఈ పరిమితిని నిర్ణయిస్తుంది. అమెక్స్ బ్లాక్ కార్డ్ కేవలం ఆర్థిక స్థితికి మాత్రమే కాకుండా, ఒక ప్రత్యేకమైన జీవనశైలికి కూడా ప్రతీక. ఇది కేవలం ఒక క్రెడిట్ కార్డ్ కాదు, ఇది ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన వాటిలో ఒకటిగా పరిగణించబడుతుంది.

## ఆన్‌లైన్‌లో ఓటర్ ఐడీ కార్డును ఎలా డౌన్‌లోడ్ చేయాలో తెలుసా?




ఇప్పుడు ఎన్నికల సంఘం ప్రజలకు ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పిస్తోంది. మీకు కావాలంటే మీరు ఓటరు కార్డు (డిజిటల్ కాపీ) డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డిజిటల్ ఓటర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకునే పూర్తి..

ఓటరు కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా ఇంకా డౌన్‌లోడ్ చేసుకోలేదా? ఓటరు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడం, డౌన్‌లోడ్ చేసుకోవడం ఒకటే ప్రక్రియ. దీని కోసం మీరు సైబర్ కేఫ్‌కి, మీ సేవా, ఆన్‌లైన్ సెంటర్లకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఓటరు కార్డు లేకపోవడంతో చాలాసార్లు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మీకు ఓటర్ ఐడి లేకపోతే మీరు మీ ఓటు వేయలేరు. కానీ ఇప్పుడు మీరు చాలా సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఎన్నికల సంఘం ప్రజలకు ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పిస్తోంది. మీకు కావాలంటే మీరు ఓటరు కార్డు (డిజిటల్ కాపీ) డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డిజిటల్ ఓటర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకునే పూర్తి ప్రక్రియను తెలుసుకోండి. ఫోన్‌లో డౌన్‌లోడ్ చేయడమే కాకుండా, మీరు డిజిలాకర్‌లో మీ ఓటర్ ఐడిని కూడా అప్‌లోడ్ చేయవచ్చు.

**ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్:**

ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకోవడానికి ముందుగా భారత ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ https://voterportal.eci.gov.in% ýñ<' %https://old.eci.gov.in/e-epic కి వెళ్లండి . దీని కోసం ఖచ్చితంగా పోర్టల్‌లో ఖాతాను సృష్టించండి. ఇక్కడ అవసరమైన వివరాలను పూరించడం ద్వారా మీరు లాగిన్ చేయవచ్చు. ఇప్పుడు మీ ఎన్నికల ఫోటో గుర్తింపు కార్డ్ నంబర్‌ను నమోదు చేయండి. ఇది కాకుండా ఫారమ్ రిఫరెన్స్ నంబర్‌ను నమోదు చేసి, రాష్ట్రాన్ని ఎంచుకోండి.

### డిజిటల్ ఇ- ఎపిక్ ఓటర్ ఐడి కార్డ్ డౌన్‌లోడ్

ఇప్పుడు మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఓటీపీని పూరించండి. అలాగే ఓటర్ కార్డ్‌ని డౌన్‌లోడ్ చేసుకునే ఎంపికపై క్లిక్ చేయండి. మీరు డౌన్‌లోడ్ పై క్లిక్ చేస్తే, ఓటరు కార్డు ఫైల్ డౌన్‌లోడ్ అవుతుంది.

### చిరునామా మార్చడానికి..

ఈ డిజిటల్ ఓటరు గుర్తింపు కార్డు సహాయంతో డూప్లికేట్ ఐడీ కార్డును తయారు చేసుకోవచ్చు. ఇది మాత్రమే కాదు, మీరు మీ చిరునామాను మార్చడానికి కూడా దీన్ని ఉపయోగించవచ్చు. మీరు పోర్టల్‌లో నేరుగా ఆన్‌లైన్‌లో చిరునామా మార్పు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. మీ వివరాలను అప్‌డేట్ చేసినప్పుడు, మీరు సరైన ఓటర్ కార్డును కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.




## ది కేరళ స్టోరీ సీక్వెల్..ట్రైలర్ విడుదల

### సంచలనం సృష్టిస్తున్న ట్రైలర్

2023లో బాక్సాఫీస్ వద్ద వివాదాలు సృష్టించిన 'ది కేరళ స్టోరీ' చిత్రానికి సీక్వెల్‌గా 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్' ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 27న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో, తాజాగా చిత్ర యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేయగా.. ఈ ట్రైలర్ సామాజిక మాధ్యమాల్లో పెను దుమారం రేపుతోంది. మొదటి భాగం కంటే ఈ సీక్వెల్ మరింత వివాదాస్పదంగా, అత్యంత తీవ్రమైన అంశాలతో రూపొందినట్లు ట్రైలర్ చూస్తుంటే స్పష్టమవుతోంది. రాబోయే 25 ఏళ్లలో భారత్ ఇస్లామిక్ రాజ్యంగా మారుతుంది అనే వివాదాస్పద డైలాగ్‌తో ఈ ట్రైలర్ ప్రారంభంకాగా.. ఈసారి దర్శకుడు కామాఖ్య నారాయణ్ సింగ్ కథను కేవలం కేరళకే పరిమితం చేయకుండా.. రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో జరుగుతున్నట్లు చెబుతున్న బలవంతపు మత మార్పిడిలు, లవ్ జిహాద్ వంటి అంశాలను ఇందులో చూపించారు. నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా నిర్మించిన ఈ చిత్రంలో గతంలో నటించిన అదా శర్మ స్థానంలో ఉల్కా గుప్తా, అదితి భాటియా, ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రలు పోషించారు. మత మార్పిడికి నిరాకరించిన యువతులను చిత్రహింసలకు గురిచేయడం, బలవంతంగా గొడ్డు మాంసం తినిపించడం వంటి కఠినమైన దృశ్యాలను మేకర్స్ ఈ ట్రైలర్‌లో పొందుపరిచారు. అయితే ఈ ట్రైలర్‌పై కేరళ నెటిజన్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ముఖ్యంగా బలవంతంగా గొడ్డు మాంసం తినిపించే సన్నివేశంపై వారు మండిపడుతున్నారు. కేరళలో బీఫ్‌ను అందరూ ఇష్టంగా తింటారని, ఎవరికీ బలవంతంగా తినిపించాల్సిన అవసరం లేదని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మరోవైపు, ఈ సినిమా సమాజంలోని చేదు నిజాలను ధైర్యంగా చూపిస్తోందని మరికొందరు సమర్థిస్తున్నారు.



## అలియాకు బాఫ్టా గౌరవం

ప్రముఖ బాలీవుడ్ కథానాయిక అలియా భట్‌కు మరోసారి అంతర్జాతీయ గౌరవం దక్కింది. బాఫ్టా(బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్) 79వ ఎడిషన్ పురస్కారాలను అందించే ప్రెజెంటర్ల జాబితాను ప్రకటించింది. అందులో మన దేశం నుంచి బాలీవుడ్ కథానాయిక అలియా భట్ పాల్గొననున్నారు. గతంలో ప్రియాంక చోప్రా, దీపికా పదుకొణెలకు ఈ గౌరవం దక్కింది. ఈ వేడుక.. లండన్‌లోని రాయల్ ఫెస్టివల్ హాల్‌లో ఫిబ్రవరి 22న జరగనుంది. బాఫ్టా అవార్డుల నామినేషన్‌లలో బెస్ట్ చిల్డ్రన్ అండ్ ఫ్యామిలీ విభాగం నుంచి మణిపురి చిత్రం 'బూంగ్' నామినేట్ అయింది. తల్లిని బహుమతితో ఆశ్చర్యపరచాలని ప్రయత్నించే బూంగ్ అనే బాలుడి కథాంశంతో తెరకెక్కింది చిత్రం. దీంతో దర్శకురాలు లక్ష్మీ ప్రియదేవి కూడా ఈ వేడుకకి హాజరవుతారని సమాచారం. ఈ సినిమాని ఫర్హాన్ అక్తర్, రితేష్ సిధ్వాని తదితరులు సంయుక్తంగా నిర్మించారు.

### అల్లు, అట్లీల మూవీ రికార్డు

## అనౌన్స్‌మెంట్ సాంగ్‌కు మిలియన్ వ్యూయర్స్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో వస్తున్న భారీ ప్రాజెక్ట్ ఎఎ23. కేవలం ఒక చిన్న అనౌన్స్‌మెంట్ వీడియోతోనే సరికొత్త చరిత్రను సృష్టించింది ఈ కాంబో. అయితే సినిమా కోసం సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఓ పాటను కంపోజ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ పాట ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డును అందుకుంది. ఈ పాటకి ఇన్‌స్టాలో 1 మిలియన్ కంటే ఎక్కువ రీల్స్



అందుకున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దీంతో ఒక ఇండియన్ ఫిల్మ్ అనౌన్స్‌మెంట్ థీమ్ ఈ స్థాయిలో వైరల్ అవ్వడం ఇదే తొలిసారి అని ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ అరుదైన ఘనత సాధించిన సందర్భంగా అల్లు అర్జున్, లోకేష్ కనగరాజ్ కలిసి దిగిన ఫోటో ప్రస్తుతం ఇంటర్నెట్‌లో తెగ చక్కర్లు కొడుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ షూటింగ్ 2026లో ప్రారంభం కానుంది.

## చాలాకాలం రుచి, వాసన శక్తిని కోల్పోయా

### తన అనారోగ్యంపై మమ్ముట్టి తొలిసారి వివరణ



మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి తన అనారోగ్యంపై వస్తున్న వార్తలపై తొలిసారి స్పందించాడు. గత ఏడాది జూన్ సమయంలో ఆయన అనారోగ్యానికి గురై దాదాపు నాలుగు నెలల పాటు సినిమాలకు విరామం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఆ సమయంలో తాను ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి తొలిసారిగా మీడియాతో మాట్లాడారు. తాను చాలా కాలం పాటు రుచి, వాసన చూసే శక్తిని కోల్పోయానని, ఇప్పుడి ప్పుడే నెమ్మదిగా ఆ ఇంద్రియ జ్ఞానాన్ని తిరిగి పొందుతున్నానని తెలిపారు. కంటి చూపు, వినికిడితో పాటు శ్వాస తీసుకునేటప్పుడు వాసనను గుర్తించగలగడం కూడా ఒక గొప్ప వరమని, అటువంటి సామర్థ్యాలను కోల్పోయినప్పుడే వాటి విలువ అర్థమవుతుందని ఆయన భావోద్వేగంగా మాట్లాడారు. ముఖ్యంగా వినికిడి శక్తి లేని వారి బాధ వర్ణనాతీతమని, మనం ఇతరుల గొంతును వినగలుగుతున్నాం కాబట్టే వారిని మెల్లగా మాట్లాడమని అడగగలమని, కానీ ఆ సామర్థ్యం లేని వారికి శబ్దాల మధ్య తేడా తెలియదని పేర్కొన్నారు. ప్రస్తుతం మమ్ముట్టి పూర్తి ఆరోగ్యంతో తిరిగి షూటింగ్‌లలో బిజీ అయ్యారు. మహేష్ నారాయణన్ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ బ్జడెట్ చిత్రం 'పేట్రియాట్'. ఈ సినిమా కోసం మమ్ముట్టి ఇటీవలే డబ్బింగ్ పనులను కూడా పూర్తి చేశారు. ఈ సినిమా మలయాళ చిత్ర పరిశ్రమలో ఒక ప్రత్యేక మైలురాయిగా నిలవనుంది. ఎందుకంటే సుమారు 18 ఏళ్ల తర్వాత మమ్ముట్టి, మోహన్ లాల్ కలిసి పూర్తిస్థాయి పాత్రల్లో స్క్రీన్‌ను పంచుకుంటున్నారు. వీరిద్దరితో పాటు విలక్షణ నటుడు ఫహాద్ ఫాజిల్ విలన్‌గా నటిస్తుండటం విశేషం. నయనతార, కుంచాకో బోబన్ ఇతర కీలక పాత్రల్లో కనిపిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 23న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

## బాలీవుడ్ వైపు తొలి అడుగు?



గతేడాది 'మదరాసి', 'కాంతార 2' లాంటి చిత్రాలతో మంచి విజయాన్ని అందుకుంది కథానాయిక రుక్మిణీ వసంత్. చిత్రపరిశ్రమకు వచ్చిన తక్కువ రోజుల్లోనే భాషతో సంబంధం లేకుండా అవకాశాల్ని అందుకుంటోన్న ఈ భామ.. బాలీవుడ్‌లో తన తొలి చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. 'కిల్' ఫేమ్ నిఖిల్ నగేశ్ భట్ దర్శకత్వంలో హిందీ హీరో కార్తిక్ ఆర్యన్ ఓ చిత్రంలో నటిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో కథానాయికగా రుక్మిణీని ఎంపిక చేసినట్లు సమాచారం. స్క్రిప్ట్ ఇంకా ప్రారంభ దశలోనే ఉందని, త్వరలో నటీనటుల వివరాలతో ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించే అవకాశాలున్నాయని బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. టీ సిరీస్ నిర్మాణంలో రాబోతున్న ఈ సినిమాతో రుక్మిణి, కార్తిక్‌ల జోడీ మెరుపులు ఎలా ఉంటాయో తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే. ప్రస్తుతం రుక్మిణి ఖాతాలో 'టాక్సిక్'తో పాటు పలు చిత్రాలున్నాయి.




### అక్కినేని ప్రేమాభిషేకానికి

## 45 ఏళ్లు పూర్తి

అక్కినేని నాగేశ్వరరావు నటించిన చిత్రాల్లో ఎప్పటికీ గుర్తుండిపోయే ఐకానిక్ సినిమా 'ప్రేమాభిషేకం'. అప్పట్లో ఇది సిల్వర్ జూబ్లీ జరుపుకుంది. దేవదాసు తరవాత మళ్లీ అంతటి సినిమాగా ప్రాచుర్యం పొందింది. ఈచిత్రం విడుదలై 45 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్ ప్రత్యేక వీడియోను పంచుకుంది. లక్షల మంది హృదయాల్లో ఏఎన్నార్ ఎప్పటికీ జీవించే ఉంటారని పేర్కొంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com